# ది క్రైమ్ న్యూస్

Crime News

తెలుగు దినపత్రిక

ఆదివారం, అక్టోబర్ 19, 2025 | సంపుటి - 20 | సంచిక 39 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## గతాన్ని మరచి మాట్లాడొద్దు

### పాక్‌కు మరోమారు రాజ్‌నాథ్ హెచ్చరిక



లక్నో : పాక్ గతాన్ని మరచి ప్రేలాపనలు పేలితో చావుదెబ్బ తప్పదని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటు హెచ్చరికలు చేశారు. ఆపరేషన్ సింధూరంను మరచిపోయి మాట్లాడొద్దని హెచ్చరించారు. పాక్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉందని గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్ ట్రైలర్ మాత్రమేనని దాయాది పాక్‌ని హెచ్చరించారు. బ్రహ్మోస్ క్షిపణులను సైన్యానికి అప్పగించిన నేపథ్యంలో శనివారం మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.

తరువాయి 2లో



# బీసీ బంద్ ప్రశాంతం

### ర్యాలీలు.. రాస్తారోకోలతో ఆందోళన

- బస్ డిపోల ముందు నేతల బైఠాయింపు
- బస్సుల బందుతో ప్రయాణికుల ఇబ్బంది
- బంద్‌లో పాల్గొన్న రాజకీయ పార్టీల నేతలు
- అంబర్‌పేటలో కిందపడ్డ హన్మంతరావు

*బీసీలకు రిజర్వేషన్లలో న్యాయమైన వాటా కోసం బీసీ ఐకాస చేపట్టిన బంద్ తెలంగాణ వ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాయి. ఈ బంద్‌కు రాష్ట్రంలోని కాంగ్రెస్, భాజపా, భారత రాష్ట్ర సమితి, సీపీఐ, సీపీఎం, టీజేఎస్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, మావోయిస్టు పార్టీలతోపాటు ఎమ్మార్పీఎస్, మాలమహానాడు, ఆదివాసీ, గిరిజన, మైనార్టీ, విద్యార్థి, ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించాయి. అయితే బస్సుల బందుతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. గ్రామాలకు వెళ్లాలనుకున్న వారు ఇబ్బందులు పడ్డారు. దీంతో బంద్ పట్ల వారు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.*

2లో

- పండగ ముందు బంద్ నిర్వహణపై ఆగ్రహం
- బస్సుల నిలిపివేతతో బస్టాండ్లలో పడిగాపులు



హైదరాబాద్ : దీపావళికి ముందు బంద్ నిర్వహించడంపై ప్రయాణికులు భగ్గుమన్నారు. పండగ ముందు బస్సులు బంద్ ఏంటని నిలదీసారు. బంద్ చేస్తున్న నాయకులతో పలుచోట్ల వాగ్వాదానికి దిగారు. బస్సులు బంద చేస్తే గ్రామాలకు ఎలా వెళ్లాలని అన్నారు. బీసీ బంద్ నేపథ్యంలో జూబ్లీ బస్టాండ్ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన బస్సులు ఎక్కడి కక్కడే నిలిచిపోయాయి. మరోవైపు దీపావళి పండు గతో పాటు వారాంతపు సెలవులు ఉండడంతో వివిధ జిల్లాలకు వెళ్లాల్సిన ప్రయాణికులతో జేబీఎస్‌లో రద్దీ పెరిగింది.





ఎంపిల నివాస సముదాయంలో

## అగ్నిప్రమాదం

- సకాలంలో ఫైర్ ఇంజిన్లు రావడంతో తప్పిన ముప్పు

న్యూఢిల్లీ : ఢిల్లీలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఎంపీల నివాస సముదాయమైన బ్రహ్మపుత్ర అపార్ట్‌మెంట్స్‌లో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి.

2

## బంద్‌తో క్యాబ్, ఆటోలకు డిమాండ్

- డబుల్ రేట్లు వసూలు చేయడంపై జనం ఆగ్రహం
- కరీంనగర్‌లోని హోటల్ శ్వేతపై దాడి

2

హైదరాబాద్ : తెలంగాణ వ్యాప్తంగా బీసీ బంద్ కొనసాగుతున్న వేళ ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు.. ఎక్కడికక్కడ ఆర్టీసీ బస్సుల్లో వాహనాలు నిలిచిపోయాయి.



జీఎస్టీ సంస్కరణలతో

# కొనుగోళ్ల జోరు

- అనుకున్న దాన్ని మించి ప్రజలకు మేలు
- మీడియాతో ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్




*ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరుగుతున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాము అనుకున్న దానికన్న ఎక్కువగానే ప్రజలకు మేలు జరుగుతోందన్నారు. దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోందని చెప్పారు.*

న్యూఢిల్లీ : జీఎస్టీ 2.0పై కేంద్రమంత్రులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టామన్నారు. అందువల్లే వినియోగదారులు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రయోజనాలను పొందు తున్నారన్నారు.

2లో



## మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం

### అదుపుతప్పి లోయలో పడ్డ బస్సు

### 8మంది ప్రయాణికుల దుర్మరణం

ముంబై : మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రయాణికులతో తీసుకెళ్తున్న వాహనం అదుపుతప్పి లోయలో పడింది. ప్రమాదంలో ఎనిమంది దుర్మరణం చెందారు. తొలుత ఆరుగురు చనిపోగా.. ఆస్పత్రికి తరలిస్తుండగా మరో ఇద్దరు చనిపోయారు. ఈ ప్రమాదంలో 28 మంది గాయపడ్డారు.

2

బిసిరిజర్వేషన్లు

## సాధించి తీరుతాం

- అందరి ఆమోదంతోనే ముందుకు సాగుతాం
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి



ఖమ్మం : కులగణన ఆధారంగా బీసీల రిజర్వేషన్ల కోసం శాసన సభలో అన్ని పార్టీల ఆమోదం తీసుకొని హైకోర్టు, సుప్రీంకోర్టు ద్వారా న్యాయం కోసం ముందు కెళ్లామని మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. సత్తుపల్లిలో చేపట్టిన బీసీ బంద్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

2



తెలంగాణ ఉద్యమతరహాలో

## బిసి ఉద్యమం

- రిజర్వేషన్లు ఇచ్చే పార్టీలే బంద్‌కు మద్దతు ఇవ్వడం వింత
- ఆటోలతో ర్యాలీ నిర్వహించిన జాగృతి అధ్యక్షురాలు కవిత

హైదరాబాద్ : తెలంగాణ ఉద్యమం మాదిరిగా మరో బీసీ ఉద్యమాన్ని చేపడతామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. బీసీల బంద్‌కు మద్దతుగా ఆటోలతో ర్యాలీగా బయల్దేరి హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి మాట్లాడారు.

తెలంగాణ ఉద్యమ

## తరహాలో పోరాటం

- అప్పుడే బిసిలకు రాజ్యాధికారం సాధ్యం
- బంద్‌లో పాల్గొన్న ఎంపి ఈటెల రాజేందర్



2

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రం ఎలా సాధ్యమైందో బీసీ రాజ్యాధికారం కూడా అలాగే సాధ్యం అవుతుందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆశయాన్ని ముద్దాడే వరకు ఐక్యంగా ఉద్యమాలు చేద్దామని బీసీ వర్గానికి పిలుపునిచ్చారు.



## పంజాబ్‌లోని పాక్ సరిహద్దుల్లో బండి పర్యటన

- సరిహద్దు గ్రామాల్లో వరదబాధితులకు పరామర్శ
- వారిని ఆదుకుంటామని మంత్రి హామీ

చండీఘడ్ : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పంజాబ్ రాష్ట్రంలోని భారత్-పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. రెండ్రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం పంజాబ్‌లోని అమృత్‌సర్ విచ్చేసిన కేంద్ర మంత్రి శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు గురుదాస్ పూర్ జిల్లాలోని భారత సరిహద్దుకు ఆనుకుని ఉన్న గ్రామాలను సందర్శించారు.

2

సొంత నిర్ణయాలను

# పక్కనపెట్టండి

### ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సాగండి

- విధి నిర్వహణలో అలసత్వం తగదని గుర్తించండి
- అధికారులకు సిఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన



హైదరాబాద్ : సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సాగండి..విధి నిర్వహణలో అలసత్వం తగదని గుర్తించండి అంటూ అధికారులకు సిఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన చేశారు. పథకాలు, అభివృద్ధి పనుల అమల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు గడుస్తున్నా.. కొందరు అధికారుల పనితీరులో ఇంకా మార్పు రాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఎస్ రామకృష్ణారావు, సీఎంవో కార్యదర్శులతో సీఎం రేవంత్ శనివారం సమావేశమయ్యారు. కొందరు ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా పాతపద్ధతిలోనే పోతామంటే కుదరదని అన్నారు.

2లో

## తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగులపై చర్యలు

- త్వరలోనే చట్టం తీసుకుని వచ్చి వారిని ఆదుకుంటాం
- ఉద్యోగుల జీతాల్లో కోత విధించి తల్లిదండ్రులకు అందచేస్తాం
- త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ రైజింగ్‌లో భాగస్వాములు కండి
- గ్రూప-2 అభ్యర్థులకు ఉద్యోగ పత్రాలు అందచేసిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : నిస్సహాయకులకు సహాయం అందించడమే మన బాధ్యత అని గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

3లో



కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా

## పునరుద్దరణ చేస్తాం

సరైన సమయంలో దీనిపై నిర్ణయం తీసుకుంటాం

కేంద్రహోంమంత్రి అమిత్ షా వెల్లడి

పాట్నా : జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ పై సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా తెలిపారు. కేంద్ర పాలిత ప్రాంతైన లద్దాఖ్ విషయంలోనూ ప్రజలు

2లో

## అవినీతి, అక్రమాలు కప్పిపుంచుకుంటే పోవు

- దండుపాళ్యం బ్యాచ్ ఎవరిదో ప్రజలకు బాగా తెలుసు
- హరీష్ రావు వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన శ్రీధర్ బాబు



హైదరాబాద్ : దండుపాళ్యం పాలన ఎవరిదో అందరికీ తెలుసని, అధికారంలేదన్న అసహనంతో కేబినెట్‌పై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని బీఆర్‌ఎస్ నేతలపై తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్గత కుమ్ములాటలు కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై కట్టుకథలు అల్లి ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గత పాలనా వైఫల్యాలను దాచేందుకు మైండ్ గేమ్ ఆడుతున్నారని తెలిపారు. అవినీతి, అక్రమాలతో రాజ్యమేలిన వారు ఇప్పుడు మాపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. అవినీతి, అక్రమాలను దాచుకోలేరని గట్టిగా హెచ్చరి ంచారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులందరిదీ ఒకటే జెండా, ఒకటే అజెండా అని, గత 20 నెలల్లో రాష్ట్రానికి రూ.3.2 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని శ్రీధర్ బాబు గుర్తు చేశారు.

2లో

## బిసి బిల్లు కోసం త్వరలో మోడీని కలుస్తాం: పిసిసిచీఫ్

హైదరాబాద్ : బీసీ బంద్‌లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అంబర్‌పేట్ చౌరస్తా దగ్గర నిర్వహించిన ర్యాలీలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బంద్ విజయవంతమైందని పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారని తెలిపారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు ఉన్న చిత్తశుద్ధి ఏ పార్టీకి లేదు. కుల సర్వే చేశాం. జీవో ఇచ్చాం.

### జీఎస్టీ సంస్కరణలతో

# కొనుగోళ్ల జోరు

జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్ (ఛత్తీస్‌గఢ్ ఉనాజీ), అశ్విని వైష్ణవ్ పాల్గొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో దేశమంతా పండగ వాతావరణం నెలకొందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చిన దీపావళి కానుక అని పీయూష్ గోయల్ అన్నారు. జీఎస్టీ డబుల్ ధమాకాతో మోదీ దేశప్రజల ఇంటికి లక్ష్మీదేవిని తీసుకువచ్చారన్నారు. జీఎస్టీ సంస్కరణలు అన్ని రంగాల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని..వీటితో దేశంలోని అన్ని రంగాలు లాభపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణ సమయంలో దేశంలో వినియోగం, డిమాండ్ ఎలా పెరుగుతుందనే దాని గురించి అనేక అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలో వినియోగం పెరుగుతోందని.. ఈ ఏడాది దాదాపు రూ.20 లక్షల కోట్ల అదనపు వినియోగం జరిగే అవకాశం ఉందని అన్నారు. అమెరికాకు స్మార్ట్‌ఫోన్లను ఎగుమతి చేయడంలో భారత్ తన పొరుగు దేశాన్ని అధిగమించిందని చైనాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇది దేశం సాధించిన అతిపెద్ద విజయమన్నారు. స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే పలు అతిపెద్ద కంపెనీలు వాటి తయారీలో దాదాపు 20శాతాన్ని భారత్‌లోనే చేపడుతున్నాయని పేర్కొన్నారు.

## బిసి రిజర్వేషన్లు సాధించి తీరుతాం

దేశ ప్రజల మనోభావాలకు .తగ్గట్టుగా రాజ్యాంగబద్ధంగా అందరికీ సమన్యాయం జరిగి, రాజ్యాధికారం కల్పించాలనేదే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఉద్దేశమని పేర్కొన్నారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ పాదయాత్ర చేపట్టారని మంత్రి తుమ్మల గుర్తు చేశారు. అందరికీ విద్య, ఉద్యోగం కల్పించాలనే గొప్ప సామాజిక విప్లవం కోసం రాహుల్ గాంధీ మేనిఫెస్టో రూపొందించారని మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. కొద్ది తేడాతో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాలేక పోయిందని అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారమే.. బీసీ రిజర్వేషన్ల కోసం రాజ్యాంగబద్ధంగా ఉన్న అధికారాలతోనే చట్టం చేశామని పేర్కొన్నారు. చట్టబద్ధత ఇవ్వాల్సిన గవర్నర్లు, రాష్ట్రపతి పట్టించుకోవడం లేదని తుమ్మల ఆరోపించారు. న్యాయబద్ధంగా చట్టసభల్లో ఆమోదం చేసిన కూడా సాంకేతిక కారణాలతో బీసీ రిజర్వేషన్ల అమలును అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. గుజరాత్ రాష్ట్రంలో చట్ట సవరణ ద్వారానే ప్రధానమంత్రి మోదీ బీసీగా కన్వర్ట్ అయ్యారని మంత్రి తుమ్మల తెలిపారు. నరేంద్ర మోదీ కులం బీసీ కాకపోయినా అక్కడ రాష్ట్ర ప్రభుత్వం ఆయన సామాజిక వర్గాన్ని బీసీలో చేర్చిందని పేర్కొన్నారు. బీసీగా ప్రధానమంత్రి స్థానం దక్కించుకున్న మోదీ, తెలంగాణలో బీసీలకు న్యాయం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరావు డిమాండ్ చేశారు.

## సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి

అధికారులు అలసత్వం వీడి అభివృద్ధి పనులపై దృష్టిసారించాలని హితవు పలికారు. సొంత నిర్ణయాలతో అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకు రావొద్దని సూచించారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తేనే పనులు వేగవంతమవుతాయని, ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలని దిశానిర్దేశర చేశారు. ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని, పనుల పురోగతిని సమీక్షించాలన్నారు. కీలక దస్త్రాలు, పనులు ఎక్కడా ఆగిపోవడానికి వీల్లేదు. కేంద్రం నుంచి గ్రాంట్లు, నిధులు రాబట్టుకునే కార్యాచరణను వెంటనే చేపట్టాలి. ఇకపై సీఎస్, సీఎంవో అధికారులు ప్రతివారం నివేదికలు అందించాలని సీఎం ఆదేశించారు.

## బంద్‌తో క్యాబ్, ఆటోలకు డిమాండ్

ఈ క్రమంలోనే హైదరాబాద్ లోని ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద ప్రైవేటు క్యాబ్ దందా జోరుగా సాగుతోంది. బస్సులు నడవకపోవడంతో ఎలాగూ క్యాబుల్లో ప్రయాణించాలి కాబట్టి చార్జీలు భారీగా పెంచారు.ప్రయాణికుల నుంచి అధికశాతం ఛార్జీలు వసూలు చేయడంతో లబోదిబోమంటున్నారు. ఉప్పల్ నుంచి హనుమకొండకు క్యాబ్ డ్రైవర్లు డబుల్ ఛార్జీలు వసూలుచేస్తున్నారు. సాధారణ రోజుల్లో రూ.300 తీసుకుంటుండగా.. నేడు బంద్ ప్రభావం కారణంగా రూ.700 వసూలు చేస్తున్నారు. నగరంలోని సిటీ బస్సులన్నీ డిపోలకే పరిమితం అవడంతో సొంత ఊర్లకు వెళ్లేవారు నానా తంటాలు పడుతున్నారు. ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుంటున్నారు. మెట్రో రైళ్ల సర్వీసులు యధావిధిగా కొనసాగుతుండటంతో మెట్రో కిక్కిరిసిపోయింది. ప్రధాన మెట్రో స్టేషన్ల వద్ద, ముఖ్యంగా ఉప్పల్, ఎల్బీ నగర్, అమీర్ పేట్ వంటి కేంద్రాల్లో భారీగా ప్రయాణికులు చేరుకుంటున్నారు. ల్గ÷దరాబాద్‌లో ఎంజీబీఎస్ ముందు బీసీ సంఘాల నేతల ఆందోళన చేపట్టారు. జూబ్లీ బస్ స్టేషన్ లో బీసీ సంఘాలు బైఠాయించాయి. జేబీఎస్ దగ్గర బంద్‌లో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. రాజేంద్రనగర్, దిల్‌సుఖ్‌నగర్, బండ్లగూడ, హయత్‌నగర్, బర్కత్‌పురా, ఇబ్రహీంపట్నం సహా ఆర్టీసీ డిపోల్లో బస్సులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాలు బంద్ చేపట్టాయి. హైదరాబాద్ లోని దిల్ సుఖ్ నగర్ బస్ డిపో వద్ద బీసీ బంద్ ఉధృతంగా సాగుతోంది. ఉదయం నుంచే రో÷-డడెక్కి బీసీ సంఘాల నేతలు, వివిధ పార్టీల నాయకులు వ్యాపార సంస్థలను బంద్ చేయిస్తున్నారు. ప్రైవేటు బస్సులను అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. దీంతో పోలీసులకు, బీసీ సంఘాల నేతలకు మధ్య వాగ్వాదం చెలరేగింది. బీసీ బంద్ జరుగుతున్న వేళ కరీంనగర్‌లోని హోటల్ శ్వేత తెరచి ఉంచారు. దీంతో సీపీఐ నాయకులు హోటల్ లోకి వెళ్లి ఫర్నిచర్, సామాగ్రి ధ్వంసం చేశారు. హోటల్ మూసివేసి బంద్ లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అయినా హోటల్ నిర్వాహకులు పట్టించుకోకపోవడంతో ధ్వంసం చేశారు.

## కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ చేస్తాం

లేవనెత్తిన డిమాండ్లపై కూడా 'మంచి తీర్మానం' చేస్తామని హామీ ఇచ్చారు. పాట్నాలో శనివారంనాడు జరిగిన మీడియా కాంక్లేవ్‌లో హోం మంత్రి మాట్లాడుతూ, ఉగ్రవాదం గుప్పిట్లో చిక్కిన జమ్మూకశ్మీర్ 370వ అధికరణ తర్వాత యూటర్న్ తీసుకుందని, గత తొమ్మిది నెలల్లో లోకల్ టెర్రరిస్ట్ రిక్రూట్‌మెంట్ ఒక్కటి కూడా చోటుచేసుకోలేదని అన్నారు. '1990 నుంచి వేర్పాటువాద చీడపీడల్లో చిక్కుకున్న జమ్ముకశ్మీర్‌లో గుణాత్మకమైన మార్పు వచ్చింది. గతంలో సరిహద్దులకు ఆవల నుంచి టెర్రరిస్టులను పంపాల్సిన అవసరం లేదని పాక్ భావించేది. మన పిల్లల చేతుల్లో ఆయుధాలు ఉంచేది. ఇప్పుడు పరిస్థితి మారింది. జమ్మూకశ్మీర్ ప్రజలంతా తాము దేశంతో ఉన్నామని, యావత్ దేశం తమ వెంట ఉందని బలంగా విశ్వసిస్తున్నారు' అని అమిత్‌షా చెప్పారు. మ్మూకశ్మీర్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరిగిందని, పంచాయతీలు, మున్సిపాలిటీలతో పాటు అసెంబ్లీకి ఎన్నికలు కూడా జరిగాయని, రాజ్యసభ ఎన్నికలు కూడా త్వరలో జరగనున్నాయని అమిత్‌షా చెప్పారు. తాను సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత కూడా ఇంతవరకూ రాష్ట్ర హోదా పునరుద్ధరణ జరగలేదంటూ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, రాజకీయ అనివార్యతల వల్ల ఆయన అలా చెప్పి ఉండొచ్చని అన్నారు. కానీ రాష్ట్ర హోదా పునరుద్ధరణ సరైన సమయంలో జరుగుతుందని, సీఎంతో కూడా చర్చిస్తామని చెప్పారు. లద్దాఖ్‌లో ఇటీవల జరిగిన ఆందోళనను ప్రస్తావిస్తూ, లెహ్, కార్గిల్ కమిటీలతో కేంద్రం సంభాషణలు జరుపుతోందని చెప్పారు. ప్రజలు ఓర్పుతో ఉండాలని కోరారు. వారి న్యాయపరమైన డిమాండ్లపై మంచి తీర్మానం జరుగుతుందని వివరించారు. సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ విడుదల అవకాశాలపై అడిగినప్పుడు, ప్రజల డిమాండ్లపైనే తాను మాట్లాడుతున్నానని, వ్యక్తుల డిమాండ్ల గురించి కాదని అన్నారు. ఆయనకు (వాంగ్‌చుక్) సంబంధించిన కేసు కోర్టు ముందు ఉందని, సాక్ష్యాల ఆధారంగా కోర్టు నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.

# బీసీ బంద్ ప్రశాంతం

హైదరాబాద్ : బంద్‌కు మద్దతుగా బీసీ సంఘాలు నిరసన చేపట్టాయి. జిల్లా కేంద్రాల్లోని ఆర్టీసీ డిపోల ముందు బీసీ సంఘాలు ఆందోళనకు దిగాయి. డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా ఎక్కడికక్కడ నేతలు అడ్డుకుంటున్నారు. బంద్‌లో పాల్గొని దుకాణాలు, వ్యాపార సంస్థలు మద్దతు తెలుపుతున్నాయి. బంద్ కారణంగా హైదరాబాద్‌లో పలు చోట్ల ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమిత మయ్యాయి. ఉప్పల్, చెంగిచర్ల డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా నేతలు అడ్డుకున్నారు. కూకట్‌పల్లి బస్ డిపోలో దాదాపు 125 ఆర్టీసీ బస్సులు నిలిచిపోవడంతో ప్రజా రవాణా పూర్తిగా స్తంభించిపోయింది. బంద్ కారణంగా రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. బీసీ బంద్ నేపథ్యంలో దిల్‌సుఖ్‌నగర్‌లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. దిల్‌సుఖ్‌నగర్‌లోని ఆర్టీసీ బస్ డిపోల ఎదుట, రోడ్లపై నేతలు బైఠాయించి బస్సులు నడవకుండా అడ్డుకున్నారు. కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నేతలు, కులసంఘాల నేతలు, కార్యకర్తలు బంద్‌లో పాల్గొన్నారు. బీసీ సంఘాల నేతలు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సికింద్రాబాద్‌లో బీసీ బంద్ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణెళిశ్‌తో కలిసి మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సికింద్రాబాద్‌లోని జూబ్లీ బస్టాండ్ వద్ద జరిగిన ధర్నాలో భాజపా ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఎంజీబీఎస్ వద్ద తెలంగాణ బీసీ ఐకాస నేతలు బైఠాయించి బస్సులను అడ్డుకున్నారు. మహబూబ్‌నగర్ ఆర్టీసీ డిపో ముందు ధర్నాలో భారత రాష్ట్ర సమితి నేత శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. నిజామాబాద్, వికారాబాద్ ఆర్టీసీ డిపోల ముందు నేతలు ఆందోళనకు దిగారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ సంఘాల బంద్‌తో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. వరంగల్‌లో పలు బస్టాండ్లు వెలవెలబోయాయి. బంద్‌లో పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. బీసీ ఐకాస చేపట్టిన బంద్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా సాగింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాయి. పలు చోట్ల నాయకులు నిరసనలు, ర్యాలీలు చేపట్టారు. మరోవైపు బంద్‌ను శాంతియుతంగా నిర్వహించుకోవాలని డీజీపీ సూచించడంతో ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగలేదు. హైదరాబాద్ అంబర్‌పేట్ ప్రాంతంలో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ.. బీసీ సంఘాల నాయకులు బంద్ చేపట్టారు. ఈ బంద్‌కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది. అయితే బంద్ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు పాల్గొన్నారు. వి.హనుమంతరావుతో సహా కాంగ్రెస్ నేతలు బ్యానర్లు, ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ.. ర్యాలీగా ముందుకు సాగారు. ఈ నేపథ్యంలో ర్యాలీలో వి.హనుమంతరావు ప్లెక్సీ పట్టుకుని నడుస్తుండగా.. అది అడ్డువచ్చి కిందపడిపోయారు. వెంటనే స్పందించిన కాంగ్రెస్ నేతలు వి.హనుమంతరావును పైకి లేపారు. అనంతరం ర్యాలీ యథావిధిగా కొనసాగింది. వి.హనుమంతరావు కొద్దిసేపు విశ్రాంతి తీసుకుని అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. కాగా, బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి, కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు పాస్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## తెలంగాణ ఉద్యమతరహాలో బిసి ఉద్యమం

బీసీ బిడ్డలు తమకు రిజర్వేషన్లు కావాలని కోరుతున్నారని.. రిజర్వేషన్లు ఇచ్చే పార్టీలే బంద్ కు మద్దతు ప్రకటించటం నవ్వులాటగా ఉందని ఎద్దేవా చేశారు. దొంగ జీవోలు ఇచ్చిన కాంగ్రెస్, బీసీ బిల్లును పాస్ చేయించాల్సిన బీజేపీలు బంద్ కు మద్దతు పేరుతో డ్రామాలు చేస్తున్నాయని మండిపడ్డారు. హంతకులే వచ్చి నివాళులు అర్పించినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బీసీ బిడ్డలను పదే పదే మోసం చేస్తున్నారని.. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి బీసీలను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ బీసీ బిడ్డల పంతం దేశానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. యూనైటెడ్ ఫూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో జాగృతి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని.. బీసీ బంద్ ను విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నట్లు తెలిపారు. బీసీల రిజర్వేషన్లు అమలు చేసేలా టెక్నికల్ గా ప్రభుత్వాలు సరైన వాదనలు వినిపించటం లేదని కవిత విమర్శించారు. ఈ కారణంగానే బీసీలకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో తీర్పులు వస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ రూల్స్ ప్రకారం జనగణన నిర్వహించలేదని చెప్పారు. జీవో 9 విషయంలో కూడా కాంగ్రెస్ కు చిత్తశుద్ధి లేదని.. అందుకే కోర్టు జీవో ను కొట్టేసిందని అన్నారు. బీసీల రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, బీజేపీలకు చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. ఇప్పటికిప్పుడే ఎన్నికలు జరగాల్సినంత తొందర ఏముంది? అని ప్రశ్నించారు. మహారాష్ట్ర, తమిళనాడు లో 5 ఏళ్ల వరకు ఎన్నికలు జరగలేదని.. బీసీలకు రిజర్వేషన్ల అంశం తేలిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ లకు బిల్లులు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ వారిని ఇబ్బంది పెడుతోందన్న్గి÷ర్ అయ్యారు. బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన పార్టీలు చిత్తశుద్ధిగా పనిచేయాలని తాను డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. మానవహారంలో పాల్గొన్న యూపీఎఫ్ కన్వీనర్ బొల్ల శివశంకర్ మాట్లాడుతూ.. '78 ఏళ్లుగా బీసీలు రాజ్యాధికారం కోసం కొట్లాడుతున్నారు. కానీ రాజకీయ పార్టీలు బీసీ లను మోసం చేస్తున్నాయి. రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ డ్రామాలు చేస్తోంది. రాష్ట్రపతి వద్ద బిల్లును పాస్ చేయించకుండా బీజేపీ కూడా నాటకాలు ఆడుతోంది. బీఆర్ఎస్ కూడా కులగణన చేయకుండా మోసం చేసింది. జూబ్లీహిల్స్ లో బీసీల ఓట్ల కోసం కాంగ్రెస్ నాటకం చేస్తోంది. ఏ పార్టీ కూడా బీసీలకు మంచి చేయటం లేదు. బీసీలు మూడో ఫ్రంట్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. దొంగ మాటలు చెప్పే పార్టీలకు బీసీలంతా బుద్ధి చెప్పే రోజు వస్తుంది. రిజర్వేషన్ల విషయంలో తూతూ మంత్రంగా చేతులు దులుపుకునే ప్రయత్నం చేయవద్దు. బీసీలు మీ చెప్పు చేతల్లో లేరు. మీ పాపాల లెక్కను మేము రాసుకుంటాం. బీసీలను మోసం చేస్తున్న అన్ని పార్టీలకు రాబోయే రోజుల్లో బుద్ధి చెబుతాం. బీసీల పట్ల మద్దతు ఇవ్వాలని కోరుతున్నాం' అని వ్యాఖ్యానించారు.

## తెలంగాణ ఉద్యమ తరహాలో పోరాటం

హైదరాబాద్ లోని జూబ్లీ బస్ స్టేషన్, సికింద్రాబాద్ లో బీసీల బంద్ లో ఈటెల పాల్గొన్నారు. స్థానిక ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణంగా మద్దతు తెలిపిందని చెప్పారు. ఇందులో భాగంగానే ఈరోజు ఉదయం సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ వద్ద 'తెలంగాణ బంద్ లో పాల్గొని మద్దతు తెలిపినట్లు వివరించారు. బీసీ రిజర్వేషన్ అమలు కాదని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో చెప్పారని.. అన్నీ తెలిసినా బీసీలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. తమిళనాడు ఒక్కటి మాత్రమే నిజాయితీగా రిజర్వేషన్లు అమలు చేసిందని చెప్పారు. పెరియార్ మొదలు అనేక గొప్ప ఉద్యమాలు జరిగాయని అన్నారు. 21 మంది రిటైర్డ్ ఐఏఎస్ అధికారులతో రెండేళ్లపాటు బీసీల ఆర్థిక, సామాజిక, విద్య అన్ని రంగాలపై సమగ్ర సర్వే చేసి.. ఆ రిపోర్ట్ తో రాజ్యాంగంలో 9వ షెడ్యూల్ లో చేర్చారని గుర్తు చేశారు. తెలంగాణలోనూ కేసీఆర్ ఒకసారి సర్వే చేసి బీసీ కమిషన్ వేశారని.. ఎన్ని వేసిన నిజాయితీ లేదు కాబట్టి అమలు కాలేదని విమర్శించారు. ప్రభుత్వం కూడా పేరుకు కమిషన్లు వేశారు తప్ప నిజాయితీ లేదని దుయ్యబట్టారు ఈటల. లెక్కలు తీశారు.. కానీ అవన్నీ తప్పుల తడక అని విమర్శించారు. 52 శాతం ఉంటే 42 శాతం అని కాకి లెక్కలు చెప్తున్నారని మండిపడ్డారు. తాను చెప్పేది అబద్ధమైతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. తాను మాట్లాడిన మాటలపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని అన్నారు. తామెంత మంది ఉన్నామో.. తమకు అంత కావాలని అన్నారు. యాచించే స్థాయిలో కాదు శాసించే స్థాయిలో బీసీలు ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అయినా.. స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఒక్క బీసీ, ఒక ట్రైబల్ ముఖ్యమంత్రి కాలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రంలో బీసీలు 8మంది మంత్రులుండాలని కానీ, ముగ్గురే ఉన్నారని ధ్వజమెత్తారు. ఉన్నా వారికి ఇచ్చిన మంత్రి శాఖలు చిన్నవే అని పేర్కొన్నారు. బీసీల పట్ల మొసలికన్నీరు కాకపోతే నామినేటెడ్ పోస్టుల్లో ఎందుకు బీసీలకు స్థానం కల్పించలేదు? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణలో బీసీని సీఎం చేస్తానని ప్రకటించిన ప్రధాని మోదీ క్యాబినెట్ లో 27మంది క్షఅ మంత్రులు ఉన్నారని గుర్తు చేశారు. బీజేపీ నిజాయితీని ఎవరు శంకించలేరని అన్నారు. మాదిగ రిజర్వేషన్ చేస్తామని మాట ఇచ్చి ప్రధాని అమలు చేశారని గుర్తు చేశారు. తమిళనాడులో ఏ పద్ధతి ప్రకారం చేశారో అదే పద్ధతిలో ఇక్కడ కూడా చెయ్యాలని రేవంత్ సర్కార్ ను డిమాండ్ చేశారు. ఈ బంద్ కి పిలుపు ఇచ్చింది బీసీ జేఏసీ అని.. అనివార్యంగా అన్ని పార్టీలు పాల్గొనాల్సిన పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. ఈ ఉద్యమం ఇక్కడితో ఆగదని చెప్పారు. బీసీ బంద్ విజయవంతం కావడం తొలిసారని చెప్పుకొచ్చారు. 42 శాతం రిజర్వేషన్ల స్థానిక సంస్థలలో మాత్రమే కాదు.. చట్టసభల్లోనూ వచ్చే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

## పంజాబ్‌లోని పాక్ సరిహద్దుల్లో బండి పర్యటన

ఇటీవల వచ్చిన భారీ వరదల పంజాబ్ రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. రాష్ట్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం దాదాపు 23 జిల్లాలు వరద



ప్రభావితమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 2,097 గ్రామాలు వరద ముంపుకు గురయ్యాయి. 3,88,092 మంది ప్రజలు వరదలవల్ల నష్టపోయారు. 56 మంది మరణించారు. 5 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. ఇదులో దాదాపు 3 లక్షల ఎకరాల పంట పూర్తిగా దెబ్బతిన్నది. భారీగా ఆస్తి, పశు సంపద నష్టం సంభవించింది. 10 వేలకు పైగా ఇండ్లు ధ్వంసమయ్యాయి. రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. మరోవైపు పంజాబ్ లో వరదలతో గురుదాస్ పూర్ జిల్లా అత్యధికంగా నష్టపోయింది. ఈ జిల్లాలో 329 గ్రామాలు వరద ముంపుకు గురయ్యాయి. ఈ ఒక్క జిల్లాలోనే 1.45 వేల మంది ప్రజలు నిరాశ్రయుల య్యారు. 87 వేల 569 ఎకరాల్లో పంట పూర్తిగా దెబ్బతిన్నది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గురుదాస్ పూర్ జిల్లాలో పర్యటించారు. ప్రధానంగా ఈ జిల్లా భారత-పాకిస్తాన్ సరిహద్దులో ఉన్న 11 గ్రామాలను సందర్శించారు. డేరాబాబాద్ నానక్ ప్రాంతంలోని నంగ్లీ, ఘనియక్ బేట్, గురుచుక్, సమురాయ్, తపాలా, రన్ సేక్ తల్లాన్, డాబుర్జీ, ధర్, రహమద్ బాద్, మశ్రాలా, నబీ నగర్, బరై గ్రామాలు ఇందులో ఉన్నాయి. తొలుత నంగ్లీ గ్రామంలో పర్యటించారు. ఈ గ్రామం పూర్తిగాట బీఎస్ఎఫ్ అధికారుల పహారాలో ఉంది. వరదలవల్ల ఈ గ్రామ ప్రజల ఇండ్లల్లోకి దాదాపు 20 అడుగుల మేరకు నీళ్లు వచ్చాయని, బాధితులందరికీ సురక్షితంగా పునరావాసా కేంద్రాలకు తరలించి భోజన, వసతిసహా కనీస సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఈ సదర్భంగా బీఎస్ఎఫ్ అధికారులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కు వివరించారు. వారితో కలిసి దేశ సరిహద్దు ఫెన్సింగ్ వరకు వెళ్లారు. ఆ ప్రాంతంలో జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. బైనాక్యులర్స్ ద్వారా వరద ముంపు ద్రుశ్యాలను వీక్షించారు. ఫెన్సింగ్ అవతలి వైపు పాకిస్తాన్ సైనికులు ఎవరూ కన్పించకపోవడంతో ఇదే విషయాన్ని బీఎస్ఎఫ్ సిబ్బందిని అడిగారు. వరదలు రావడంతో సరిహద్దుకు ఆవతల గస్తీ కాస్తున్న పాకిస్తాన్ సైనికులు పత్తా లేకుండా పోయారని తెలిపారు. వెంటనే కేంద్ర మంత్రి స్పందిస్తూ వానలు, వరదలను లెక్క చేయకుండా నిరంతరం గస్తీ కాయడమే కాకుండా బాధితులను రక్షిస్తూ వారికి అన్ని విధాలా అండగా ఉన్న బీఎస్ఎఫ్ సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ సిబ్బందితో ముచ్చటించారు. వారి ధైర్యసాహసాలు, త్యాగాలను కొనియాడారు. వారితో కలిసి సెల్ఫీ దిగారు. అనంతరం నంగ్లీ గ్రామ రైతులను కలిశారు. వారి బాధలను విన్నారు. అక్కడి నుండి నేరుగా గురుచుక్ వెళ్లారు. రావి నది వరదలతో ఆ గ్రామంలోని పంటలన్నీ పూర్తిగా ధ్వంసమవడమే కాకుండా కిలోమీటర్ల మేరకు ఆ భూముల్లో మేటలు వేసి సాగుకు పనికి రాకుండా పోయిన ద్రుశ్యాలను చూశారు. గ్రామస్తులతో సమావేశం నిర్వహించి వారు పడుతున్న బాధలను, జరిగిన నష్టాన్ని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రులు, అధికారులు ముంపు ప్రాంతాల్లో పర్యటించారా? లేదా? అని అడిగితే 'ఒక్క మంత్రి, అధికారి కానీ ఇంతవరకు తమ గ్రామంలోకి అడుగు పెట్టలేదని స్థానిక రైతులు వాపోయారు. ఈ గ్రామంలో పర్యటిస్తున్న తొలి మంత్రి మీరేనని, కేంద్రమే ఆదుకోవాలని మొరపెట్టుకున్నారు. రెండేళ్లపాటు పంటలు సాగు చేసుకోవడానికి కూడా భూములు పనికిరావని, అన్ని విధాలా సాయం అందించాలని కోరారు. కేంద్ర మంత్రి పర్యటించిన ఇతర గ్రామాల్లోనూ ప్రజలంతా దాదాపు ఇదే బాధను వెలిబుచ్చారు.ఈ సందర్భంగా గురుచుర్, సమురయ్, ఘనియక్ బేట్, రన్ సేక్ తల్లాన్ గ్రామాల ప్రజలతో కేంద్ర మంత్రి మాట్లాడారు. ఆయా గ్రామాల్లోని వరద బాధితులకు నెలకు సరిపడా బియ్యం, పప్పు, మసాలా దినసులతో కూడిన 'మోడీ కిట్ల'ను కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా అందజేశారు. అనంతరం ఆయా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వరద ముంపు బాధితులు తీవ్రమైన కష్టాల్లో ఉన్న విషయాన్ని కేంద్రం గుర్తించిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆదేశాలతోనే పంజాబ్ ప్రజలకు భరోసా ఇచ్చేందుకే తాను ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. అన్నదాతలెవరూ ఆందోళన చెందవద్దన్నారు. నష్టపోయిన పంజాబ్ రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.1600 కోట్ల తక్షణ సాయం విడుదల చేసినట్లు తెలిపారు.ఇవిగాకుండా రూ.1200 కోట్ల ఎస్డీఆర్ఎఫ్ నిధులు సైతం రాష్ట్రం వద్దే ఉన్నాయని గుర్తు చేశారు. వరదల్లో ఇండ్లు కోల్పోయిన వారందరికీ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆస్థి, పంట, ఇతరత్రా నష్టాలపైనా పూర్తి నివేదిక వచ్చాక ప్రజలకు తగిన సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. నిరాశ్రయులకు తక్షణ సాయంగా బియ్యం, పప్పు, ఉప్పు, మసాల దినుసులతో కూడిన 'మోడీ కిట్స్' ను అందిస్తున్నట్లు తెలిపారు. వరదలవల్ల పంజాబ్ కు ముఖ్యంగా గురుదాస్ పూర్ జిల్లాకు జరిగిన నష్టాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీకి నివేదించబోతున్నట్లు పేర్కొన్నారు. కష్టకాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోకపోవడం బాధాకరమన్నారు. అయినప్పటికీ పంజాబ్ ప్రజలు అధైర్యపడొద్దని, ఆందోళన చెందాల్సిన అవసరమే లేదన్నారు. మోడీ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, మోడీ ఆదేశాల మేరకు ఆ భరోసా ఇచ్చేందుకే తాను పంజాబ్ కు విచ్చేసినట్లు వివరించారు.

### గతాన్ని మరచి

# మాట్లాడొద్దు

ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లక్నోలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. ఆయనతో పాటు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఉన్నారు. ఇక్కడ తొలివిడత బ్రహ్మోస్ క్షిపణులను ఉత్పత్తి చేశారు. వాటిని కేంద్ర మంత్రి సైన్యానికి అప్పగించారు. ఈ సందర్భంగా సైన్యం పరాక్రమం, సంసిద్ధతను ప్రశంసించారు. భారత్ వద్ద ఉన్న అధునాతన క్షిపణి సామర్థ్యాల నుంచి శత్రుదేశం తప్పించుకోలేదని వ్యాఖ్యానించారు. ఇక్కడి బ్రహ్మోస్ బృందం ఒక నెలలోనే రెండుదేశాలతో రూ.4వేల కోట్ల ఒప్పందాలు కుదుర్చుకుంది. రానున్న రోజుల్లో ఇతర దేశాల నుంచి నిపుణులు లక్నోకు తరలివస్తారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఈ యూనిట్ టర్నోవర్ రూ.3వేల కోట్లు అవుతుంది. ప్రతి ఏటా రూ.5వేలకోట్ల మేర జీఎస్టీ వసూలు అవుతుందని వెల్లడించారు.

## ఎంపిల నివాస సముదాయంలో అగ్నిప్రమాదం

ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక బృందాలు మంటలను అదుపులోకి తెచ్చాయి. రామ్‌మనోహర్ లోహియా ఆసుపత్రికి ఎదురుగా ఈ నివాస సముదాయం ఉంది. అనేక మంది లోక్‌సభ, రాజ్యసభ ఎంపీల నివాసాలు ఇందులో ఉన్నాయి. బాబా ఖరాగ్ సింగ్ మార్గ్‌లో ఉన్న బ్రహ్మపుత్ర అపార్ట్‌మెంట్స్‌లో మంటలు చెలరేగినట్లు సమాచారం అందుకున్న అధికారులు.. 14 ఫైర్ ఇంజిన్లను అక్కడ మోహరించారు. దాదాపు గంటపాటు శ్రమించిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ నివాస సముదాయాన్ని 2020లో ప్రారంభించారు.

## అవినీతి, అక్రమాలు కప్పిపుంచుకుంటే పోవు

తమ పాలన అభివృద్ధే లక్ష్యంగా నడుస్తుందని, ఎలీ లిల్లీ లాంటి అంతర్జాతీయ కంపెనీలు తెలంగాణకు రావడం తమ కృషికి నిదర్శనమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలోని అంతర్గత కుమ్ములాటల్ని కప్పిపుచ్చుకోవడానికి తమపై బురద చల్లడం మానాలని హితవు పలికారు. విజ్ఞులైన ప్రజలు మీ మైండ్ గేమ్‌లను నమ్మరని గుర్తుంచు కోవాలని, రాజకీయాలను పక్కన పెట్టి రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని బీఆర్ఎస్ నేతలకు విజ్ఞప్తి చేశారు. గత ఆర్థిక సంవత్సరం తొలి 6 నెలల్లో రూ.12, 864 కోట్ల ఎఫ్‌డీఐలు తెలంగాణకు వచ్చాయన్నారు. 33 శాతం పెరుగుదలతో దేశంలో టాప్ 3 అర్బన్ ఎఫ్‌డీఐ కేంద్రాల్లో హైదరాబాద్ ఉందని తెలిపారు. పరిశ్రమల జీఎస్‌వీఏ రూ.2.77 లక్షల కోట్లకు పెరిగిందని, ఇది జాతీయ సగటు కంటే ఎక్కువని పేర్కొన్నారు. ఇవన్నీ పట్టించుకోకుండా విమర్శలు చేస్తున్న హరీష్ రావు తదితరుల తీరుపై శ్రీధర్ బాబు మండిపడ్డారు. పదేళ్లలో చేయలేని ఎన్నో పనులను ఈ రెండేళ్ల స్వల్ప కాలంలో తాము చేసి చూపామని అన్నారు.

## బిసి బిల్లు కోసం త్వరలో మోడీని కలుస్తాం: పిసిసిచీఫ్

బీసీ బిల్లుకు ఆమోదం తెలపాలనీ త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ప్రధాని మోదీని కలుస్తాం. ప్రభుత్వ పరంగా 42 శాతంతో ఎన్నికలకు వెళ్లాలని చూస్తున్నాం. సాధ్యాసాధ్యాలు పరిశీలించిన తర్వాత స్థానిక ఎన్నికలపై నిర్ణయం తీసుకుంటాం అని పేర్కొన్నారు.

## మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం

వీరి కూడా 15 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మహారాష్ట్రలోని నందూర్బార్ జిల్లాలోని చాంద్షెలి ప్రాంతం సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. శనివారం ప్రయాణికులను తీసుకువెళ్తున్న వాహనం చాంద్షెలి ఘాట్ లో ప్రాంతంలో అదుపుతప్పి లోయలో పడింది. మూలమలుపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. బాధితులంతా స్థానికంగా ఉండే ఓ పుణ్యక్షేత్రానికి వెళ్లి తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ క్రమంలోనే మరికాసేపట్లో ఇళ్లకు చేరుకుంటాము అనుకునే సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్ అక్కడి చేరుకున్నారు. గాయపడిన వారిని సమీపంలోని ఆస్పత్రులకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఒకే ప్రాంతానికి చెందిన 8 మంది మృతి చెందడటంతో వారి కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇలా నిత్యం కొందరు డ్రైవర్ల నిర్లక్ష్యానికి, ఇతర కారణాలతో ఎంతో మంది అమాయకులు బలవుతున్నారు. వాహనాలు, వాటిని నడిపే డ్రైవర్ల విషయంలో ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు భావిస్తున్నారు.

# తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగులపై చర్యలు

తల్లిదండ్రులు, పుట్టి పెరిగిన ఊరును అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యత.. మీరందరూ అందుకు అంకితమవుతారని పూర్తి విశ్వాసం ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యోగార్థులు ఎవరైనా తల్లిదండ్రులను పట్టించుకోకపోతే .. మీ జీతంలో 10 నుంచి 15శాతం కోత విధించి తల్లిదండ్రుల ఖాతాలో వేస్తానని అన్నారు. ఒకటో తేదీ మీ జీతం ఎలా వస్తుందో.. అలాగే మీ తల్లిదండ్రుల అకౌంట్‌లో ఒకటో తేదీన పడుతుంది. దీని కోసం త్వరలో చట్టం తీసుకొస్తాం అని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. హైదరాబాద్ శిల్ప కళావేదికలో జరిగిన కార్యక్రమంలో గ్రూప్–2 ఉద్యోగాలకు ఎంపికైన 783 మంది అభ్యర్థులకు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎస్ రామకృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్.. చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...శ్రీకాంతాచారి, వేణుగోపాల్‌రెడ్డి, ఈషాన్‌రెడ్డి, యాదయ్య లాంటి యువ విద్యార్థులు తమ జీవితాలను ధారపోసి.. ఆత్మబలిదానాలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. యూనివర్సిటీల్లో ఉంటూ వేలాది మంది విద్యార్థులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. కానీ, ఆనాటి రాజకీయ పార్టీల నాయకులు.. నీళ్లు, నిధులు, నియామకాలనే నినాదాన్ని, తెలంగాణ ప్రజల బలమైన ఆకాంక్షను ఆయుధంగా మార్చుకొని పదేళ్లు రాష్ట్రంలో అధికారాన్ని చెలాయించారు. కానీ, నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోలేదు. వాళ్ల కుటుంబ సభ్యులు, బంధువర్గాన్ని ఆగర్భ శ్రీమంతులు చేయటం కోసమే పదేళ్లు పరిపాలన సాగింది. ప్రజల గురించి ఆలోచించి ఉంటే కాళేశ్వరం..కూలేశ్వరం అయి ఉండేది కాదు. రూ.లక్ష కోట్లతో కట్టిన ఒక ప్రాజెక్టు మూడేళ్లకే కూలిన ఘటన ప్రపంచంలో ఎక్కడా



జరగలేదన్నారు. తన ఫామ్‌హౌజ్‌లో ఎకరా పంటపై రూ.కోటి ఆదాయం వస్తుందని ఒక పెద్దాయన చెప్పారు. ఎకరాపై రూ.కోటి ఆదాయం వచ్చే విద్యను యువత, ప్రజలకు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలన్నారు. అలాంటి ప్రయోగం రైతులకు చెబితే రైతులంతా బాగుపడేవారు కాదా అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యం ఇచ్చింది. ప్రభుత్వ పాఠశాలలో చదివిన నేను ఈ స్థాయిలో ఉన్నానంటే మీ ఆశీర్వాదాలే కారణం. రూ.3కోట్లు తీసుకుని గ్రూప్–1 ఉద్యోగం ఇచ్చారని గత పాలకులు ఆరోపణలు చేశారు. పేదింటి బిడ్డలు రూ.3 కోట్లు ఇచ్చి ఉద్యోగం కొనగలరా? కష్టపడి చదివిన వారిని అవమానించేలా మాట్లాడారు. రాజకీయ చౌకబారు విమర్శలు విమర్శలు ఎదుర్కొన్నప్పుడు చాలా ఆవేదన కలిగింది. గతంలో ఎన్నడూ జరగని కులగణన.. కాంగ్రెస్ పోరాటం వల్లే త్వరలో సాధ్యం కానుందని రేవంత్‌రెడ్డి అన్నారు. అమరుల ఆశయ సాధనపై వాళ్లు ఆలోచన చేసి ఉంటే మీకు ఎనిమిదేళ్ల క్రితమే ఉద్యోగాలు వచ్చేవి. వాళ్ల కుటుంబంలో పదవులు భర్తీ చేసుకున్నారు తప్ప, గ్రూప్ 2 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వలేదు. పదిహేనేళ్లుగా గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీ జరగలేదంటే, ఇంతకంటే దౌర్భాగ్యం మరొకటి ఉంటుందా? ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మేం గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేశాం. గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించి ఇవాళ నియామక పత్రాలను అందిస్తున్నామని సీఎం రేవంత్ అన్నారు. మిమ్మల్ని తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములను చేసే బాధ్యత టీజీపీఎస్సీ తీసుకుంది. మీరు.. మేము వేరు కాదు. మీరే మేము.. మేమే మీరు. చీకటి రోజులు పోవాలి.. నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని గ్రూప్ 1 విషయంలో సమస్యలన్నింటినీ ఎదుర్కొని నియామక పత్రాలు అందజేశాం. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. గత పాలకులు ఉద్యోగాల భర్తీని అడ్డుకునేందుకు కేసులు వేసి అక్రమ సంపాదనతో ఏర్పాటు చేసుకున్న సోషల్ మీడియా వ్యవస్థతో మాపై బురద జల్లే ప్రయత్నం చేశారు. అలాంటి ఏ వ్యవస్థ మాకు లేదు.. మా వ్యవస్థనే మీరు.. ఆ వ్యవస్థలో మీరే మా కుటుంబ సభ్యులు. ఇప్పటి వరకు మీరు సామాన్యులు.. ఈ రోజు నుంచి మీరు ఆఫీసర్స్. మీ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి రైజింగ్ తెలంగాణ 2047 విజన్ డాక్యుమెంట్ కు అనుగుణంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశంలోనే తెలంగాణను అభివృద్ధిలో ఆదర్శంగా నిలపాలి. రక్తం చెమటగా మార్చి మిమ్మల్ని ఇంతవాళ్లను చేసిన తల్లిదండ్రులను మరిచిపోవద్దు. నిస్సహాయులకు సహాయం చేయండి.. పేదలకు అండగా నిలవండి. గత పాలకుల పాపాల పుట్ట పగులుతోంది. వాళ్ల దోపిడీ గురించి మేం చెప్పడం కాదు..వాళ్ల కుటుంబ సభ్యులే చెబుతున్నారు. హాస్టల్స్ లో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయితే వాళ్లు పైశాచిక ఆనందం పొందుతున్నారు. సెంటిమెంట్ తో మళ్లీ అధికారంలోకి రావాలను కుంటున్నారు. అలాంటి వారి పట్ల మీరు జాగ్రత్తగ ఉండాలి. ఎలాంటి ప్రమాద ఘటనలు జరగకుండా, ఫుడ్ పాయిజన్ తో ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా చూడాలి. సమర్థవంతంగా పనిచేసి ఆదర్శంగా నిలవాలని కొత్తగా ఉద్యోగాల్లో నియమితులైన వారిని ఉద్దేశించి సిఎం ప్రసంగించారు.

## బంద్‌లో పాల్గొనని బిఆర్ఎస్, బిజెపి ముఖ్య నేతలు

హైదరాబాద్,అక్టోబర్ 18 : బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కల్పించాలనే డిమాండ్‌తో తెలంగాణ అంతటా బంద్ కొనసాగింది. అయితే తాము వ్యతిరేకం కాదని చెబుతూ వస్తున్న పార్టీల చీఫ్ లు మాత్రం ఆందోళనల్లో పత్తా లేకుండా పోయారు. ఆర్ కృష్ణయ్య స్వయంగా అన్ని పార్టీల చీఫ్ లను కలిసి బంద్ కు మద్దతు కోరారు. అందరూ పూర్తి మద్దతు ప్రకటించారు. అయితే బంద్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు పాల్గొనలేదు. ఆర్టీసీ క్రాస్ రోడ్డులో నిర్వహించిన నిరసనలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు, బీజేఎల్పీ నాయకుడు మహేశ్వర్ రెడ్డి కూడా ధర్నాల వైపు రాలేదు. దీంతో వీళ్లు ఎందుకు రాలేదనే చర్చ మొదలైంది. అదే సమయంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆందోళనలో పాల్గొన్నారు. బైక్ ర్యాలీ నిర్వహించారు. ట్యాంకు బండ్ పై బైఠాయించారు. హరీశ్ రావు, కేటీఆర్ వెలమ సామాజిక వర్గం, అదే విధంగా బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు బ్రాహ్మణ సామాజిక వర్గం.. బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి కూడా ఓసీ కావడంతోనే ఈ ఆందోళనల్లో పాల్గొనలేదా..? అన్నది హాట్ టాపిక్ గా మారింది.

## బిసి బంద్ సందర్భంగా ఉద్రిక్తత

### నల్లగొండలో కార్ల షోరూమ్‌పై దాడి

నల్లగొండ,అక్టోబర్ 18 : బీసీ 42శాతం రిజర్వేషన్లకోసం బీసీ సంఘాల జేఏసీ తలపెట్టిన తెలంగాణ రాష్ట్రవ్యాప్త బంద్ ప్రశాంతంగా సాగింది.శనివారం అన్ని జిల్లాల్లో స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఆర్టీసీ బస్సులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఈ క్రమంలో నల్గొండ జిల్లాలో బీసీ జేఏసీ బంద్ ఉద్రిక్తతకు దారి తీసింది. పట్టణంలోని చర్లపల్లి పవన్ మోటార్స్ కార్ల షోరూంపై బీజేపీ కార్యకర్తలు దాడి చేశారు. బంద్ చేయకుండా షోరూం ఓపెన్ చేసారంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన కార్యకర్తలు షోరూం అద్దాలు ధ్వంసం చేశారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న నల్గొండ డీఎస్పీ ఘటనాస్థలాన్ని పరిశీలించారు. ఇదిలా ఉండగా.. హైదరాబాద్? సిటీలో కూడా వ్యాపారులు స్వచ్ఛందగా షాపులు మూసివేసి బంద్? లో పాల్గొన్నారు. జూబ్లీ బస్ స్టేషన్ దగ్గర బీసీ సంఘాల నాయకులు బంద్ లో పాల్గొన్నారు. 42 శాతం కోసం బీసీల సంఘాల బంద్ పిలుపు మేరకు జూబ్లీ బస్ స్టేషన్ వద్ద బీసీ సంఘాల నేతలు బంద్ లో పాల్గొన్నారు. శేరిలింగంపల్లి లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బంద్?పాటించారు. బంద్ కారణంగా ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితం అయ్యారు. ఎంజీబీఎస్, కంటోన్మెంట్, ఫికెట్ లలో బస్సులు డిపోలలోనే ఉండిపోయాయి. మరోవైపు దిల్ సుఖ్ నగర్ డిపోలో ఆర్టీసీ కార్మికులు స్వచ్ఛందగా బీసీ బంద్? పాటించారు. దీంతో పండక్కి వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బంద్ ప్రభావం తో ఉప్పల్ మెట్రో రైలు ప్రయాణాన్ని ఎంచుకున్నారుప్రయాణికులు.

## ఆందోల్ టపాకాయల దుకాణంలో మంటలు

### అగ్నికి ఆహుతి అయిన కోటి రూపాయల సరుకు

సంగారెడ్డి,అక్టోబర్ 18 : సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం సంగుపేట గ్రామ శివారులో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. కటకం వేణుగోపాల్ అండ్ సన్స్ హోల్ సేల్ అండ్ రిటైల్ టపాసుల దుకాణంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. టపాసుల ప్యాకింగ్ పేపర్ల వ్యర్థాల్లో ప్రమాదవశాత్తు నిప్పురవ్వ పడి మంటలు చెలరేగాయి. గోదాం ఆవరణలో ఏర్పాటు చేసిన హోల్‌సేల్ అండ్ రిటైల్ దుకాణాలకు మంటలు వ్యాపించాయి. పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో పాటు దట్టమైన పొగలు అలుముకోవడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే స్థానికులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. ఎవరికీ ఎలాంటి ప్రాణహాని లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.కోటి విలువైన టపాసులు కాలిపోయాయని ఫైర్ సిబ్బంది ప్రాథమికంగా అంచనా వేశారు. శనివారం జరిగిన ఈ ప్రమాదంలో ఫైర్ వర్క్స్ గోడౌన్ పూర్తిగా కాలి ధ్వంసం అయ్యింది. ఈ ఘటనలో లక్షల్లో ఆస్థి నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. అయితే.. ప్రాణనష్టమేమీ జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ప్రమాదం జరిగిన సమయంలో పెద్ద శబ్దం రావడంతో ఉలిక్కిపడ్డారు స్థానికులు. గోడౌన్ పరిసరాలలో దట్టమైన పొగ కమ్మేసింది. దీపావళి వేళ ప్రమాదం జరగడంతో యజమాని కుటుంబంలో విషాదం నెలకొంది. ఇదిలా ఉండగా.. హైదరాబాద్ లోని పాతబస్తీలోని ఓ స్వీట్ షాపులో అగ్నిప్రమాదం జరిగింది. శుక్రవారం జరిగిన ఈ ప్రమాదంలో లక్షల్లో నష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. పాతబస్తీ చార్మినార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చోక్ క్లాక్ టవర్ సమీపంలో ఉన్న ఓ ఆప్టికల్ అండ్ స్వీట్ షాపులో అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో షాపులోని లక్షలు విలువజేసే వస్తువులు అగ్నికి ఆహుతైనట్లు సమాచారం. ఈ ఘటనపై ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు స్థానికులు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు.

## ఆదినా మసీదుపై మరోమారు వివాదం

### యూసుఫ్ పఠాన్ పోస్ట్‌తో తిరిగి గందరగోళం

కోల్‌కతా : భారత మాజీ క్రికెటర్, తృణమూల్ కాంగ్రెస్ టీఎంసీ ఎంపీ యూసుఫ్ పఠాన్ చేసిన ఒక సోషల్ మీడియా పోస్ట్ పశ్చిమ బెంగాల్‌లో తీవ్ర రాజకీయ దుమారం రేపింది. మాల్డా జిల్లాలోని చారిత్రక అదినా మసీదుపై ఆయన చేసిన పోస్ట్‌తో పాత వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది. ఈ కట్టడం మసీదు కాదని, అది ఆదినాథ్ ఆలయం అని బిజెపి వాదిస్తోంది. గురువారం యూసుఫ్ పఠాన్, మాల్డాలోని అదినా మసీదును సందర్శించిన ఫొటోలను 'ఎక్స్' లో పంచుకున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని మాల్డాలో ఉన్న అదినా మసీదు ఒక చారిత్రక కట్టడం. దీనిని 14వ శతాబ్దంలో ఇలియాస్ షాహీ వంశానికి చెందిన రెండో పాలకుడు సుల్తాన్ సికందర్ షా నిర్మించారని అంటారు. 1373–1375 మధ్య కాలంలో నిర్మించిన ఈ మసీదు, అప్పట్లో భారత ఉపఖండంలోనే అతిపెద్దదిగా ఉండేది' అని పఠాన్ తన పోస్టులో పేర్కొన్నారు. పఠాన్ పోస్ట్ చేసిన కొద్దిసేపటికే బిజెపి బెంగాల్ శాఖ దీనిపై తీవ్రంగా స్పందించింది. అది అదినా మసీదు కాదని, ఆదినాథ్ ఆలయమని కౌంటర్ ఇచ్చింది. ఇదే సమయంలో పలువురు సోషల్ మీడియా యూజర్లు కూడా ఈ చర్చలో పాల్గొన్నారు. అనేక చారిత్రక ఆధారాలను ఉటంకిస్తూ, ఒక హిందూ దేవాలయాన్ని ధ్వంసం చేసి దానిపై ఈ కట్టడాన్ని నిర్మించారని యూసుఫ్ పఠాన్‌కు సూచించారు. ఆదినా మసీదు వివాదాలకు కేంద్రంగా నిలవడం ఇదే మొదటిసారి కాదు. గత ఏడాది, వృందావన్‌కు చెందిన విశ్వవిద్యా ట్రస్ట్ అధ్యక్షుడు హిరణ్మోరు గోస్వామి నేతృత్వంలోని పూజారుల బృందం ఈ కట్టడంలోకి ప్రవేశించి హిందూ సంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించింది. కట్టడం లోపల హిందూ దేవతల విగ్రహాలు ఉన్నాయని, ఇది ఒకప్పుడు ఆలయమేనని వారు వాదించారు. స్థానికుల సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకుని వారిని అడ్డుకున్నారు. ఈ ఘటన తర్వాత, భారత పురావస్తు శాఖ గోస్వామిపై కేసు నమోదు చేసింది. వివాదం నేపథ్యంలో జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఈ కట్టడాన్ని అధికారులు మూసివేశారు. భద్రతను కట్టుదిట్టం చేసి సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు, ఒక పోలీస్ చెక్‌పోస్ట్‌ను కూడా నెలకొల్పారు. అదినా మసీదును 1369లో బెంగాల్ సుల్తానేట్‌కు చెందిన సికందర్ షా నిర్మించారు. ఇది ఆ కాలపు ముస్లిం వాస్తుశిల్పానికి ఒక అద్భుతమైన ఉదాహరణ అని ఏఎస్ఐ పేర్కొంది. సికందర్ షా సమాధి కూడా ఇందులోనే ఉంది. తాజా పరిణామాలతో ఈ చారిత్రక కట్టడం మరోసారి వార్తల్లోకెక్కింది.

## ఇంటి సమస్యకు తోడు ఆరోగ్య సమస్యలు

### బలగం మొగులయ్యకు కెటిఆర్ హామీ

హైదరాబాద్,అక్టోబర్18 : ఇంటి స్థల సమస్య, ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత దర్శనం మొగులయ్యకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా నిలిచారు. శనివారం కేటీఆర్‌ను మొగులయ్య కలిశారు. ఈ సందర్భంగా తన సమస్యను మాజీ మంత్రికి వివరించారు మొగులయ్య. తాను కట్టుకున్న ఇంటి గోడలను కబ్జాదారులు కూల్చి వేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తనకు గత ప్రభుత్వం ఇచ్చిన భూమిని కాపాడి తమ కుటుంబానికి అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మొగులయ్య ఆరోగ్యం, యోగక్షేమాల గురించి కేటీఆర్ ఆరా తీశారు. కంటి చికిత్స చేయిస్తానంటూ హామీ ఇచ్చారు. కేటీఆర్‌ను కలిసిన మొగులయ్య తన కంటిచూపు మందగించిందని, చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కేటీఆర్.. మొగులయ్యకు హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ ఐ హాస్పిటల్‌లో పూర్తి చికిత్సను అందించే బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం గత ప్రభుత్వం తనకు హయత్‌నగర్ మండలంలో కేటాయించిన 600 గజాల స్థలం విషయంలో కొంతమంది వ్యక్తుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులు, కోర్టు కేసుల వివరాలను కేటీఆర్‌కు మొగులయ్య వివరించారు. తాను కట్టుకున్న గోడలను, ఇంటిని కూడా కూలగొట్టారని, కోర్టు కేసులు వేసి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు గత ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని కాపాడాలని కేటీఆర్‌ను కోరారు. అనేకసార్లు కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ తనకు పరిష్కారం దొరకలేదని, తనకు అండగా నిలవాలని మొగులయ్య కోరారు. దీనిపై స్పందించిన కేటీఆర్.. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి ఫోన్ చేసి మాట్లాడారు. సమస్యను వెంటనే పరిష్కరించి, మొగులయ్యకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను మాజీ మంత్రి కేటీఆర్ కోరారు.

## కాంగ్రెస్ మోసపూరిత విధానాలు

### బిసి రిజర్వేషన్ల పేరుతో డ్రామాలు

### మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్,అక్టోబర్18 :కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలను మభ్యపెట్టాలని చూశారని.. కానీ బీసీలు వాస్తవాలను తెలుసుకున్నారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చెప్పారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో వారిని మోసం చేయడం దారుణమని పేర్కొన్నారు. చెల్లని జీవోలను, ఆర్డినెన్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ బంద్ కొనసాగుతోందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ బంద్‌కు మద్దతు తెలుపుతూ బస్ భవన్‌కు బయలుదేరే ముందు తెలంగాణ భవన్ వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పెద్ద డ్రామా ఆడుతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. హైకోర్టు ఇచ్చిన స్టేతో బీసీలపై కాంగ్రెస్ పార్టీ వైఖరి బట్టబయలైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసిందని ఆరోపించారు. కేవలం కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన మోసపూరిత విధానాలతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో సమస్యలు పరిష్కరించే నాథుడే కరువయ్యాడని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్నాయని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ బూటకం అని ఫైర్ అయ్యారు. మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. 'బీసీ బంద్‌లో కాంగ్రెస్, బీజేపీ పాల్గొంటున్నాయి. మొక్కుబడిగా బీసీ బంద్‌లో కాంగ్రెస్, బీజేపీ భాగస్వామ్యం కావొద్దు. బీసీలకు రాజ్యాంగ సవరణ ద్వారానే 42 శాతం రిజర్వేషన్లు వస్తాయి. బీసీ రిజర్వేషన్లు తగ్గిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి. బీసీలకు ఒక్క శాతం రిజర్వేషన్ తగ్గవద్దు' అని హెచ్చరించారు.




## ఎపి ఉద్యోగులకు శుభవార్త

### పెండింగ్‌లో ఒక డిఎ ఇవ్వడానికి అంగీకారం

### ఉద్యోగాల సంఘాల నేతలతో భేటీలో చంద్రబాబు

### గత ప్రభుత్వం అన్నీ పెండింగ్‌లో పెట్టిందని విమర్శ

అమరావతి,అక్టోబర్ 18 : రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఉద్యోగ సంఘాల నేతలు, మంత్రులతో ఉండవల్లిలోని నివాసంలో సీఎం సమావేశమయ్యారు. అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. ఉద్యోగులకు ఒక డీఏ ఇవ్వాలని నిర్ణయించాం. నవంబరు ఒకటిన వారి ఖతాల్లో జమ చేస్తాం. ప్రభుత్వంపై ప్రతి నెలా రూ.160 కోట్ల అదనపు భారం పడుతుంది. పోలీసులకు ఈఎల్.. ఒక ఇన్‌స్టాల్ మెంట్ ఇస్తాం. 60 రోజుల్లోపు ఉద్యోగుల మెడిక్లెయిమ్ సిస్టమ్ స్ట్రీమ్‌లైన్ చేస్తాం. ఆర్టీసీ ఉద్యోగులకు ఒక ప్రమోషన్ పెండింగ్‌లో ఉంది.. అది కూడా క్లియర్ చేస్తాం అని సీఎం తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రధాన భాగస్వామ్యులు అని, అందుకే వారి సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించే ప్రయత్నంచేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత అనేక స్ట్రక్చరల్ చేంజెస్ వచ్చాయి.. కొన్నింటిని సరిదిద్దే సమయంలో ప్రభుత్వం మారడంతో సమస్యలు ఎక్కడివి అక్కడే ఉండిపోయాయి.. మొత్తం 7 వేల కోట్ల రూపాయల డిఎ పెండింగ్ లో ఉంది.. సరెండర్ లీవ్ కు రూ. 830 కోట్లు బకాయిలు ఉన్నాయి.. గత ప్రభుత్వ హయంలో జరిగిన విధ్వంసాన్ని సరిచేయడానికి 15 నెలలు పట్టింది.. ఉద్యోగులు ఉద్యోగ సంఘాలు రాష్ట్ర అభివ్రుద్ధి లో ప్రధాన భాగస్వాములు.. ఉద్యోగులు ఎక్కువ వచ్చారు ఆదాయం తగ్గింది.. ఉద్యోగులకు రూ. 34 వేల కోట్లు బకాయిలు ఉన్నాయి.. 4 డీఏలు పెండింగ్ ఉన్నాయి.. రూ. 7000 కోట్ల రూపాయలు డీఏ బకాయిలు వచ్చాయి.. రాష్ట్రాలు క్యాపిటల్ ఎక్సెపెండిచర్ పెంచి ఆదాయాలు పెంచుకుంటే మన వద్ద రివర్స్ అయ్యింది.. ఎక్సైజ్ లో భవిష్యత్తు ఆదాయంపైనా అప్పు తెచ్చారు అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ క్రమంలో నాలుగు పెండంగ్ డీఏలకు గాను ఒక డీఏను ఇవ్వడానికి ఒప్పుకుంది. నవంబర్ 1 నుంచి ఉద్యోగులకు ఒక డీఏ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం.. దీని కోసం ప్రతి నెలా రూ.160 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు చెప్పారు. అలాగే, మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవ్ ను 180 రోజులు ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. రిటైర్ అయ్యేలోపు ఎప్పుడైనా ఈ చైల్డ్ కేర్ లీవ్ తీసుకునే అవకాశం కల్పించారు. అయితే, మొత్తం ఉద్యోగులకు కలిసి రాష్ట్ర రెవెన్యూలో 99.50 శాతం జీతభత్యాలకు పోతోంది అన్నారు. రూ. 51,200 కోట్లు ఉద్యోగుల జీతాలకు ఖర్చు చేయాల్సి వస్తుంది.. దాపరికం ఏమీ లేదు, ఎవరినీ పట్టించుకోని పరిస్థితి లేదు.. దక్షిణాది రాష్టాల్లో ఎక్కడా ఇలాంటి పరిస్థితి లేదన్నారు. ఈ ఏడాది రూ. 51, 400 కోట్లు రాష్ట్ర ఆదాయం అయితే రూ. 51, 200 కోట్లు జీతాల రూపేణా ఇచ్చామన్నారు. మన రాష్ట్రంలో 99 శాతం రెవెన్యూ ఊఖీ కే వెళ్తుందన్నారు. రాష్ట్రాల రెవెన్యూలో కేరళ 68 శాతం, తెలంగాణ 38 శాతం, తమిళనాడు 42, కర్ణాటక 38 శాతం జీతభత్యాలకు ఇస్తోంది అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు.

## ఆగ్నేయ బంగాళాఖాతంతో ఉపరిత ఆవర్తనం

అల్పపీడనం ఏర్పడే అవకాశం ..భారీ వర్షాలకు ఛాన్స్

అమరావతి,అక్టోబర్ 18 : ఆంధ్రప్రదేశ్‌లో బుధవారం నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఆగ్నేయ బంగాళాఖాతంపై ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని, దీని ప్రభావంతో మంగళవారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించింది. తదుపరి 48 గంటల్లో పశ్చిమ–వాయువ్య దిశగా కదులుతూ దక్షిణ మధ్య బంగాళాఖాతం, పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని తెలిపింది.దీని ప్రభావంతో బుధవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం శ్రీకాకుళం, విజయనగరం, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసేప్పుడు ప్రజలు చెట్ల క్రింద నిలబడవద్దని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది.

## కుమ్రంభీమ్ జిల్లాలో పరువు హత్య

### నిండుగర్భిణిని గొడ్డలితో నరికి చంపిన మామ

కుమురం భీం ఆసిఫాబాద్,అక్టోబర్ 18 ): కుమ్రంభీమ్ జిల్లాలో పరువు హత్య కలకలం రేపింది. దహేగాం మండలంలో ఈ దారుణం చోటు చేసుకుంది. గెర్రే గ్రామంలో రాణి అనే 9 నెలల గర్భిణిని ఆమె మామ సత్యనారాయణ హత్య చేశాడు. గొడ్డలి, కత్తితో నరికి ప్రాణాలు తీశాడు. సత్యనారాయణ కుమారుడు శేఖర్ అదే గ్రామంలో ఎదురింట్లో ఉండే రాణిని ఇటీవల ప్రేమ వివాహం చేసుకున్నాడు. వేర్వేరు కులాలు కావడంతో శేఖర్ తల్లిదండ్రులు పెళ్లికి అంగీకరించలేదు. ఈ క్రమంలో కుటుంబంలో కలహాలు చెలరేగాయి. దీంతో శేఖర్, తన భార్యతో కలిసి అత్తవారింట్లోనే ఉంటున్నాడు. శనివారం అత్తమామలతోపాటు శేఖర్ అడవికి వెళ్లినట్లు తెలుసుకున్న సత్యనారాయణ.. ఎవరూ లేని సమయం చూసి.. రాణిని దారుణంగా హత్య చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎస్టీ యువతిని పెళ్లి చేసుకున్నాడన్న కక్షతో ఈ హత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనతో గ్రామం ఉలిక్కిపడింది. పోలీసులు ఘటనా సథలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

# సంపాదకీయం

## అప్పులనరకాసురుడిని వధించడమే కర్తవ్యం!

తెలుగు రాష్ట్రాలను అప్పుల నరకాసురుడు వేధిస్తున్నాడు. కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాడు. మనమంతా కలసికట్టుగా ఈ అప్పుల నరకాసరుడిని అంతమొందించాలి. వీడిని మనకు తగించిన రాజకీయ పార్టీలకు తగు విధంగా బుద్ది చెప్పాలి. లేకుంటే మనమంతా కాళరాత్రిలో కాలం గడపాల్సి ఉంటుంది. ఉమ్మడిగా ఉన్న ఎపిలో లేనంత అవినీతి అక్రమాలు, విడిపోయాక విజృంభించాయి. ఏటా దీపావళి ఆనందాలు వెల్లివిరియాల్సిన చోట..అప్పుల అమావాస్య కమ్ముకుంది. ప్రస్తుత, గత పాలకుల తీరు చూస్తే ఈ రెండు రాష్ట్రాలు అప్పుల ఊబినుంచి బయటపడే మార్గం కనిపించడం లేదు. వరాల జల్లు కురిపించడం ద్వారా ప్రజలను నట్టేట ముంచుతున్నారు. అధికారంలోకి వచ్చాక చేతికి ఎముక లేదన్నట్లుగా ఉచిత పథకాలు అమలు చేస్తున్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడులాంటి పెద్దమనిషి అడపదడపా హెచ్చిరిస్తున్నా పట్టించుకోవడం లేదు. అలాగని చేసిన అప్పులతో రాష్ట్రాలు బాగుపడ్డాయా అంటే అదీ లేదు. నెలనెలా జీతాలు ఇవ్వడం కూడా ఇప్పుడు ప్రభుత్వ ప్రతిభకు గీటురాయిగా మారింది. అప్పులు చేయడంలో వెనుకబడకూడదని పాలక పార్టీలూ భావిస్తున్నాయి. సంక్షేమ పథకాల పేరిట డబ్బు పంచి పెట్టినంత మాత్రాన ప్రజలు మళ్లీ మళ్లీ గెలిపిస్తున్నారా అంటే అదీ లేదు! ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలూ ప్రజలకు డబ్బు పంచుతున్నాయి. తాజాగా బీహార్ ఎన్నికలు కావచ్చు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కావచ్చు డబ్బు పందేరాలకు రెడీగా ఉన్నారు. ప్రజలుకూడా వచ్చిన కాడికి తీసుకోవాలన్న ధోరణిలో ఉన్నారు. అయితే డబ్బు తీసుకుంటున్న ప్రజలు మాత్రం తాము అనుకున్న వారికే ఓటు వేస్తున్నారు. ఈ డబ్బు పంపకం ఆగితే తప్ప మన ప్రజాసవామ్యం బాగుపడదు. అలాగే సంక్షేమ పథకాల పేరుతో చేస్తున్న డబ్బు పందేరాలకు కూడా ఎక్కడో ఒక చోట ఫుల్ స్టాప్ పడకపోతే తిప్పలు తప్పేలా లేవు. అలాగే పథకాలు పొందని ప్రజలు, పన్నులు చెల్లిస్తున్న వారు దీనిని నిలదీయక మానరు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో గత పన్నెండేళ్లుగా ఇదే సాగింది. భావి తరాలకు మంచి భవిష్యత్తు ఇవ్వడం ఎలా అన్నది పక్కకు పోయింది. అపపులు చేసి పండగ చేస్తున్నారు. ప్రజలు కూడా అలవాటు పడ్డారు. ఓట్ల పండగ రావాలని కోరుకుంటున్నారు. ఈ పద్దతి మారకుంటే అభివృద్ది అన్నది పక్కకు పోయి పంచడమే పాలన అనే పద్దతి పాకిపోతుంది. అలా జరగకుండా రాజకీయ పార్టీలను కట్టడి చేయడానికి ప్రజలే పూనుకోవాలి. ప్రజలే చొరవ తీసుకొని హద్దులు మీరుతున్న సంక్షేమ పథకాల అమలుపై నిరసన గళం ఎత్తాలి. అప్పులతో ప్రజలకుపంచడంతో పాటు, పాలకులు కూడా సోకులు చేసుకుంటున్నారు. ఇలా ఎంతకాలం చేసిన ప్రజలకు అమావాస్య చీకట్లు తప్పవు. పాలకలుకు నిత్యదీపావళి కూడా తప్పదు. తాజా పరిస్థితులు చూస్తుంటే ఆందోళన కలుగుతోంది. ఎంతకాలమీ అప్పుల జాతర అన్నది తెలియడం లేదు. లేని పక్షంలో రెండు తెలుగు రాష్ట్రాలు కోలుకోలేని విధంగా అప్పుల ఊబిలో కూరుకుపోతాయి!అప్పు చేయనిదే పూట గడవని పరిస్థితి ఉన్నప్పటికీ రెండు రాష్టాల్లో కొనసాగుతోంది. ప్రభుత్వాల మాటలు మాత్రం కోటలు దాటు తున్నాయి. ఏదడిగినా లేదనకుండా హామీలు ఇచ్చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలకేఈ దుస్థితి ఎందుకు వచ్చిందన్నది తెలుసుకోవాలి. ఎపి విభజన తరవాత కెసిఆర్, జగన్ చేసని నిర్వాకంతో ఇదంతా మొదలయ్యింది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు తెలంగాణ ధనిక రాష్ట్రమని కెసిఆర్ ఊరూరా ఊదరగొట్టారు. రాష్ట్రం రెవెన్యూ మిగులులో ఉందని కేసీఆర్ ప్రకటించారు. అదే సమయంలో విభజిత ఆంధప్రదేశ్ రూ.20 వేల కోట్లకు పైగా రెవెన్యూ లోటుతో ఏర్పడింది. 11 ఏళ్లు గడిచేసరికి ధనిక రాష్ట్రమైన తెలంగాణ కూడా అప్పుల కుప్పగా మారింది. అప్పు కోసం వెళితే దొంగను చూసినట్టు చూస్తున్నారని ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాస్తవాన్ని బయటపెట్టారు. తెలంగాణ పరువు తీస్తావా అని బిఆర్ఎస్ నేతలు రేవంత్‌పై కత్తులు దూస్తున్నారు. ఆంధ్రలో కూడా ఇదే దుస్థితి ఉంది. జగన్ తనను తాను ఓ యువరాజుగా భావించి భీమిలి బీచ్ వద్ద ప్యాలెస్‌లు కట్టుకున్నారు. రాష్ట్రం అప్పులు పది లక్షల కోట్లు దాటాయి. అటు ధనిక రాష్ట్రం, ఇటు రెవెన్యూ లోటుతో ఏర్పడిన రాష్ట్రం కూడా కుదేలవడానికి కారణం ఇద్దరు నేతలే అని వేరుగా చెప్పనక్కర్లేదు. పలు పతకాల పేరుతో రాష్ట్రాలను లూటీ చేయించారు. ప్రజాధనాన్ని పప్పు బెల్లాల్లా పంచిపెట్టడంతో ఇప్పుడు దివాళకు చేరుకున్నాయి. దారుణం ఏమంటే సంక్షేమ పథకాలకు కూడా అప్పులు చేయవలసి వస్తోంది. వేలకోట్లు వడ్డీలుగా చెల్లించాల్సి వస్తోంది. ప్రభుత్వ ఆస్తులను కుదువ పెట్టడమే కాకుండా, భవిష్యత్ ఆదాయాలను కూడా తాకట్టు పెట్టి అప్పులు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయడం వల్లనే తెలుగునాట దుర్భర పరిస్థితి దాపురించింది. అధికారం కోసం రాజకీయ పార్టీలు అడ్డమైన గడ్డి తింటాయనడానికి ఈ రెండు రాష్ట్రాల ఆర్థిక దుస్తితి కారణంగా చెప్పు కోవాలి. ఇప్పుడు పాలకులు దీని నుంచి బయటపడకుండా మరీ అప్పులు చేసేస్తున్నారు. సంక్షేమం పేరిట అలవికాని పథకాలను ప్రకటిస్తూ తెలుగు రాష్ట్రాలను దివాలా తీయిస్తున్నారు. దీంతో ప్రజలకు మౌలిక సదుపాయాలు కరువై అల్లాడుతున్నారు. ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని తెలిసి కూడా కొత్త పథకాల ప్రకటనలో పాలకపార్టీలు తగ్గేదేలే అన్నట్టుగా పోటీ పడుతున్నాయి. ఉచితబస్సు, ఉచిత బియ్యం, ఉచితంగా వేల రూపాయల బదిలీలు ..వంటివన్నీచేస్తున్నారు. కానీ ఒక్క రోడ్డు గుంత పూడ్చడానికి మత్రం డబ్బులు ఉండడం లేదు. ఎన్నికల్లో ప్రయోజనం పొందడమే లక్ష్యంగా సంక్షేమ పథకాలను రేసు గుర్రాల్లా వదిలారు. అభివృద్ది పనులకు అవసరమైన నిధుల కోసం ప్రస్తుత రేవంత్ హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూములను కూడా ఎడా పెడా అమ్మేస్తున్నారు. అయినా రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతూనే ఉంది. రైతు రుణ మాఫీ కోసం దాదాపు పాతిక వేల కోట్ల రూపాయలు పంచిపెట్టిన తీరువవల్ల కలిగిన ప్రయోజనం కూడా అంతంత మాత్రమే. జగన్ బాధపోయినా ఆంధ్రప్రదేశ్‌లో కూడా సంక్షేమ పథకాల జాతర ఆగడం లేదు. తెలంగాణలో ప్రారంభమైన అనేక పథకాలను ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆపసోపాలు పడుతున్నరు. 2 1ప్పుల నరకాసురుడిని మనమే కాల్చాలి. ప్రజలే ఇందుకు పూనుకోవాలి. పథకాల పేరుతో చేస్తున్న అప్పులపై ప్రశ్నించాలి. అప్పుడే మనకు నిజమైన దీపావళి అని గుర్తించాలి.

# సాంస్కృతిక వారసత్వ చిహ్నం మన దీపావళి



### దీపావళి రోజు లక్ష్మీపూజలకు ప్రత్యేకం

### ప్రమిదలలో నూనెతో దీపాలు వెలగించడం శుభకరం

తిరుమల,అక్టోబర్18 : భారతీయ సాంస్కృతిక వారసత్వ చిహ్నం మన దీపావళి. దీనికి అనేక కథనాలు మనకు కనిపిస్తాయి. ప్రధానంగా నరకాసురుడిని వధించన రోజుగా... దీపావళిని యుగయుగాలుగా జరుపుకొంటున్న పండుగ దీపావళి. భారతీయ సనాతన ధర్మం దీపారాధనకు విశిష్ట స్థానం ఇచ్చింది. దీపావళి నాడు లక్ష్మి పూజ నిర్వహించాలని విష్ణు, మార్కండేయ పురాణాలు ప్రత్యేకంగా చెప్పాయి. క్షీరసాగర మథనంలో లక్ష్మీదేవి ఆవిర్భవించిన రోజును దీపావళిగా కూడా పేర్కొంటారు. దీపావళి నాటి సాయంత్రం ఇంటి ముంగిట కల్లాపు చల్లి ముగ్గులు పెట్టాలి. తులసికోట దగ్గర అలంకారాలు చేయాలి. అష్టయిశ్వైర్యాలు అనుగ్రహించే లక్ష్మీదేవితోపాటు గణపతిని కూడా అర్చించాలి. ప్రమిదల్లో దీపాలు వెలిగించాలి. షడ్రుచులతో కూడిన వంటకాలను నివేదించాలి. ధూప, దీప నివేదనలు పూర్తయిన తరువాత... ప్రమిదలను ఇంటి ముంగిట అలంకరించాలి. తులసికోట దగ్గర, ప్రతి గుమ్మానికి ఇరువైపులా దీపాలు పెట్టాలి. అలా దీపజ్యోతులతో ప్రకాశవంతమైన ఇంటికి మహాలక్ష్మి వచ్చి కొలువై ఉంటుందంటారు. దీపదర్శనం సకల పాపాలను పోగొడుతుంది. హృదయం అనే ప్రమిదలో భక్తి అనే తైలాన్ని నింపి, విశ్వాసం అనే వత్తిని ప్రేమ అనే అగ్నితో జ్వలింపజేసేదే దీపం. కళ్ళలో కనిపించే వెలుగు దాని కాంతి, జ్ఞానం అనే జ్యోతి. దీపకాంతులు విరజిమ్మే ఇంట్లో లక్ష్మీదేవి నివసిస్తుందనీ, నిత్యం ఉభయ సంధ్యల్లో దీపాలు వెలిగే ఇంట సిరిసంపదలు, సౌభాగ్యాలు వెల్లివిరుస్తాయని శాస్త్రవచనం. దీపావళి వేడుకలు ప్రాచీన కాలం నుంచి జరుగుతున్నాయి. పురాణాల్లో, ఇతిహాసాల్లో దీని ప్రస్తావన ఉంది. శ్రీఆదిశంకరాచార్యులు షణ్మత స్థాపన చేసినప్పుడు... పంచాయతన పూజా విధానంలో స్కంధునికి ప్రతీకగా... దీపారాధన ఏర్పాటు చేశారు. ఏ శుభ కార్యాన్ని ప్రారంభించినా ముందుగా దీపారాధన చేయడం ఆచారం. దీపం అగ్నికి సంకేతం. సత్కార్యాన్ని అడ్డుకోవడానికి వచ్చిన దుష్టశక్తులను దహించేయాలన్నది దానిలోని అంతరార్థం. సృష్టి, స్థితి, లయలకు దీపంతో సంబంధం ఉంది. దీపంలో కనిపించే నీలం, తెలుపు, ఎరుపు రంగులు త్రిమూర్తులకు ప్రతీకలంటారు. అదే విధంగా, విద్య, శక్తి, ఐశ్వర్యాలను ప్రసాదించే సరస్వతి, దుర్గ, మహాలక్ష్మి ఆ దీపకాంతిలో కొలువై ఉంటారని పూర్వులు చెప్పారు. ప్రస్తుతం వివిధ ప్రాంతాల వారు తమతమ ఆనవాయితీల ప్రకారం ఈ పండుగను నిర్వహించుకుంటున్నారు. ఉత్తర, పశ్చిమ ప్రాంతాల్లో అయిదు రోజుల పాటు... ధనత్రయోదశి (లక్ష్మి పూజ), నరకచతుర్దశి (నరక సంహారం), దీపావళి (నరకాసుర సంహారానికి ఆనందం ప్రకటించడం, పితృదేవతలను స్మరిస్తూ, భూలోకానికి వచ్చిన వారు తిరిగి ఊర్ధ్వలోకాలకు వెళ్ళే మార్గం సూచిస్తున్నట్టు దివిటీలు చూపించడం) ఆశ్వయుజ మాసం చివరిలో వస్తాయి. కార్తిక మాసం ప్రారంభం రోజును... అంటే 'బలి పాడ్యమి'గా పరిగణిస్తారు. ఆ రోజున గోవర్ధన పూజలు జరుగుతాయి. విదియనాడు సోదరి ఇంట సోదరుడు విందు (భగినీ హస్తభోజనం) ఆరగించి, దీవెనలు, కానుకలు ఇస్తాడు. ఇది రక్షాబంధన్‌ను పోలి ఉంటుంది. దక్షిణ భారతదేశంలో... నరక చతుర్దశి, దీపావళిగా... రెండు రోజుల పండుగగా దీన్ని నిర్వహిస్తారు. బెంగాల్ ప్రాంతంలో కాళీ పూజలు, తమిళనాడులో ప్రత్యేకంగా పితృ పూజలు చేస్తారు. దీపావళి ముందురోజే ఇంట్లో అందరూ తైలంతో అభ్యంగన స్నానం చెయ్యాలి. తైలంలో లక్ష్మి, జలంలో గంగ సూక్ష్మరూపంలో ఉంటారని శాస్త్రాలు చెప్పాయి. అలాగే దీపావళి రోజున కూడా సూర్యోదయానికి ముందే తలస్నానం చేయాలి. ఆ రెండు రోజులూ ఉదయాన్నే ఇష్ట దైవాలను పూజించాలి. దీపాలను వెలిగించి, పూజామందిరం దగ్గర, ఇంటి ముందు, తులసికోట దగ్గర ఉంచాలి. ఇకపోతే దీపావళికి కొత్తగా వ్యాపారాల లెక్కలను ప్రారంభించడం కూడా ఆనవాయితీ. అందుకే పూజలు చేసిన మరుసటి రోజు వ్యాపారులు తమ వ్యాపారలకు సెలవు ఇస్తారు.

## రోడ్లు బాగు చేద్దామనుకుంటే రండి

### మజుందార్ షా పోస్ట్‌కు డికె సమాధానం

బెంగళూరు,అక్టోబర్18 : రాజధాని బెంగళూరు రోడ్ల పరిస్థితిపై ఇటీవల తీవ్ర చర్చ జరుగుతుంది. ఈ విషయంపై బయోకాన్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షా విమర్శలు చేయడం చర్చనీయాంశంగా మారింది. తాజాగా ఈ విషయంపై డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వ్యంగ్యంగా బదులిచ్చారు. మజుందార్ షా రోడ్లను అభివృద్ధి చేయాలనుకుంటే చేయొచ్చంటూ డీకే పేర్కొన్నారు. ఆమె వచ్చి అడిగితే.. ఆ గుంతలు పూడ్చేందుకు నిధులు కేటాయిస్తా మన్నారు. ఈ సందర్భంగా బెంగళూరు నగర అభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించిందన్నారు. గత కొంతకాలంగా బెంగళూరు రోడ్ల పరిస్థితిపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బయోకాన్ పార్క్‌కు వచ్చిన ఓ విదేశీ విజిటర్.. నగరంలోని రోడ్లు, చెత్తపై చేసిన వ్యాఖ్యలతో తాను ఇబ్బందిపడ్డానని ఆమె ఓ పోస్టులో వెల్లడించారు. ఇది కాస్త వైరల్ అయ్యింది. దీనిపై కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే స్పందించారు. బెంగళూరులో అభివృద్ధి శరవేగంగా జరుగుతోందన్నారు. మౌలిక సదుపాయాలకు అవసరమైనవన్నీ చేస్తున్నామన్నారు. ఈ విషయంపై బ్లాక్‌బక్' అనే కంపెనీ సీఈఓ రాజేశ్ యాబాజీ కూడా గతంలో ఓ పోస్టు పెట్టారు.

## సమీర్ వాంఖడే కేసులో కేంద్రానికి 20 వేల జరిమాన

న్యూఢిల్లీ: ఐఆర్ఎస్ ఆఫీసర్, మాజీ ఎన్సీబీ జోనల్ డైరెక్టర్ సమీర్ వాంఖడే(%ఝుఎవవతీ ఔఝఅఎష్ట్రవసవ%) కేసులో కేంద్రానికి 20 వేల జరిమానా విధించింది ఢిల్లీ హైకోర్టు. సమీర్ వాంఖడే ప్రమోషన్‌కు చెందిన కేసులో దాఖలు చేసిన పిటీషన్‌లో కొన్ని వాస్తవాలను దాచిపెట్టిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి హైకోర్టు ఫైన్ వేసింది. జస్టిస్ నవీన్ చావ్లా, మధు జైన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. అభ్యర్థన దాఖలు చేయడానికి ముందు కేంద్రం అన్ని అంశాలను వాస్తవికంగా చెప్పాలని ధర్మాసనం పేర్కొన్నది. షారూక్ ఖాన్ కుమారుడు ఆర్యన్ ఖాన్‌ను ఓ రేవ్ పార్టీ కేసులో అరెస్టు చేసిన సమయంలో సమీర్ వాంఖడే అందరి దృష్టిని ఆకర్షించారు. ప్రస్తుతం సమీర్ వాంఖడే ఆర్థిక శాఖకు చెందిన రెవన్యూ డిపార్టమెంట్‌లో అదనపు కమీషనర్‌గా చేస్తున్నారు. షారూక్ కుమారుడిని అరెస్టు చేసిన సమయంలో.. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరోలో ముంబై జోనల్ డైరెక్టర్‌గా చేశారు. ఒకవేళ అర్హుడైతే వాంఖడేను జాయింట్ కమీషనర్‌గా ప్రమోట్ చేయాలని కేంద్రానికి క్యాట్ ఇచ్చిన ఆదేశాలను ఢిల్లీ హైకోర్టు ఆగస్టు 29వ తేదీన తన తీర్పులో సమర్థించింది.

## శ్రీవారి దర్శనం పేరుతో భక్తులకు టోకరా

### 4లక్షలు వసూలు చేసి దుండగుడి పరార్

### మోసగాడి కోసం పోలీసుల ఆరా

తిరుమల : తిరుమల శ్రీవారి దర్శనం పేరుతో ఓ దళారీ భక్తులను మోసగించి పరారయ్యాడు. శ్రీవారి సేవా టికెట్లు ఇప్పిస్తానని తెలంగాణ భక్తుల నుంచి రూ.4 లక్షలు వసూలు చేశాడు. డబ్బులు ఆన్‌లైన్ ద్వారా వేసుకున్న అనంతరం ఫోన్ స్విచ్చాఫ్ చేశాడు. దీంతో ఓ భక్తుడు విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు తిరుమల పోలీసులు కేసు నమోదు చేశారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవారి దర్శనం కోసం పెద్దసంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. ఆ శ్రీనివాసుడిని కనులారా వీక్షించి పునీతులవుతుంటారు భక్తులు. ఏడాదిలో ఒక్కసారన్నా తిరుమలకు రావాలని తపించిపోతుంటారు. అయితే తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల పట్ల కొందరు మోసపూరితంగా వ్యవహరిస్తుంటారు. శ్రీవారి దర్శనం టికెట్లు ఇస్తామని.. దగ్గరుండి శ్రీవారి దర్శనానికి ఏర్పాట్లు చేస్తామంటూ భక్తులను నమ్మబలుకు తారు. వీరి మాయమాటలు నమ్మిన కొందరు భక్తులు త్వరగా శ్రీవారి దర్శనం అవుతుందని భావించి వారికి డబ్బులు ఇస్తుంటారు. తీరా తిరుమలకు వెళ్లాక సదరు వ్యక్తి మోహం చాటేయడంతో తాము మోసపోయి నట్లు గుర్తించి లబోదిబోమంటుంటారు. ఇప్పుడు తాజాగా ఇలాంటి ఘటనే తిరుమలలో చోటు చేసుకుంది. శ్రీవారి సేవా టికెట్ల పేరుతో మోసానికి పాల్పడ్డాడు దళారి. శ్రీవారి సేవా టిక్కెట్లు ఏర్పాటు చేస్తామని ఓ దళారీ భక్తులను మోసం చేశాడు. ఏకంగా హోంమంత్రి, టీటీడీ ఉద్యోగుల పేరు చెప్పి భక్తులను బురిడీ కొట్టించాడు దళారి అశోక్. ఇతడి మాటలు నమ్మిన భక్తులు బాగానే సమర్పించారు. గూగుల్ పే, ఫోన్ పే ద్వారా భక్తుల నుంచి దాదాపు 4 లక్షల 10వేల రూపాయలు వరకు వసూలు చేశాడు దళారీ. అయితే డబ్బులు తీసుకున్న వెంటనే ఫోన్ ఆఫ్ చేసి దళారీ పరారయ్యాడు. అయితే దళారీ చేతిలో మోసపోయమని గ్రహించిన తెలంగాణకు చెందిన బజ్రంగ్ అమన్ గోయల్.. విజిలెన్స్ వింగ్‌ను ఆశ్రయించాడు. దళారీ మోసం గురించి ఈ మెయిల్ ద్వారా టీటీడీ విజిలెన్స్ వింగ్ అధికారులకు ఫిర్యాదు చేశాడు భక్తుడు. విజిలెన్స్ వింగ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇలాంటి దళారీల పట్ల శ్రీవారి భక్తులు అప్రమత్తంగా ఉండాలని టీటీడీ అధికారులు సూచిస్తున్నారు.

## ఈవీలను రాజకీయంగా ప్రమోట్ చేస్తున్నారు..!


### పారిశ్రామికవేత్త గౌతమ్ సింఘానియా ఆసక్తికర వ్యాఖ్యలు..!

ఎలక్ట్రానిక్ వాహనాలపై రేమండ్ గ్రూప్ చైర్మన్, భారత తొలి సూపర్ కార్ క్లబ్ వ్యవస్థాపకుడు గౌతమ్ హరి సింఘానియా కీలక వ్యాఖ్యలు చేశారు. ఎలక్ట్రానిక్ వాహనాలను రాజకీయంగా ప్రమోట్ చేస్తున్నారని.. వాటిని బొమ్మల్లాగే చూడాలంటూ వ్యాఖ్యానించారు. ఓ మీడియా గ్రూప్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయనను ఈవీ వాహనాలను నడపడం ఇష్టమా? అని ప్రశ్నించగా.. ఆయన నిర్మొహమాటంగా స్పందిస్తూ.. తాను వాటి గురించి ఆలోచించని స్పష్టం చేశారు. ఈవీ కార్లను బొమ్మలతో పోల్చిన ఆయన.. తనకు నాలుగు సంవత్సరాల వయసులో తన దగ్గర బ్యాటరీ నడిచే కారు ఉండేదని.. ఇప్పుడు ఈవీల గురించి ఎందుకు గొడవ? అప్పటి నా కారు కూడా ఈవీయే అని వ్యాఖ్యనించారు. మోటార్ స్పోర్ట్స్ గురించి మాట్లాడుతూ.. భారత్‌లో ఈ క్రీడను ప్రోత్సహించడానికి పూర్తి పర్యావరణ వ్యవస్థ అవసరమన్నారు. ఇక్కడ మోటార్ స్పోర్ట్స్ సాధన చేయడం లేదన్నారు. ఇక్కడ క్రికెట్‌ను గల్లీలో ఆడుతారని.. ఇది జీవన శైలిలో భాగమన్నారు. తన కూతురు బెల్జియంలో రైడ్ చేస్తుందని.. ఎందుకంటే ఎక్కడ ఓ వ్యవస్థ ఉందని పేర్కొన్నారు. తాను యూకేలో ఉంటే ప్రతిరోజూ రేసింగ్ చేయగలనన్నారు. సూపర్ కార్లపై తనకున్న మక్కువ గురించి మాట్లాడుతూ.. అలాంటి కార్లను నిర్మించడం అంత సులభం కాదన్నారు. సూపర్ కార్లను తయారు చేసే బ్రాండ్లు చాలా తక్కువ అన్నారు. కారును డెలివరీ చేయడానికి రెండు నుంచి మూడేళ్లు పడుతుందన్నారు. తాను కారును ఉదయం 7 గంటలకు నడుపుతానని.. అప్పుడే నిజమైన ఆనందం ఉంటుందన్నారు. రక్షణ, అంతరిక్ష రంగాలపై మాట్లాడుతూ.. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కొత్త సాంకేతిక పరిజ్ఞానాలకు అవకాశాలను సృష్టించిందని పేర్కొన్నారు. ఈ దిశలో అనేక ప్రాజెక్టులపై పనిచేస్తున్నారని ఆయన తెలిపారు.

## దీపావాళి అంటేనే దీపాలు వెలగించడం

### లక్ష్మీపూజలతో పాటు .. ఇంట్లో దీపాల వెలుగు

విజయవాడ,అక్టోబర్18 : దీపావళికి ఇంట్లో దీపాలు వెలిగించడం, లక్ష్మీదేవికి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఊరంతా దీపాలు వెలగించే సమయమిది. ఇళ్లల్లో అయితే ఇక చెప్పనక్కరలేదు. అయితే దీపాలు ఎక్కడెక్కడ వెలగిస్తే మంచిదో కూడా తెలుసుకోవాలి. దీపావళి అక్టోబర్ 20న సోమవారం జరుపుకుంటున్నారు. దీపావళి రోజున లక్ష్మి దేవిని పూజించడంతో పాటు, లక్ష్మి పూజలు చేయించడం ఆనవాయితీగా వస్తోంది. అలాగే ఇంట్లో దీపాలు వెలిగించడం కూడా చాలా పవిత్రమైనదిగా పరిగణిస్తారు. ఈ రోజున దీపాలు వెలిగించడం వల్ల ఇంటి నుండి ప్రతికూల శక్తి తొలగిపోయి సానుకూల శక్తి వస్తుందని నమ్ముతారు. కాబట్టి, దీపావళి రోజున ఇంట్లో ఆయా ప్రదేశాలలో దీపాలు వెలిగించడం శుభప్రదం. దీపావళి నాడు ఇంటి ప్రాంగణంలో దీపం వెలిగించాలి. ఇది ఇంటి నుండి ప్రతికూల శక్తిని దూరంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తుందని, జీవితంలో ఆనందాన్ని తెస్తుందని నమ్ముతారు. దీపావళి నాడు ఇంటి ప్రధాన ద్వారం వద్ద దీపం వెలిగించడం ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది. మత విశ్వాసాల ప్రకారం, అలా చేయడం వల్ల ఇంట్లో సంపద, శ్రేయస్సు పెరుగుతుంది. ఇంట్లోకి సానుకూల శక్తి వస్తుంది. దీపావళి రోజున వంటగదిలో దీపం వెలిగించడం చాలా శుభప్రదంగా భావిస్తారు. వంటగదిలో దీపం వెలిగించడం ద్వారా, మీరు అన్నపూర్ణేశ్వరి ఆశీస్సులను పొందవచ్చు. దీపావళి నాడు, తులసి మొక్క దగ్గర దీపం వెలిగించాలి. తులసి మొక్క దగ్గర దీపం వెలిగించడం ద్వారా లక్ష్మీదేవి ఆశీస్సులను పొందవచ్చు. ఇది జీవితంలో ఆనందం, శాంతిని ఇస్తుందని నమ్ముతారు. తులసికోట వద్ద కార్తీక మాసంలో కూడా దీపాలు వెలిగిస్తారు. కొందరు దీపావళి నుంచి కార్తీకమాసం వరకు వెలిగిస్తూనే ఉంటారు.



ఆధ్యాత్మికం

# బీసీలతో చెలగాటమాడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

**- యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్**




**భూపాలపల్లి/కాటారం/అక్టోబర్ -18: (ది క్రైమ్ న్యూస్):** బీసీలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాట మాడుతున్నాయని బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని బీసీలకు అన్యాయం చేస్తున్నాయని యువైఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్ ఆరోపించారు. శనివారం ఆయన కాటారం మండల కేంద్రంలో మాట్లాడుతూ శనివారం జరిగిన సకల జనుల బీసీ బంద్ లో బిజెపి,కాంగ్రెస్, బిఆర్ ఎస్ పార్టీలు పాల్గొనడం తెలంగాణ రాష్ట్రంలో అందరూ శాఖాహారులే రొయ్యల ముల్లేడబాయే అనే చందంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టసభల్లో ఆమోదం తెలిపి రాష్ట్ర గవర్నర్ సంతకం కోసం పంపగా గవర్నర్ సంతకం చేయకుండా అడ్డుకున్నది బిజెపి పార్టీ అని, మళ్లీ బీసీ బందులో బిజెపి పాల్గొనడం విడ్డూరంగా ఉందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9 ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తే దానికి పార్లమెంట్లో చట్టం చేసి రాష్ట్రపతి గవర్నర్ ఆమోదం తెలపడంలో బిజెపి ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తూ బీసీ బందులో పాల్గొనడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. ఇప్పటికైనా అగ్రవర్ణ పార్టీల మోసాలను బీసీ సామాజిక వర్గం ఆలోచించి పోరాటాలు చేసి రిజర్వేషన్లను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ శ్రేణులుబొడ్డుస్మరణ్, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిజియోథెరపీ సేవలాంటిదే...

**- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**రామగిరి, అక్టోబర్ 18(ది క్రైమ్ న్యూస్):-** వైద్య చికిత్స విధానంలో ఫిజియోథెరపీ అనేది ఒక గొప్ప సేవలాంటిదేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. రామగిరి మండలం నాగేపల్లి (బేగంపేట ఎక్స్‌రోడ్)లో బాణాల అరుణ్ ఏర్పాటు చేసిన అంజనీ ఫిజియోథెరపీ సెంటర్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అందించే సేవలను అడిగి తెలుసుకుని నిర్వాహకుడిని అభినందించారు. వివిధ రోగాలను నయం చేయడానికి వైద్యుడి సేవలు ఎలా పొందుతామో అదే రీతిలో పక్షపాతం, ప్రమాదాల్లో అంగవైకల్యం పొందిన వారికి ఫిజియోథెరపీసేవలుఎంతోగానో ఉపయోగ పడుతాయన్నారు. అంగవైకల్యం ఉన్నవారికి నిత్యం తమ వంతుగా వైద్యచికిత్స సేవలు అందించి వారిని సాదారణ వ్యక్తిలా మార్చుడంతో ఫిజియోథెరపిస్ట్ ఎంతగానో కృషి చేస్తారని కొనియాడారు.

# పొలం బాట కార్యక్రమం నిర్వహించిన విద్యుత్ అధికారులు




**ముత్తారం.అక్టోబర్.18.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని హరిపురం గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శనివారం పొలం బాట కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఏఈ సంతోష్ రెడ్డి గ్రామ పరిధిలోని వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి రైతుల సమస్యలు తెలుసుకున్నారు. వ్యవసాయ బోర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్లలో ఎటువంటి అంతరాయం తలెత్తినా వెంటనే శాఖకు సమాచారం ఇవ్వాలని రైతులకు తెలిపారు. రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే విద్యుత్ బోర్లు వినియోగించే సమయంలో భద్రతా చర్యలు పాటించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేల్పూరి సంపత్‌రావు, లైన్ ఇన్‌స్పెక్టర్ పోచమల్లు, రైతులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్

**- మొత్తము 164 ఖాళీ క్వార్టర్లు - క్వార్టర్ల కొరకు 69 మంది ఉద్యోగులు దరఖాస్తు**



**రామగిరి, అక్టోబర్ 18(ది క్రైమ్ న్యూస్):-** రామగుండం-త్రీ, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు శనివారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 164 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 69 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 14 మంది ఉద్యోగులు హాజరై, 11 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఇంచార్జ్ ఎస్వోటుజిఎం బి.వి.సత్యనారాయణ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, టి.మల్లిక, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివై.పియం వి.సునీల్ ప్రసాద్, సివిల్ విభాగం అధికారి మనోజ్ కుమార్, ఎస్టేట్స్ విభాగం అధికారి మణిదీప్ రెడ్డి, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, దాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ అమలు కాకుంటే మరో తెలంగాణ ఉద్యమమే...

◆ పూలే...అంబేద్కర్‌ను అర్థం చేసుకుంటేనే రాజ్యాధికారం సాధ్యం ◆ బీసీ రిజర్వేషన్ అమలు కాకుండా కుట్రలు జరుగుతున్నయ్ ◆ రిజర్వేషన్ ఎవరు ఇస్తరో ఎవరుతీసుకుంటరో అలోచించాలే ◆ కాంగ్రెస్... బీజేపీ పార్టీల మద్దతు తెలుపడం సంతోషకరమే ◆ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్







**మంథని అక్టోబర్ 18(ది క్రైమ్ న్యూస్):-** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో బీసీ రిజర్వేషన్‌లు తీసుకువచ్చి బీసీల చేతుల్లో పెట్టాలని లేకుంటే మరో తెలంగాణ ఉద్యమంలా మారుతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలనే డిమాండ్‌తో బీసీ సంఘాల జేఏసీ పిలుపుమేరకు మంథనిలో చేపట్టిన బంద్‌లో ఆయన పాల్గొన్నారు. ముందుగా మహాత్మా జ్యోతిరావుపూలేకు నివాళులు అర్పించి ప్రధాన చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రధాన చౌరస్తాలో మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు, అనంతరం వంటావార్పు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన బంద్‌లో పాల్గొన్న వారితో కలిసి సహపంక్తి బోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు మేమెంతో మాకంత అని మహాత్మాజ్యోతీరావు పూలే సంకల్పించారని, పూలేను అర్థం చేసుకున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశానికి గొప్ప రాజ్యాంగం అందించారన్నారు. అయితే పూలే, అంబేద్కర్‌ను అర్థం చేసుకోకపోవడం మూలంగానే అనేక అనర్థాలు జరుగుతున్నాయని, వారిని అర్థం చేసుకున్న నాడే రాజ్యాధికారం సాధ్యమవుతుందన్నారు. బీసీ రిజర్వేషన్ కోసం బీసీ సంఘాల జేఏసీ పిలుపుమేరకు అన్ని రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ నాయకులు రోడ్డు మీదకు వచ్చి బంద్ మద్దతు తెలుపడం సంతోషకరమన్నారు. ఆనాడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొనకపోతే తెలంగాణ ద్రోహులుగా మిగిలిపోతామని ప్రతి ఒక్కరు ఉద్యమంలో ముందుకు వచ్చారని, అదే తరహాలో ఈనాడు బంద్‌కు సహకారిస్తున్నారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. కానీ అసలు బీసీ రిజర్వేషన్‌లు ఇచ్చే వారు ఎవరు తీసుకునే వారు ఎవరనే అయోమయం నెలకొనెలా అధికార పార్టీలు పాల్గొంటున్నాయన్నారు. బీసీ రిజర్వేషన్‌లు కేంద్రం ఇస్తుందా రాష్ట్రం ఇస్తుందా అని ఆలోచించకుండా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మద్దతుపై బీసీ సమాజం సూక్ష్మంగా ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఒకరిపై ఒకరు నెపం మోపి బీసీలు ఒక్కటి కాలేరనే ఆలోచనతో బీసీవర్గాల్లో చిచ్చు పెట్టి రిజర్వేషన్‌లు ఆపేందుకు కుట్రలు జరుగుతున్నాయనే అనుమానం వ్యక్తం చేశారు. అందరూ బాపనోళ్లు అయితే రొయ్యల మొలతాడు ఏడ పోయినట్లు అన్న చందంగా అన్ని పార్టీల నాయకులు బీసీ బంద్‌లో పాల్గొంటే అసలు రిజర్వేషన్‌లు ఎవరు అమలు చేయాలనే ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ సంఘాల ఏర్పడిన జేఏసీ ఎవరో ఒకరిపై గురి పెట్టకపోతే అయోమయపరిస్థితులకు దారి తీస్తుందని ఆయన వాపోయారు. తెలంగాణ ఉద్యమంలో ఎలాగైతే ప్రభుత్వాల మెడలు వంచి తెలంగాణ సాధించుకున్నామో అదే రీతిలో బీసీ రిజర్వేషన్‌లు సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాహుల్ గాంధీ రోడ్లపై కాకుండా పార్లమెంట్‌లో గళమెత్తాలని, అలాగే ప్రధాని మోడీ బీసీల గురించి ఆలోచన చేయాలన్నారు. వీళ్లిద్దరు కలిసి మాట్లాడుకుంటే బీసీ రిజర్వేషన్‌లు సునాయమవుతాయనే అభిప్రాయం వ్యక్తం చేశారు. బీసీ సంఘాల పిలుపుమేరకు నియోజకవర్గంలో బంద్‌కు సహకరించిన వ్యాపార సంస్థలు, అన్ని రాజకీయ పార్టీ ల నాయకులు, ప్రజలు, మేధావులకు ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# రామగుండం నియోజకవర్గంలో బంద్ విజయవంతం

◆ **బిజేపి ఇంచార్జి కందుల సంధ్యారాణి**




**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా బంద్ పిలుపునివ్వడం జరిగింది. ఈ బంద్‌కు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర స్థాయిలో సంపూర్ణ మద్దతు ప్రకటించిన నేపథ్యంలో, రామగుండం నియోజకవర్గంలో బిజెపి ఇంచార్జీ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద నుండి బంద్ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు గోదావరిఖని పరిసర ప్రాంతాల్లో వర్తక వ్యాపారులను, పౌరులను స్వయంగా కలిసి బంద్‌కు సహకరించాలని కోరారు. తమ డిమాండ్ న్యాయ సమ్మతమైనదని అవగాహన కల్పిస్తూ, అందరూ స్వచ్ఛందంగా దుకాణాలు, వ్యాపార సముదాయాలను మూసివేసి బంద్ విజయవంతం చేయడంలో భాగస్వాము లయ్యారు. బిజెపి కార్యకర్తలు బీసీలకు న్యాయం జరగాలని నినాదాలు చేస్తూ, ప్రజల్లో బీసీ రిజర్వేషన్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. "బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం అన్నారు. బీజేపీ ఎల్లప్పుడూ బీసీల హక్కుల కోసం కట్టుబడి ఉందని తెలియజేశారు. బీసీ వర్గాలు సామాజిక, ఆర్థికంగా ముందుకు సాగాలంటే రిజర్వేషన్ హక్కు అత్యవసరం అనితెలిపారు. ప్రభుత్వం వెంటనే ఈ అంశంపై సానుకూల నిర్ణయం తీసుకోవాలి" అని తెలియజేశారు.. ఈ బంద్ విజయవంతం కావడానికి రామగుండం ప్రజలు చూపిన సహకారం పట్ల కందుల సంధ్యారాణి కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం ఆపేది లేదని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కందుల సదాశివ్ తెలిపారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీసీ సంఘాల ఆద్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర వ్యాప్త బంద్ పెద్దపల్లి జిల్లాలో విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. శనివారం పెద్దపల్లిలో జరిగిన బంద్ లో ముఖ్య అతిథిగా హాజరైన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ గౌడ్, ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్, పెద్దపల్లి మండల అధ్యక్షులు సింగారపు రవికుమార్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి కొమురయ్య యాదవ్, గుర్రాల వీరేశం, జిల్లా జనరల్ సెక్రెటరీ కందుల అశోక్ పటేల్, జిల్లా సలహాదారుడు మంద భాస్కర్ యాదవ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం పెద్దపెల్లి మండల అధ్యక్షుడు నల్లవెల్లి అశోక్, మాజీ ఎంపీటీసీ రాపోలు హనుమంతరావు, కాపులపల్లి, గోపయ్యపల్లి గ్రామ అధ్యక్షులు పెండెం అంజి, నేరెళ్ల లక్ష్మణ్, తాడవేన రవి, బుర్రగడ్డ అనిల్, తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో బందు పర్యవేక్షించారు. బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన చేపట్టి నినాదాలు చేశారు.

# సంజీవ్ మరణవార్త తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది

**- గండు సంజీవ్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు - వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్ అంతిమయాత్రలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు**





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గండు సంజీవ్ అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, సంజీవ్ మరణ వార్త తీవ్ర దిగ్భ్రతిని కలిగించిందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గండు సంజీవ్ శుక్రవారం రోజున హైదరాబాద్ లోని ప్రైవేటు ఆసుపత్రి చికిత్స పొందుతూ గుండెపోటుతో మరణించటంతో శనివారం రోజున జూలపల్లి మండలం కాచపూర్ గ్రామంలోని వారి నివాసానికి వెళ్లిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావులు వారి ప్రార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తదుపరి వారి కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతి సంతాపన్ని తెలియజేశారు. అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి గండు సంజీవ్ అంతిమ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణారావు అంతిమయాత్రలో పాడేను మోసారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపనులతో నగానికి కొత్త రూపు రేఖలు

**◆ రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ ◆ అదనపు కలెక్టర్ జె అరుణశ్రీ**



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** శనివారం నగరంలో వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంఖు స్థాపన చేశారు . జనగామలో నిర్వహించిన కార్యక్రమంలో ట్రాన్స్ ఫర్ డ్యూటి నిధులు రూ 197 . 5 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులను శిలా ఫలకం ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ బొగ్గు గనుల కోసం సారవంతమైన భూములను త్యాగం చేసిన జనగామ ప్రాంతాన్ని సింగరేణి సంస్థ నిర్లక్ష్యం చేయడంతో అభివృద్ధిలో వెనుక పడి పోయిందని అన్నారు. తమ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత జనగామ గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని అన్నారు. చారిత్రక ప్రాధాన్యం కలిగిన జనగామ త్రిలింగ రాజ రాజేశ్వర స్వామి ఆలయ%శీ% శిధిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో గతంలో ఉన్న విధంగా పునర్నిర్మించి తీరతానని అన్నారు. ఈ మేరకు మంత్రి శ్రీధర్ బాబు , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో కలిసి తాను చేసిన విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి సుమారు పది కోట్ల రూపాయలు ఆలయ అభివృద్ధి కి మంజూరు చేసినప్పటికీ పురావస్తు శాఖ ద్వారా పనులు జరగవల్సిఉన్నందున కొంత జాప్యం జరుగుతున్నదని అన్నారు. ఆలయాన్ని చేరుకోవడానికి ఉన్న మూడు మార్గాలను వెడల్పు చేయడానికి గ్రామస్తులు సహకరించాలని అన్నారు. గుళ్ళ జనగామ గా పేరున్న గ్రామానికి మునుపటి ఖ్యాతి తీసుకువస్తానని అన్నారు. ఆ తరువాత ఇందిరా నగర్ లో నిర్వహించిన కార్యక్రమంలో ట్రాన్స్ ఫర్ డ్యూటి నిధులు రూ 193.75 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శిలా ఫలకం ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మురికివాడగా పేరున్న ఇందిరా నగర్ లో తాము చేపట్టిన అభివృద్ధి పనులతో సకల వసతులు సమకూరి అభివృద్ధి చెందిందని అన్నారు. ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి కొనసాగుతున్నదని అన్నారు. అనంతరం మాతంగి కాలనీలో నిర్వహించిన కార్యకతరమంలో భవానీ నగర్ , విజయ్ నగర్ తదితర ప్రాంతాల్లో ట్రాన్స్ ఫర్ డ్యూటి నిధులు రూ 181.75 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శిలా ఫలకం ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ దీపం కింద చీకటిగా ఉన్న మాతంగి కాలనీ, ఖాజిపల్లి ప్రాంతాలకు కొత్త వెలుగులు తీసుకువచ్చామని అన్నారు. తరచుగా ప్రమాదాలు జరిగే ఈ ప్రాంతంలో రోడ్డు వెడల్పు, డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుచేసి అరికట్టగలిగామని అన్నారు. రెండేళ్ల కాలంలో ఈ డివిజన్ లో నాలుగు కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. డివిజన్ ప్రజల అభ్యర్థన మేరకు మరో రెండు కోట్ల రూపాయలు మంజూరు చేయడానికి సిద్దంగా ఉన్నామని అన్నారు. మరో వారం రోజుల్లో ఈ డివిజన్ లో పాద యాత్ర చేస్తూ సమస్యల పరిష్కారానికి చర్య తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ ఎ సి) జె. అరుణ శ్రీ మాట్లాడుతూ చేపట్టిన అభివృద్ధి పనులను ఎం ఎల్ ఎ ఆదేశాల మేరకు వేగంగా, నాణ్యత తో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలు కూడా నగర పాలక సంస్థకు సహకరించి ఇంటిని శుభ్రంగా ఉంచుకున్న రీతి లోనే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎస్ ఇ గురువీర, ఇ ఇ లు రామన్, శివానంద్, తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బొంతల రాజేష్, ధాతు శ్రీనివాస్, ముస్తాఫా, బాల రాజ్ కుమార్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బీసీల రిజర్వేషన్ల సాధనకై ఖనిలో బ్యాంకుల బంద్

**- బిజెపి ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలి**

**- ఏఐటీయూసీ నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ కరీం, శనిగరపు చంద్రశేఖర్‌ల డిమాండ్**



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో బిసి లకు 42% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బిసి సంఘాలు, అఖిలపక్ష తెలంగాణ రాష్ట్ర బంద్ పిలుపులో భాగంగా గోదావరిఖని లోని బ్యాంక్ లను బంద్ చేయడం జరిగింది. వ్యాపారస్థులు స్వచ్ఛందంగా బంద్ ను పాటించి సంపూర్ణ మద్దత్తు ను తెలియచేసారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ రామగుండం నగర సమితి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ కరీం,శనిగరపు చంద్రశేఖర్ లు మాట్లాడుతూ... బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కేటాయిస్తూ జారి చేసిన జీవో నెంబర్ 9ని సుప్రీంకోర్టు, హైకోర్టులు కొట్టివేయడం ప్రజా వ్యతిరేకమని వెనుకబడిన వర్గాలను ఇంకా వెనక్కి నెట్టడమే అని వారన్నారు. ఇప్పటికైనా కేంద్రంలో బిజెపి మోడీ ని బిజెపి ఎంపీలు నిలదీసి ఒప్పించాలి లేదంటే భేషరతుగా ఎంపీలందరూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం ఆరంభం మాత్రమే తప్ప ముగింపు కాదని ప్రభుత్వం కనువిప్పు కలిగించే విధంగా ఈరోజు బందు పిలుపు సక్సెస్ కావడం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వం దిగువచ్చి రిజర్వేషన్లు అమలు చేయాలని లేదంటే మోడీ కి తగిన గుణపాఠం తప్పదని అబ్దుల్ కరీం శనిగరపు చంద్రశేఖర్ లు హెచ్చరించారు. బందులో పాల్గొన్న బ్యాంకు మేనేజర్లకు, సిబ్బందికి మరియు వ్యాపారస్తులకు అన్ని వర్గాల వారికి అభినందనలు తెలియజేశారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే మాధ్యేయం..!

- ◆ సాధించేవరకు పోరాటం ఆగదు - ఇది ఆరంభం మాత్రమే..
- ◆ ముందు ముందు ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం
- ◆ కమాన్ పూర్ మండలంలో బందు విజయవంతం
- ◆ స్వచ్ఛందంగా బందులో పాల్గొన్న వ్యాపార వాణిజ్య సంస్థలు





**రామగిరి,అక్టోబర్ 18(ది క్రైమ్ న్యూస్):-** జనాభాలో నీవెంతో.. మా వాటా అంత ఉండాలనే సంకల్పంతో. హక్కుల సాధనకై బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ ఆచరణలో అమలయ్యే వరకు ఈ పోరాటం ఆగదని.. బీసీ రిజర్వేషన్ల సాధన మాధ్యమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ అన్నారు.రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ పిలుపుమేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ తో... బీసీల రిజర్వేషన్లను అడ్డుకుంటున్న కుట్రలను నిరసిస్తూ.. శనివారం కమాన్ పూర్ మండలంలో ఈ బంద్ కార్యక్రమం సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీఆర్ఎస్, బిజెపి మండల పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో బంధు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ నేపథ్యంలో.. పెద్దపల్లి - మంథని ప్రధాన రహదారిపై కమాన్ పూర్ అడ్డరోడ్డు వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ధర్నా- రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జై బీసీ.. జై జై బీసీ.. జనాభాలో మేమెంతో.. మా వాటా అంతే.. బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటే సహించేది లేదంటూ పెద్ద ఎత్తున నినాదాలు హోరెత్తించారు. అలాగే మండల కేంద్రం కమాన్ పూర్ తో పాటు మండలంలోని జూలపల్లి, గుండారం, సిద్ధిపల్లెలతో పాటు వివిధ గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కామాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించినారు.ఈ సందర్భంగా విలేకరులతో నాయకులు మాట్లాడారు. రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తామంటూ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఎంతైనా ఉందన్నారు. బీసీలను రాజకీయపరంగా ఓటు బ్యాంకుగా మలుచుకోవడం కోసమే అధికారంలోకి రావడం కోసమే కాంగ్రెస్ పార్టీ 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తామంటూ హామీ ఇచ్చి.. అమలు చేస్తున్నట్లు కపటనాటకలాడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ వ్యవహార శైలిని బీసీ ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఎన్నికలవేళ 420 హామీలను ఇచ్చి పూర్తి స్థాయిలో అమలు చేయకుండా రెండు సంవత్సరాల కాలం గడుస్తున్న దాటవేత ధోరణితో కాలం గడుపుతుందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తూనే ఉంటామని.. తెలంగాణ ఉద్యమ తరహాలో రానున్న కాలంలో బీసీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.బీసీల 42 శాతం రిజర్వేషన్లకు అడ్డు తగిలేవారు ఎంతటి వారైనా సహించేది లేదని ఇకనైనా వారు తమ పద్ధతిని మార్చుకోవాలని లేని యెడల తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, మంథని నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తోట రాజ్ కుమార్, టిఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, బిజెపి మండల అధ్యక్షులు సతీష్ యాదవ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము, మాజీ ఎంపీపీ మల్యాల రామచంద్రన్ గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ తిరుపతి, మాజీ జెడ్పిటిసి మేకల సంపత్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, మాజీ బిజెపి మండల అధ్యక్షులు జంగపల్లి అజయ్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు మల్లారపు అరుణ్ కుమార్, గుండారం మాజీ సర్పంచ్ ఆకుల గట్టయ్య, జూలపల్లి మాజీ ఉపసర్పంచ్ పోలు దాసరి సాయికుమార్, సిద్ది పల్లె మాజీ ఉపసర్పంచ్ జాబు సతీష్, బీఆర్ఎస్ నాయకులు రాచకొండ రవి, పల్లె నారాయణ యాదవ్, పెండ్లి నారాయణ, సుధాకర్, కొయ్యడ రవి, బోయిని బాలకృష్ణ, ఎలబోయిన రామ్మూర్తి, నడిగట్టు సంపత్, పొట్ల సతీష్, కమ్మ గోని భాస్కర్, మానుక ఓదెలు, మిట్ట సందీప్, బిజెపి నాయకులు బర్ల సదయ్య, కొమ్ము శ్రీనివాస్, మోరే ప్రశాంత్, పెద్దపల్లి శ్యాంసుందర్, శ్రీనివాస్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ వళ్ళీశ్వర్‌కు అరుదైన గౌరవం

**- తెలంగాణకు దక్కిన ఖ్యాతి ఇది - డబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు రాణాప్రతాప్**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణా సీనియర్ జర్నలిస్ట్ వల్లీశ్వర్‌కు అరుదైన గౌరవం దక్కింది. అమెరికాలో జరిగిన మూడు సదస్సులో పాల్గొని, ప్రశాంగించాలని ఆహ్వానం మేరకు ఆయన భారతదేశం తరపున వాణిని విశ్వవేదికపై వినిపించారు. జర్నలిజం, గ్లోబల్ ఎన్విరాన్మెంట్ అంశాలపై ప్రపంచ ప్రతినిధులతో పాటు శనివారం ప్రసంగించారు. తెలంగాణలోని గత ప్రభుత్వాలకు వళ్ళీశ్వర్ సలహాదరుడిగా ఉన్నారు. ప్రస్తుతం వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా రాష్ట్ర సలహాదారులుగా కొనసాగుతున్నారు. ప్రపంచవేదికపై జర్నలిజం గళం వినిపించిన వళ్ళీశ్వర్‌కు అభినందనలు వెలువెత్తాయి. డబ్ల్యూజేఐ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి రాణాప్రతాప్ రజ్జుబయ్యా, రావికంటి శ్రీనివాస్, రాష్ట్ర సహా నిర్వహణ కార్యదర్శి బెజ్జంకి నరేష్ తదితరులు అభినందనలు తెలిపారు.

# పటాకుల వల్ల కలిగే కాలుష్యం నియంత్రణకు సహకరించాలి


**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలోని ప్రజలు దీపావళి పండుగ సందర్భంగా పటాకులను నిర్విరామంగా వాడకుండా, ప్రభుత్వం, తెలంగాణ పర్యావరణ నియంత్రణ మండలి సూచించిన విధంగా మాత్రమే వినియోగిస్తూ కాలుష్యం నియంత్రణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తాజా నివేదిక ప్రకారం, 2024లో పటాకులు వాడే దీపావళి రోజున, కాలుష్యం సాధారణ ప్రమాణాల కంటే అధికంగా ఉన్నాయి. దీని వల్ల ప్రజారోగ్యం పై దుష్ప్రభావాలు పడే అవకాశముందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ప్రతి ఒక్కరూ ప్రభుత్వం విధించిన పరిమిత సమయాల్లో (రాత్రి 8:00 నుంచి 10:00 వరకు) మాత్రమే పటాకులు ఉపయోగించాలని, హాస్పిటల్స్, పాఠశాలలు, ఇతర శాంతి ప్రాంతాల్లో పటాకులు వాడటం పూర్తిగా నిషేధించబడిందని అన్నారు.ప్రజలందరూ శ్రద్ధగా వ్యవహరించి, పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రకటనలో పేర్కొన్నారు.

# బీసీ వర్గాలకు అన్ని రంగాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలి

**◆ బిసి బంద్‌కి సంఘీభావంగా సింగరేణి కాలరీస్ బీసీఓబీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ వినతి పత్రం అందజేత ◆ బీసీ ఉద్యోగులతో పాటు అన్ని వర్గాల ఉద్యోగులు సంపూర్ణ మద్దతు ◆ సింగరేణి కాలరీస్ బీసీఓ బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు ఈసంపల్లి రమేష్**



**రామగిరి, అక్టోబర్ 18(ది క్రైమ్ న్యూస్):-** బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాలనే డిమాండ్‌తో అక్టోబర్ 18న జరుగనున్న తెలంగాణ రాష్ట్ర బంద్ కు సంఘీభావం తెలుపుతూ ఏఎస్వో షబిరుద్దీన్ కి సింగరేణి కాలరీస్ బీసీఓ బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు ఈసంపల్లి రమేష్ మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దశాబ్దాలుగా బీసీ వర్గాలకు తగిన రాజకీయ, సామాజిక, విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు లభించాలనే ధ్యేయంతో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ బీసీ సంఘాలు నిరంతరం పోరాటం చేస్తున్న విషయం తెలిసిందే.ఈ నిరంతర కృషి ఫలితంగా ప్రభుత్వం ఇటీవల బీసీ రిజర్వేషన్లు 42% పెంచుతూ జీవో నంబర్ 9 ను విడుదల చేసింది.అయితే, ఈ రిజర్వేషన్ పెంపును వ్యతిరేకిస్తూ కొంతమంది నాయకులు కోర్టుల్లో పిటిషన్లు వేయడం ద్వారా బీసీ వర్గాల హక్కులను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు.రాష్ట్ర జనాభాలో 60%కు పైగా ఉన్న బీసీ వర్గాలను కేవలం 5%కు తక్కువ శాతం ఉన్న వర్గాలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, సాంఘికంగా అనగ తొక్కలనే ఉద్దేశం దురదృష్టకరం,బాధాకారం.ఈ నేపథ్యంలో జరుగుతున్న ఈరాష్ట్ర బంద్ మన బీసీ వర్గాల ఆత్మ గౌరవంతో పాటు దామాషా పద్ధతిన రాజ్యాంగ పదవులు సాధించడం,భవిష్యత్తులో బీసీ రాజ్యమే ధ్యేయంగా ముందుకు కదలడం కొరకు జరుగుతోంది. అందువల్ల బీసీ ఉద్యోగులతో పాటు అన్ని వర్గాల ఉద్యోగులు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని కోరుతున్నాము. **మా ప్రధాన డిమాండ్లు:** 1.9 ప్రకారం 42% రిజర్వేషన్లకు కేంద్రం రాజ్యాంగ పరమైన ఆమోదం తెలిపాలి. 2. బీసీ వర్గాల హక్కులను అడ్డుకుంటున్న కేసులను న్యాయ పరంగా రాష్ట్ర ప్రభుత్వం భాధ్యత తీసుకొని చేధించాలి. 3. అన్ని రంగాల్లో బీసీ వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలి.ఈ నేపథ్యంలో ఆర్ జి -త్రీ, ఎస్ పిసి డిపార్ట్‌మెంట్ లో 2025 అక్టోబర్ 18న మెమోరాండ పత్రం ఏఎస్వో షబిరుద్దీన్ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ బీసీఓ బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు పొన్నం సదయ్య, కారుపాకల సుధాకర్,సీనియర్ ఇన్స్పెక్టర్ పోగుల స్వామి, జమేదార్ కె.ఎం.విక్టర్, పలకపాటి రామయ్య, అగ్గి నాగరాజు, దాసు శ్రీనివాస్, కుంట రాధాకృష్ణ, కటుకూరి సురేష్, పెరుమళ్ళ ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 22న జాబ్ మేళా నిర్వహణ

**- జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలోని నిరుద్యోగ యువతి ,యువకులకు బ్రహ్మోత్సవ ఇండస్ట్రీస్ సంస్థ గర్రెపల్లి, భూపతిపూర్, సుల్తానాబాద్, పెద్దపల్లి లో ఉద్యోగాలు కల్పించుటకు అక్టోబర్ 22న బుధవారం రోజున రూమ్ నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.బ్రహ్మోస్ ఇండస్ట్రీస్ సంస్థ పెద్దపల్లి జిల్లాలో మిషన్ ఆపరేటర్ ,సూపర్వైజర్, ప్రొడక్షన్ ఇంచార్జ్ ,మిషన్ లేబర్, క్లర్క్, ఆఫీస్ స్టాఫ్, మొత్తం 14 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, మిషన్ ఆపరేటర్, సూపర్వైజర్, ప్రొడక్షన్ ఇంచార్జ్ పోస్టులకు పదవ తరగతి ,ఐటిఐ, డిప్లమా చేసినవారు, క్లర్క్ అండ్ ఆఫీస్ స్టాఫ్ పోస్టులకు డిగ్రీ, డిప్లమా ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18-35 లోపు ఉండాలని, తెలిపారు. ఆసక్తి ఉన్నవారు అక్టోబర్ 22న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్‌లతో 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9652853295, 8985336947, 8121262441 ఫోన్ నెంబర్‌లో నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ముత్తారం మండలంలో బంద్ సంపూర్ణం



**ముత్తారం.అక్టోబర్.18.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలో బిసి జెఏసి ఇచ్చిన తెలంగాణ బంద్‌కు అన్ని పార్టీలు సంపూర్ణ మద్దతు ఇచ్చాయి.శనివారం మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో విద్యా సంస్థలు,వ్యాపార కేంద్రాలను ఆయా పార్టీల నాయకులు బంద్ చేయించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ ను వెంటనే అమలు చేయాలని అన్నారు.ఈ బంద్ లో ఆయా పార్టీల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సరంపేటలో ఉచిత మెగా వైద్య శిబిరం

**- తత్వ హాస్పిటల్ మాల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు**




**మర్రిగూడ (ది క్రైమ్ న్యూస్) అక్టోబర్ 18:** మర్రిగూడ మండలంలోని సరంపేట గ్రామంలో తత్వ హాస్పిటల్ మాల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. హాస్పిటల్ చైర్మన్ డా. సుమలత మాట్లాడుతూ పేద ప్రజలకు అతి తక్కువ ఖర్చులతో వైద్యం అందించాలనేది మా లక్ష్యం అని ఎలాంటి సమస్యలకైనా వైద్యులు అందుబాటులో ఉంటారని అన్నారు. ఈ వైద్య శిబిరాన్ని విజయవంతం చేసిన సరంపేట గ్రామస్తులకు ధన్యవాదాలు తెలియజేసారు. వారి వెంట వైద్యులు డా. సుందర్, డా.నిరంక్, సిబ్బంది మెండె రమేష్, వినోద్ మోహన్ తదితరులు ఉన్నారు.

# బిసి బంద్‌కు మద్దతు తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు



**మానకొండూర్, అక్టోబర్ 18(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలో శనివారం రాష్ట్ర వ్యాప్తంగా బిసి జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన బిసి బంద్ లో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని తమ సంపూర్ణ మద్దతును తెలిపారు. బీసీలకు 42% రిజర్వేషన్లపై కాంగ్రెస్ కట్టుబడే ఉందని, రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులను 9వ షెడ్యూల్లో చేర్చి కేంద్రం వెంటనే ఆమోదం తెలపాలని నాయకులు డిమాండ్ చేశారు.కాంగ్రెస్ బిసి సెల్ జిల్లా ప్రధానకార్యదర్శి వరహాల చారి, మండల బిసి సెల్ అధ్యక్షుడు కానిగంటి మల్లికార్జున్, నాయకులు సాయిరి దేవయ్య ,రామిడి తిరుపతి ,కోండ్ర సురేష్ ,బుర్ర శ్రీధర్ ,ఎగోలపు శ్రీనివాస్ తదితరులు బిసి బంద్ కు మద్దతు తెలిపిన వారిలో ఉన్నారు.

## కాంగ్రెస్, బీజేపీలు బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకం

**- బీఎస్పీ జిల్లా అధ్యక్షులు రాజనర్సయ్య**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్, బీజేపీ పార్టీలు బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకమని బీఎస్పీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజనర్సయ్య ఆరోపించారు. పెద్దపల్లి జిల్లా బీఎస్పీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాకా కాలేల్కర్ కమిషన్ ని అడ్డుకున్నది కాంగ్రెస్ అని విమర్శించారు. కాన్షీరామ్ పోరాటం వలనే బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యాయని తెలిపారు. రిజర్వేషన్లు అమలు చేయాల్సిన బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు రాష్ట్రంలో బందుకు మద్దతు ఇవ్వడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. లోపభూయిష్టమైన జీవో నెం.9 తెచ్చి బీసీలను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ అని, బీసీ రిజర్వేషన్ల అంశంను 9వ షెడ్యూల్ లో చేర్చే అధికారం ఉన్న బీజేపీ ఎందుకు చేర్చడం లేదని నిలదీశారు. రాష్ట్రం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, మంత్రులు బీసీ రిజర్వేషన్ల అంశంను 9 వ షెడ్యూల్ లో చేర్పించాలని డిమాండ్ చేశారు. చేర్చడం చేతకాక పోతే నైతిక బాధ్యత వహించి వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జి జింక ఉదయ్, నియోజకవర్గ అధ్యక్షులు జనగామ లింగయ్య, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జనగామ మల్లేష్ , సీనియర్ నాయకులు సలిగంటి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## బందు సంపూర్ణం



**ఎండపల్లి, అక్టోబర్ 18(ది క్రైమ్ న్యూస్):** బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా బిసి సంఘాల నాయకులు బందుకు పిలుపు ఇవ్వగ శనివారం వ్యాపార సంస్థలు పూర్తి స్థాయిలో మద్దతు తెలిపారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రాలలో ప్రధాన చౌరస్తాలు బస్సు స్టాప్ లు నిర్మానుష్యంగా మారాయి. వర్తక, వాణిజ్య, వ్యాపార సముదాయాలు నిర్వాహకులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసి మద్దతు తెలిపారు. మండల కేంద్రంలోని పలు గ్రామాల నుంచి బిసి సంఘాల నాయకులు బి ఆర్ ఎస్ ,బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు ఉదయమే మండల కేంద్రానికి సమీపంలో ఉన్న రాజారాంపల్లికి చేరుకొని బందుకు సహకరించాలని వ్యాపార సంస్థలు పెట్రోల్ బ్యాంకులను, పాఠశాలను మూసి మద్దతు ఇవ్వాలని కోరారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై ఉమాసాగర్‌తో పాటు పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారాంపల్లి స్వామి వివేకానంద కూడలిలో నాయకులు మాట్లాడుతూ... 70సంవత్సరాలుగా బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయాలలో రిజర్వేషన్లు అందక వెనకబడి పోతున్నామని ఆవేదన చెందారు. ఇప్పటికైనా 42శాతం బీసీలకు రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బారాస, కాంగ్రెస్ భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు బిసి సంఘ నాయకులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే మాధ్యేయం

**- స్వచ్ఛందంగా బందులో పాల్గొన్న వ్యాపార వాణిజ్య సంస్థలు - రామగిరి మండలంలో బందు విజయవంతం**



**రామగిరి, అక్టోబర్ 18(ది క్రైమ్ న్యూస్):-** బీసీలకు 42% శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ తో బీసీల రిజర్వేషన్లను అడ్డుకుంటున్న కుట్రలను నిరసిస్తూ.. శనివారం రామగిరి మండలంలో ఈ బంద్ కార్యక్రమం సందర్భంగా రామగిరి మండలకాంగ్రెస్ పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో బంధు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రామగిరి మండలం పన్నూర్ తాజా మాజీ చిందం మహేష్ పన్నూర్ చౌరస్తా వద్ద నిర్వహించిన తెలంగాణ బీసీ బంద్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో కామారెడ్డిలో నిర్వహించిన సభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపినప్పటికీ, కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బీసీలపై మొండివైఖరి ప్రదర్శించడం విచారకరమని పేర్కొన్నారు.ఈ అన్యాయానికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు పిలుపునిచ్చిన తెలంగాణ బీసీ బంద్ను కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య, తాజా మాజీ ఎంపీటీసీ చిందం మహేష్,గాజుల భూమయ్య, రామయ్య పల్లె మాజీ యూత్ అధ్యక్షుడు దేవునూరి రాజేష్, శ్రీధర్ వీణ, బిల్లా, కృష్ణ పాల్గొన్నారు.

## ఆబాది జమ్మికుంటలో ఘనంగా గార్మి షరీఫ్ వేడుకలు



**జమ్మికుంట అక్టోబర్ 18 (ది క్రైమ్ న్యూస్):** ముస్లింల పవిత్ర మాసమైన రబ్బీ ఉల్సా అని ముస్లింలు జరుపుకునే గార్మి షరీఫ్ జెండా పండుగను జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట జామే మస్జిద్ లు శుక్రవారం నాడు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మత గురువు అబ్దుల్ మతిన్ నేమి ఖురాన్ సూక్తులు, సలాం చదివి వినిపించారు ఈ కార్యక్రమంలో యూసఫ్ పాషా అన్వర్, అబ్దుల్ మాజీద్ , ఖాదర్ ఖాన్, గౌస్ మహమ్మద్ ఖాన్, అంజద్, ఇస్మాయిల్, గౌస్ ఖాన్, అబ్దుల్లా, తాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బిడ్డలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ పార్టీ

- జీవోల పేరుతో గేమ్‌లు
- రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పనున్న బీసీ బిడ్డలు
- బంద్ ఫర్ జస్టిస్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి







**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జీవోల పేరుతో గేమ్‌లు ఆడుతూ, బీసీ బిడ్డలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ పార్టీకి త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారని, 2023 ఎన్నికల సందర్భంగా అడ్డగోలు హామీలు ఇచ్చి బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ చెప్పి 42% రిజర్వేషన్ కల్పిస్తామని వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.బీసీ సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు బంద్ ఫర్ జస్టిస్ కార్యక్రమంలో భాగంగా శనివారం పెద్దపల్లి పట్టణ బంధు కార్యక్రమంలో సుమారు 500 బైక్ లతో బట్టలను ర్యాలీ తీసి, బస్టాండ్ చౌరస్తా వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉన్నట్లయితే పార్లమెంట్లో నైన్త్ షెడ్యూల్లో చర్చి బిల్ పాస్ చేసి రిజర్వేషన్లు అమలు చేయవలసిన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఒకసారి ధర్నా, మరొకసారి జీవో, మరోసారి కోర్టు అంటూ బీసీ ప్రజలను మభ్యపెడుతుందన్నారు. బీసీ రిజర్వేషన్లు సాధించాలని ?కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉన్నట్టయితే ఢిల్లీలో ధర్నా కార్యక్రమం అనంతరం అధిష్టానాన్ని ఒప్పించి కాంగ్రెస్ మీ కూటమికి, కాంగ్రెస్కు ఉన్న ఎంపీ సీట్లతో ఎందుకు పార్లమెంట్లో చట్టాన్ని చేసే విధంగా ఒత్తిడి ఎందుకు తేలేకపోయారని ప్రశ్నించారు.అప్పుడేమో ఢిల్లీలోని ధర్నాలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన తర్వాతనే మరి బీసీ రిజర్వేషన్ సాధిస్తామని చెప్పి, మళ్ళీ హైదరాబాద్ చేరి జీవో అంటూ దాని ద్వారా బీసీ బిడ్డలకు రిజర్వేషన్ కల్పిస్తున్నామని చెప్పి తిరిగి బీసీలను మోసం చేస్తున్నారని అన్నారు. బీసీ రిజర్వేషన్లు పార్లమెంట్ లో చట్టం ద్వారా మాత్రమే సాధ్యమౌతోందన్న విషయం మీకు తెలియదా? మరి తెలిసి ఉండి కూడా ఎందుకు బీసీ ప్రజలను మోసం చేస్తా ఉన్నారు? ఈ రకమైనటువంటి మోసాలతో ఎంతకాలం మీరు పాలన సాగిస్తా ఉంటారనీ ప్రశ్నించారు. ఇటువంటి పనులకు మీరు రాబోయే రోజుల్లో ఖచ్చితంగా మీరు ప్రాయశ్చిత్తం అనుభవించాల్సిందేనని పేర్కొన్నారు. ఇవాళ బీసీ బిడ్డలను మోసం చేసి మీరందరూ కూడా పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని, అంతే తప్పితే నిజంగా మీ మనసులో మీ అంతర అంతరాల్లో మీకు ఎక్కడా కూడా బీసీలు బాగు చేయాలని ఆలోచన లేదని పేర్కొన్నారు.కేవలం మీ ఓటు కొరకు, మీ సీటు కొరకు, మీ కుర్చీల కొరకే ఆ రోజు అబద్ధం చెప్పడం జరిగిందని ?ఇప్పటికైనా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ బిడ్డలకు ఏదైతే అన్యాయం చేస్తా ఉన్నదో, అన్యాయాన్ని అరికట్టాలనీ, వారికి న్యాయం చేయాలనీ పిలుపునిచ్చారు. రాజ్యాంగబద్ధంగా వారికి సక్రమించాల్సిన టువంటి హక్కుల్ని వారికి ఇవ్వాలని, వారికి చెందాల్సిన రిజర్వేషన్స్ ఏవైతే ఉన్నాయో విద్యా ఉద్యోగాలతో పాటు రాజకీయ పదవుల్లో కూడా వారికి రిజర్వేషన్ కల్పించినట్లయితే వారికి సమాజంలో, వారి జీవితాల్లో వెలుగు వచ్చేటువంటి అవకాశం ఉంటుందన్నారు. ఇటువంటివన్నీ ఏమీ లేకుండా ఇవాళ మీరు బీసీలను. మోసం చేస్తా ఉన్నారని,అందుకే మీరు చేసిన మోసానికి ఇవాళ యావత్ బీసీ బిడ్డలందరూ బీసీ సంఘాలన్నీ కూడా కలిసి 'బంద్ ఫర్ జస్టిస్' అని చెప్పి బంద్ పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ పిలుపుతో పెద్దపల్లి నియోజకవర్గంలోని బిసి బిడ్డలతో పాటు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులన్నీ బందుకు మద్దతు ప్రకటిస్తూ ఈ బందులో పాల్గొనడం జరిగిందన్నారు. సుమారుగా 500 ల బైకులతో పట్టణంలోని వీధుల గుండా ర్యాలీ చేస్తూ, బీసీ బిడ్డలకు న్యాయం చేయాలని చెప్పి నినదిస్తూ వారికి మేలు జరగాలని చెప్పి కోరుతూ ఈ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు.ఇప్పటికైనా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి పార్లమెంట్ ద్వారా మాత్రమే సంక్రమించేటువంటి హక్కుల్ని మరియు రిజర్వేషన్స్ లను సాధించేందుకు కృషి చేయాలని హితవు పలికారు. ఎన్నికల పేరుతో మోసం చేయొద్దని ప్రభుత్వానికి సూచించారు.కేవలం కాంగ్రెస్ పార్టీ బీసీ బిడ్డలనే కాదు మహిళా తల్లుల్ని, రైతుల్ని, వృద్ధులను, వికలాంగులను అంతేకాకుండా విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామని, ఇలా సమాజంలోని అన్ని వర్గాలను, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ఎన్నికల్లో ఏవైతే మీరు వాగ్దానాలు చేసినారో ఆ వాగ్దానాలు నెరవేర్చాలని, లేనిచో ఈ ప్రజలే మీకు రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారన్నారు.ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేనప్పుడు స్వచ్ఛందంగా ఈ ప్రభుత్వం దిగిపోవాల్సినటువంటి అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజలు ఎల్లకాలం ఓపిక పట్టలేరని, ఏదో ఒక రోజు కాంగ్రెస్ ప్రభుత్వం మీద తిరగబడేటువంటి అవకాశం కూడా ఉంటుందన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఆనాడు ఎలక్షన్ కోసం ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చి ప్రజలకు మేలు చేయాలని ప్రజల పక్షాన, ముఖ్యంగా బీసీ బిడ్డల పక్షాన, పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రజలందరి పక్షాన, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, మాజీ జెడ్పిటిసిలు గంట రాములు, వంగల తిరుపతి రెడ్డి, బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కోయడ సతీష్ గౌడ్ తోపాటు పట్టణ నాయకులు సయ్యద్ మోబినోద్దీన్, లైసెట్టి బిక్షపతి, పెంచాల శ్రీధర్, ఖదీర్ ఖాన్, సయ్యద్ జావిద్, వెన్నం రవీందర్, పల్లె మధు, వైద శ్రీనివాస్, కమటం శ్రీధర్, జుబేర్, బైరం నటరాజ్, దాసరి శ్రీనివాస్, అతిక్, ముబషీర్, రేండ్ల నాగరాజు, లవన్ కుమార్, కొంతం సురేష్, జహీర్, గొట్టేముక్కుల శ్రీనివాస్, ఆదిల్, కుక్క మనోజ్ కుమార్, మండల నాయకులు మాజీ సర్పంచ్ తీగల సదయ్య, సంజీవరెడ్డి, చీకటి పోషాలు, నాయకులు సలేందర రాములు, తాడిశెట్టి శ్రీకాంత్, నూనెటి కుమార్, కోయిడ శీను, మాజీ వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య, నాయకులు సలేంద్ర రాములు, బాలసాని ఈశ్వర్ గౌడ్, ధరంపురి, పిఎసిఎస్ డైరెక్టర్ లు మెట్టు సమ్మయ్య, మేకల కుమార్, సలేంద్ర శ్రీనివాస్ , సిలార రమేష్ వంశీలతోపాటు వేణుగోపాలరావు, ఆకుల శ్రీనివాస్, అవుల సంతోష్, బాలసాని నరేష్ గౌడ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటులో బిసి బిల్లు ఆమోదం పొందేలా కంకణబద్దులు కావాలి

- బిసి జేఏసీ మండల కన్వీనర్ రావుల శ్రీనివాస్ గౌడ్



**తిమ్మాపూర్, అక్టోబర్ 18(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అల్గునూరు చౌరస్తా వద్ద బీసీలకు 42% రిజర్వేషన్ల బిల్లుపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి వ్యతిరేకంగా శనివారం రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాలు నిర్వహించిన బంద్ కు మండలంలోని కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు.ముందుగా రేణికుంట టోల్ గేట్ నుండి బైక్ ర్యాలీతో అలుగునూరు చౌరస్తాకు చేరుకుని రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.బిసి జెఏసి మండల కన్వీనర్ రావుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.... ప్రజాభిప్రాయంతో తీర్మానం చేసిన బిసి రిజర్వేషన్ బిల్లును గవర్నర్ కు పంపడం జరిగిందని గవర్నర్, రాష్ట్రపతి ఆమోదంతో పార్లమెంటులో బిల్లు ఆమోదం జరగాలని, కానీ బిసి నాయకుడినని చెప్పుకునే ప్రధాని మోడీ పార్లమెంట్లో బిల్లును ఆమోదింప చేసి బిసిలకు ఎందుకు న్యాయం చేయడంలేదంటూ ప్రశ్నించారు. బిసి నినాదంతో గెలిచిన కేంద్ర మంత్రి బండి సంజయ్ బిసి రిజర్వేషన్లపై ప్రదాని మోడిని ఒప్పించే బాధ్యత బండి సంజయ్ పై ఉందని సూచిస్తూ తెలంగాణలో బిసిలంతా ఐక్యంగా ఏర్పడి రిజర్వేషన్లపై బిసిలు వాటా పొందేలా పార్లమెంటులో బిసి బిల్లు ఆమోదం తెలిపే వరకు అఖిలపక్షాలను ఏకం చేసే విధంగా బిసి సంఘాల నాయకులు కంకణబద్దులు కావాలని కోరారు. కార్యక్రమంలో బిసి సంఘ నాయకులు మాచర్ల అంజయ్య, బండారి రమేశ్ గౌడ్, సుదగోని లక్ష్మీనారాయణ గౌడ్, పోతుగంటి శ్రీనివాస్, బండారిపెల్లి లక్ష్మణ్ గౌడ్, రావుల రమేష్, పొన్నం అనీల్ గౌడ్, బూదారపు శ్రీనివాస్, పోలు రాము తదితరులు పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్లను అడ్డుకుంటున్నది బిజెపి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రవెలి ముత్యం రావు



పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్): బీసీల రిజర్వేషన్లను బిజెపి అడ్డుకుంటున్నదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రవల్లి ముత్యంరావు పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకై సీపీఎం ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రము లో బైక్ ర్యాలీ నిర్వహించి రాజీవ్ రహదారి పై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రవల్లి ముత్యం రావు మాట్లాడుతూ. తెలంగాణ అసెంబ్లీలో అన్ని పార్టీల మద్దతుతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని తీర్మానం చేసి రాష్ట్ర గవర్నర్కు కేంద్రానికి పంపించినప్పటికీ కేంద్ర బిజెపి ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం చూపిస్తున్న పరిస్థితి ఉందని వెంటనే కేంద్ర బిజెపి ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని పార్టీలతో అఖిలపక్షం ఏర్పాటు చేసి కేంద్ర బిజెపి ప్రభుత్వంపై ఒత్తిడి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి బీసీల పైన ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న 42 శాతం రిజర్వేషన్ తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి బీసీల రావాల్సిన వాటను వాళ్లకు ఇవ్వాలని లేకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున అనేక ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని సిపిఎం నాయకులు హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు కాకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అడ్డుకుంటుందని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన బిల్లును గవర్నర్ ఆమోదం తెలపకుండా, రాష్ట్రపతికి పంపడం, రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉండటం, పార్లమెంటులో ఆమోదం తెలిపి రాజ్యాంగంలో 9వ షెడ్యూల్లో చేర్చకుండా కేంద్ర బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుందని, రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాలను కలుపుకొని కేంద్ర ప్రభుత్వంపై రిజర్వేషన్లు అమలయేటట్లు పోరాటం చేయాలని కోరారు, బిజెపి ఎమ్మెల్యేలు ఎంపీలు కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు జి, జ్యోతి కల్లేపల్లి అశోక్, సీపెల్లి రవీందర్, జిల్లాల ప్రశాంత్, మోదుంపల్లి శ్రవణ్, అది కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# వాహన భద్రతలో సరికొత్త ఆవిష్కరణ డాడిస్ రోడ్డు..

- జిల్లా రవాణా అధికారి చేతులమీదుగా డాడిస్ రోడ్ ఫ్రాంచేజ్ ప్రారంభం... జిల్లా డిటిఓ శ్రీనివాస్...

**జగిత్యాల, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా తాటిపల్లి కార్యాలయంలో డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ యం.శ్రీనివాస్ డాడీస్ రోడ్ ఫ్రాంచైజ్ ను ప్రారంభించి డాడిస్ రోడ్ క్యుఆర్ స్టిక్కర్ ను ఆవిష్కరించారు. అనంతరం డాడీస్ రోడ్ ఆప్ జగిత్యాల జిల్లా సేల్స్ మేనేజర్ లు ఆడెపు వెంకటేష్, కందుకూరి స్వామి లు వాహనాలు నడిపే వారికి డాడీస్ రోడ్ ఆప్ స్టిక్కర్ ఎలా ఉపయోగపడుతుందో వివరణ ఇచ్చారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి డాడీస్ రోడ్ స్టిక్కర్ రక్షణ కవచంలా పని చేస్తుందని తెలిపారు. వాహనాలకు "డాడీస్ రోడ్ ఆప్" క్యూఆర్ కోడ్ స్టిక్కర్ వేసుకోవడం వల్ల 8 రకాల ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. ప్రమాద సందేశం,రక్త నిధి, పార్కింగ్ సమస్య, పత్రములు భద్రపరచుట, రిమైండర్లు, లాక్ హెచ్చరిక, టోయింగ్ హెచ్చరిక లాంటి ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్న మనిషి ప్రాణాలు కాపాడటమే "డాడీస్ రోడ్ యాప్" ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో ప్రాణాపాయ స్థితి నుంచి మనల్ని మనం కాపాడుకునేందుకు డాడీస్ రోడ్ క్యూఆర్ కోడ్ స్టిక్కర్ ఎంతో ఉపయోగ పడుతుందని ఈ యాప్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవడం ద్వారా ప్రమాదం జరిగిన వెంటనే బంధువులకు సమాచారం అందజేస్తుందని తెలిపారు.ఈ యాప్ ద్వారా బ్లడ్ అవసరమైన వైద్య సేవలు ,వాహనాల రాంగ్ పార్కింగ్ చేసిన అలర్ట్ మెసేజ్ వస్తుందన్నారు. వివరాలు తెలుసుకున్న డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసం ఁ యం. శ్రీనివాస్ మాట్లాడుతూ డాడిస్ రోడ్ ఆప్ ఒక అద్భుతమని గోల్డెన్ అవర్స్ లో వాహన దారులకు రక్షణ కవచంలో ఉపయోగపడే కాపాడుతుందని ఇటువంటి



యాప్ తయారు చేసిన యాజమాన్యానికి మరియు జగిత్యాల జిల్లా డాడీస్ రోడ్ సేల్స్ మేనేజర్లు ఆడెపు వెంకటేష్, కందుకూరి స్వామి లకు సేల్స్ ఎగ్జిక్యూటివ్ లకు అభినందనలు తెలిపారు. అనుకోని ప్రమాదాల భారి నుండి మనల్ని మనం కాపాడుకునేందుకు డాడీస్ రోడ్ ఆప్ క్యూఆర్ స్టిక్కర్ ను జిల్లాలో వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరు ఉపయోగించుకోవాలని డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ యం.శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.వి.ఐ సిహెచ్ రామరావు,డాడీస్ రోడ్ ఎగ్జిక్యూటివ్స్ సామల వెంకటేష్,పర్వతం సతీష్,పర్వతం మహేందర్ తదితరులు పాల్గొన్నారు..

# పెన్షనర్ల బకాయిలు ఇప్పించేందుకు కృషి

- బకాయిలు వచ్చేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం.. మాజీ మంత్రి జీవన్ రెడ్డి
- రేవా జగిత్యాల జిల్లా అధ్యక్షులు నరేందర్ రావు, ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి..

**జగిత్యాల ( ది క్రైమ్ న్యూస్ ప్రతి నిధి):** పెన్షనర్లకు రావాల్సిన బకాయిలు ఇప్పించేందుకు ప్రభుత్వంతో మాట్లాడి నా వంతు కృషి చేస్తానని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. రేవా జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం సభ్యులు జగిత్యాలలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి నీ కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. పెన్షనర్ల సమస్యలు, ఇబ్బందులు తెలుసని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి పాటుపడుతానని జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు.2024 మార్చి నుండి ఇప్పటివరకు ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగుల, ఉపాధ్యాయుల ప్రయోజనాలు వచ్చేవరకు ఆందోళన కొనసాగిస్తామని రేవా జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఐల్నేని నరేందర్ రావు, ప్రధాన కార్యదర్శి ఎన్నం రాంరెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఐల్నేని నరేందర్ రావు,ఎన్నం రాంరెడ్డిలు మాట్లాడుతూ ఏడాదిన్నర కాలంగా ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగులకు రావలసిన జిపిఎఫ్, జిఐఎస్, లీవ్ ఎన్కాష్మెంట్, కమ్యూటేషన్, గ్రాట్యూటీ అందలేదన్నారు. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత వెంటనే రావాల్సిన బకాయిలు అందక పెన్షనర్లు నానా ఇబ్బందులు పడుతున్నారని, గతంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదన్నారు. ఈ విషయమై ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన పెడచెవినపెడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పెన్షన్ బకాయిలు రాక ఇప్పటివరకు రాష్ట్రంలో 16 మంది పెన్షనర్లు చనిపోయారని, చాలామంది అనారోగ్యంతో హాస్పిటల్లో డబ్బులు కట్టలేని



దీనావస్థలో ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే పెన్షన్లకు రావాల్సిన బకాయిలను ఏక మొత్తంగా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ విరమణ బకాయిలు వచ్చేంతవరకు పోరాటం చేయాలని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. బకాయిలు రాక పిల్లలకు పెళ్లిళ్లు చేయలేక, ఇల్లు కట్టుకోలేక, అనారోగ్యంతో బాధపడు తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మామిడాల లక్ష్మీనారాయణ, రేవా నాయకులు జున్న దుబ్బయ్య, పైడిపల్లి సత్యనారాయణ రావు, మోర గోవర్ధన్, మదన్మోహన్రావు, దొడ్డ సత్యనారాయణ, బుర్ర గంగాధర్, ఎర్రోజుల చంద్రమౌళి, చంద్రయ్య, వివేక్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఐకాస బంద్‌లో భాగంగా....

- డిపోకే పరిమితమైన ఆర్టీసీ బస్సులు, తెరువని పెట్రోల్ బంకులు, దుకాణాలు
- జగిత్యాల జిల్లాలోనూ బంద్ సంపూర్ణ మద్దతు ప్రకటించిన అన్ని పార్టీలు...

**జగిత్యాల, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లా కేంద్రంలో ఈ రోజు బీసీ సంఘాల పిలుపు మేరకు జరిగిన బంద్ విజయవంతంగా నిర్వహించబడింది. బంద్ లో వివిధ బీసీ సంఘాల నాయకులు, యువత, మహిళలు, రైతులు, కార్మికులు పాల్గొన్నారు. బీసీలు సమాజంలో పెద్ద సంఖ్యలో ఉన్నా, రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాలలో తమ సంఖ్యకు తగిన ప్రాతినిధ్యం లభించడం లేదు. అందుకే బీసీ రిజర్వేషన్ 42% కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇది సామాజిక న్యాయం కోసం, సమాన అవకాశాల కోసం కీలకమైన అడుగు అవుతుంది. బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరడం.బీసీ జనాభాకు అనుగుణంగా హక్కులు, అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేయడం. బీసీ వర్గాల ఐక్యతను చూపించడం తమ హక్కుల కోసం తమ తమ గర్జన ను వినిపించడం జరిగింది.ఈ బంద్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, బీసీల హక్కుల సాధనలో ఐక్యతతో ముందుకు సాగాలనే బీసీ వర్గాల నాయకులు కోరడం జరిగినది...



# వామ్మో.. రక్తహీనతతో బాధపడుతున్నారా..? డేంజర్ జోన్ నుంచి బయటపడాలంటే ఇలా చేయండి



ఉరుకులు పరుగుల జీవితంలో ఎన్నో అనారోగ్య సమస్యలను ఎదుర్కొవలసి వస్తోంది.. ముఖ్యంగా పేలవమైన జీవనశైలి, అనారోగ్యమైన ఆహారం.. పని ఒత్తిడి.. ఇవన్నీ రోగాల బారిన పడేలా చేస్తున్నాయి. శరీరానికి కావలసిన పోషకాలు, విటమిన్లు అందకపోతే.. ప్రమాదంలో పడినట్లే.. అందుకే.. తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలంటున్నారు వైద్య నిపుణులు.. అయితే, శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి, మీ శరీరంలో తగినంత ఐరన్ ఉండటం చాలా ముఖ్యం. ఇనుము లోపం మీ ఆరోగ్యాన్ని తీవ్రంగా పాడు చేస్తుంది. శరీరంలో విటమిన్లు పుష్కలంగా ఉండటానికి కొన్ని ఆహారాలను తీసుకోవాలి.. ఐరన్ లోపాన్ని నివారించేందుకు ఎలాంటి ఆహారం తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకోండి.. ఐరన్ లోపాన్ని నివారించేందుకు ఇవి తినండి.. దానిమ్మ: శరీరంలో విటమిన్లు, ఖనిజాలు ఉండటం చాలా ముఖ్యం. వీటి లోపం వల్ల అనేక వ్యాధులను ఎదుర్కోవాల్సి వస్తుంది. శరీరంలో ఐరన్ లోపం వల్ల అనేక రకాల సమస్యలు వస్తాయి. శరీరంలో ఐరన్ తక్కువగా ఉన్నప్పుడు, చాలా బలహీనత ఉంటుంది. ఐరన్ లోపం ఉన్నవారు ఆహారంలో దానిమ్మను చేర్చుకుంటే చాలా మంచిది.. దీనివల్ల రక్తహీనత సమస్య నుంచి బయటపడొచ్చు.. గుడ్డు: ఐరన్ లోపం ఉన్నవారు ఉదయం అల్పాహారంగా కూడా గుడ్లు తీసుకోవాలి. గుడ్లలో మంచి మొత్తంలో ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్, ఐరన్ ఉంటాయి. దీని వల్ల శరీరంలో ఐరన్ లోపం ఏర్పడదు.. గుడ్లలో విటమిన్ డి కూడా లభిస్తుంది. ఐరన్ లోపం ఉన్నవారు తప్పనిసరిగా గుడ్లు తినాలి. రెగ్యులర్ గా మీ ఆహారంలో ఒక గుడ్డును చేర్చుకోండి.. బీట్‌రూట్: రోజూ బీట్‌రూట్ తీసుకోవడం వల్ల మీ శరీరంలోని రక్తహీనత తొలగిపోతుంది. ఇనుము లోపం నయమైతే, అనేక వ్యాధులు కూడా నయమవుతాయి. రోజూ బీట్‌రూట్ జ్యూస్ తాగితే శరీరంలో ఐరన్ లోపాన్ని నివారించవచ్చు.. బీట్‌రూట్ తినడం వల్ల హిమోగ్లోబిన్ పెరుగుతుంది. ఇది మీ కడుపులో మంచి బ్యాక్టీరియాను పెంచడంలో కూడా చాలా సహాయపడుతుంది. పాలకూర: పాలకూరలో కూడా ఐరన్ పుష్కలంగా ఉంటుంది. దీన్ని ప్రతిరోజూ మీ ఆహారంలో చేర్చుకోవడం చాలా మంచిది. పాలకూరలో కాల్షియం, సోడియం, ఖనిజ లవణాలు, క్లోరిన్, ఫాస్పరస్, అనేక ఇతర ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. ఇవి మీ శరీరాన్ని ఇనుము లోపం నుంచి దూరంగా ఉంచుతాయి. ఇంకా ఒత్తిడిని తగ్గించడం ద్వారా మీ శరీరాన్ని రిలాక్స్ చేయడంలో కూడా ఇవి సహాయపడతాయి. పండ్లు కూరగాయలు: తాజా పండ్లు, కూరగాయలు మీ శరీరానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. అనేక వ్యాధుల నుండి మిమ్మల్ని దూరంగా ఉంచడంలో సహాయపడతాయి. తాజా, పండ్లు కూరగాయల్లో ఐరన్ ఎక్కువ పరిమాణంలో ఉంటుంది. కావున వీటిని ప్రతిరోజూ తింటే ఈ సమస్య నుంచి బయటపడొచ్చు..

## గుడ్లలో కంటే ఎక్కువ ప్రోటీన్ కావాలా..? అయితే ఈ పప్పులను తినండి.. ఇక నో టెన్షన్..



శరీరాన్ని ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉంచుకోవడానికి విటమిన్లు, మినరల్స్‌తో పాటు ప్రొటీన్లు కూడా చాలా అవసరం. శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి ప్రోటీన్ సహాయపడుతుంది. అయితే, శరీర అభివృద్ధి నుంచి రోగనిరోధక శక్తిని పెంచడానికి ప్రోటీన్ తోపాటు విటమిన్లు చాలా సహాయపడతాయి. ప్రోటీన్ మూలాలలో ఒకటి గుడ్లు.. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ రోజుకు కనీసం 1 గుడ్డు తినాలని వైద్యులు సూచిస్తున్నారు. అయితే, తృణధాన్యాల్లో (పప్పులు) గుడ్లు కంటే ఎక్కువ ప్రొటీన్లు ఉంటాయి. అయితే, చాలామంది గుడ్లు తినరు లేదా మాంసాహారం తీసుకోరు.. అలాంటి వారికి ప్రొటిన్ లోపం ఉంటుంది.. అలాంటి వారు శరీరంలో ప్రోటీన్ స్థాయిలను నిర్వహించడానికి వారు పప్పులను తినవచ్చు. కొన్ని పప్పుల్లో గుడ్లు కంటే ఎక్కువ ప్రొటీన్లు ఉంటాయని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. పప్పులలో ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. దీనిని అన్నం లేదా రొట్టెలతో తినవచ్చు. పప్పు చాలా మందికి సులభంగా జీర్ణం కాదు. అలాంటప్పుడు పప్పు చారు తినడం వల్ల శరీరానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి. పప్పు ఆరోగ్యానికి చాలా మంచిది. కందిపప్పు, మసూర్ పప్పు, పెసర పప్పులో గుడ్ల కంటే ఎక్కువ ప్రొటీన్లు ఉంటాయని చెబుతున్నారు. కాబట్టి తల్లులు, అమ్మమ్మలు ఉపవాసం ఉన్నప్పుడు, శనగపప్పు ఉడకబెట్టి తింటారు. తద్వారా శరీరంలో ప్రోటీన్ లోపం ఉండదు. ముఖ్యంగా పెసర పప్పు కూడా బరువు తగ్గడంలో సహాయపడుతుంది. అంతే కాకుండా గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. కాబట్టి డైట్‌లో ఉన్నవారు కూడా పెసరపప్పు తింటే ప్రొటీన్ లెవెల్స్ అదుపులో ఉంటాయి జిమ్, యోగా లేదా ఇతర శారీరక శ్రమలలో పాల్గొనే వారికి పెసరపప్పు, కందిపప్పు, శనగల మొలకలు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. ఎందుకంటే ఇందులో అధిక ప్రొటీన్‌తో పాటు క్యాల్షియం, ఐరన్ తగినంత మొత్తంలో ఉంటాయి. ఇంకా వీటిని కూరగా లేదా.. ఉడకబెట్టుకుని కూడా తినవచ్చు.. అందుకే డైలీ ఒక కప్పు పప్పును తింటే శరీరానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

## రొమాన్స్ పండు.. ఉదయాన్నే పరగడుపున తింటే ఆ సమస్యలకు చెక్ పెట్టినట్లే.. ట్రై చేయండి..




ప్రస్తుత కాలంలో ఎన్నో సమస్యలు వెంటాడుతున్నాయి. కావున ఆరోగ్యంపై దృష్టిసారించడం మంచిది.. అందుకే ఆరోగ్యానికి మేలు చేసే పండ్లను తినాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అలాంటి పండ్లలో కర్బూజ ఒకటి.. దీనిలోని పోషకాలు శరీరాన్ని ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. కర్బూజ పండులో నీటిశాతం ఎక్కువ.. కావున దీన్ని తినడం ద్వారా హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. అయితే, ప్రతి రోజూ ఉదయాన్నే కర్బూజ తినడం వల్ల చాలా వ్యాధులకు చెక్ పెట్టవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు.. ముఖ్యంగా వేసవి కాలంలో కర్బూజను తినడం వల్ల అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది. శరీరంలో నీటి కొరతను, పోషకాల కొరతను నివారించాలంటే దీనిని తప్పనిసరిగా తినాలి.. ముఖ్యంగా పరగడుపున (ఖాళీ కడుపుతో) తింటే చాలా మేలు జరుగుతుంది. కర్బూజ ప్రయోజనాలేంటో తెలుసుకోండి.. కర్బూజను తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకోండి.. గుండె సంబంధిత వ్యాధుల నుంచి ఉపశమనం: కర్బూజను రోజూ తీసుకుంటే గుండె సంబంధిత వ్యాధుల నుంచి కూడా ఉపశమనం పొందవచ్చు. దీనిలో ఫోలిక్ యాసిడ్ ఉంటుంద. ఇది మీ రక్తాన్ని శుద్ధి చేయడంలో కూడా సహాయపడుతుంది. రక్త నాళాలలో రక్తం గడ్డకట్టడాన్ని నివారించడంలో ఇది మీకు చాలా సహాయపడుతుంది. దీన్ని ఉదయం ఖాళీ కడుపుతో తీసుకుంటే చాలా ప్రయోజనాలను పొందవచ్చు. కడుపు సమస్యలు దూరం: వేసవి కాలంలో ప్రజలకు కడుపు సంబంధిత సమస్యలు మొదలవుతాయి. అజీర్తి, మలబద్ధకం, కడుపులో నొప్పి, జీర్ణ సమస్యలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతుంటారు. అయితే, ఈ సీజన్‌లో ఎక్కువ నూనె, మసాలాలు తీసుకోవడం చాలా ప్రమాదకరం. కావున, అలాంటివి తగ్గించి.. తేలికపాటి వస్తువులను అంటే సులభంగా జీర్ణమయ్యే వాటిని తీసుకోవడం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కావున కర్బూజను తినడం చాలా మంచిది. కంటి సంబంధిత సమస్యలు: కర్బూజ తినడం వల్ల కంటి సంబంధిత సమస్యలు కూడా నయమవుతాయి. విటమిన్ ఎ బీటా కెరోటిన్ కర్బూజలో లభిస్తుంది. ఇది మీ కంటి చూపును మెరుగుపర్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇంకా కంటిశుక్లం ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా మీకు చాలా సహాయపడుతుంది. లైంగిక సమస్యల నుంచి ఉపశమనం: కర్బూజలోని విటమిన్ కె, ఇ కూడా పుష్కలంగా ఉంటాయి. దీని వలన ప్రత్యుత్పత్తి వ్యవస్థ బాగా పనిచేస్తుంది. దీనిని తినడం వల్ల లైంగిక సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. మూత్రపిండాల్లో రాళ్లు: కిడ్నీలో రాళ్ల సమస్యతో బాధపడుతున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది.. వాటి నుంచి బయటపడేందుకు నిత్యం పలు రకాల మందులు వాడుతుంటారు. అలాంటి వారు రోజూ పుచ్చకాయను తీసుకుంటే.. కిడ్నీల్లో రాళ్ల సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు..

## ఒక్కటి.. ఒకే ఒక్కటి.. పడుకునే ముందు అరటిపండు తింటే ఏమవుతుందో తెలుసా..? అమేజింగ్ అంతే..

అరటిపండులో ఎన్నో పోషకాలు దాగున్నాయి. ఇవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే.. ఎప్పటికీ అందుబాటులో ఉండే అరటిపండును తినాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అరటిపండులో పొటాషియం, విటమిన్ సి, విటమిన్ బి6, ఫైబర్, మాంగనీస్ వంటి అనేక ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వాటిలో కేలరీలు, కొవ్వు తక్కువగా ఉంటాయి. అందుకే.. ఆరోగ్యానికి మేలు చేసే అరటిపండును తింటే.. శరీరానికి అనేక ప్రయోజనాలను కలుగుతాయని పేర్కొంటున్నారు.. అయితే, పడుకునే ముందు అరటిపండు తినడం వల్ల నిద్ర, జీర్ణక్రియతోపాటు మొత్తం ఆరోగ్యంపై మంచి ప్రభావం చూపుతుంది. నిద్రపోయే ముందు అరటిపండును తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకోండి.. మంచి నిద్రను ప్రోత్సహిస్తుంది: అరటిపండ్లలో ట్రిప్టోఫాన్ అనే అమినో యాసిడ్ ఉంటుంది. ఇది సెరోటోనిన్‌గా.. మెలటోనిన్‌గా మారుతుంది. ఇవి నిద్రను నియంత్రించడంలో సహాయపడే న్యూరోట్రాన్స్‌మిటర్‌లు. కండరాల సడలింపు: అరటిపండ్లలో మెగ్నీషియం, పొటాషియం కూడా ఉన్నాయి. ఇవి కండరాలను సడలించే లక్షణాలకు ప్రసిద్ధి చెందిన ఖనిజాలను కలిగి ఉంటాయి. పడుకునే ముందు వాటిని తీసుకోవడం వల్ల మీ కండరాలు విశ్రాంతి తీసుకోవడానికి, మరింత ప్రశాంతమైన నిద్రను ప్రోత్సహిస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: అరటిపండ్లు మితమైన గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటాయి. అంటే అవి నెమ్మదిగా శక్తిని విడుదల చేస్తాయి. పడుకునే ముందు ఒకటి తినడం వల్ల రాత్రంతా రక్తంలో చక్కెర స్థాయిలలో వచ్చే అవాంతరాలను నివారించవచ్చు. ఆకలి బాధను నివారిస్తుంది:అరటిపండ్లు ఫైబర్ కు మంచి మూలం.పడుకునే ముందు అరటిపండు తినడం వల్ల రాత్రి సమయంలో ఆకలి బాధలను నివారిస్తుంది. నిరంతరాయంగా నిద్రపోయేలా చేస్తుంది. పోషకాలు సమృద్ధిగా ఉంటాయి.. అరటిపండ్లు విటమిన్లు సి, బి6, పొటాషియం, మాంగనీస్ వంటి అవసరమైన పోషకాలతో నిండి ఉన్నాయి.పడుకునే ముందు వాటిని తీసుకోవడం వల్ల మీ శరీరానికి ఈ పోషకాలు అందుతాయి. ఇది మొత్తం ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది.

# విశ్వేజి



## ప్రతీ దానికి టెన్షన్ పడుతున్నారా? అయితే ఈ జబ్బులు గ్యారెంటీ

టెన్షన్.. ఇప్పుడు చాలామంది జీవితాల్లో దీనిని తగ్గించడం కష్టంగా మారిపోయింది. మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్లు, విపరీతమైన పని ఒత్తిడి వెరసి టెన్షన్ అందరి జీవితాల్లోనూ భాగంగా మారింది. ఇక బాగా టెన్షన్ పడితే అనేక రోగాలు వచ్చే అవకాశం ఉంటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎంత పని ఒత్తిడి ఉన్నప్పటికీ టెన్షన్‌ను తగ్గించుకోవాలని ప్రశాంతంగా బ్రతకడం అలవాటు చేసుకోవాలని చెబుతున్నారు. టెన్షన్‌తో హైబీపీ టెన్షన్ తో చేయాల్సిన పనులు సరిగ్గా చేయకపోగా, అనవసరమైన రిస్కులు పడాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. బాగా టెన్షన్ పడితే హైబీపీ వచ్చే ప్రమాదం ఉంటుందని చెబుతున్నారు. హైబీపీ మన శరీరంలోని ధమనుల గోడల పైన ఒత్తిడిని పెంచి మనకు గుండెపోటు, మరియు మూత్రపిండాల వ్యాధులు రావడానికి కారణమవుతుందని అందుకే టెన్షన్‌ను తగ్గించుకోవాలని సూచిస్తున్నారు. టెన్షన్ తో గుండెజబ్బులు, మధుమేహం టెన్షన్ ఎక్కువగా ఉన్నవారిలో గుండె పనితీరు దెబ్బతింటుంది. ఇది గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని మరింత పెంచుతుంది. బాగా టెన్షన్ పడే వారిలో డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. విపరీతమైన ఒత్తిడి ఇన్సులిన్ ఉత్పత్తిని తగ్గించి, రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలను ఒక్కసారిగా పెంచుతుంది. దీనివల్ల మధుమేహం బారిన పడే అవకాశం ఉంది. టెన్షన్ తో జీర్ణ సమస్యలు, నిద్రలేమి టెన్షన్ జీర్ణ వ్యవస్థను దెబ్బతీస్తుంది. దీంతో అజీర్ణం, మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. విపరీతమైన టెన్షన్ తలనొప్పికి కూడా కారణమవుతుంది. టెన్షన్ కారణంగా నిద్ర స్థాయి కూడా తగ్గుతుంది. నిద్రలేమి సమస్య పెరుగుతుంది. ఫలితంగా శారీరక, మానసిక ఆరోగ్యం పైన ప్రతికూల ప్రభావం పడుతుంది. రోగ నిరోధక శక్తి పెంచుకోవాలంటే ఇవి తినండి! టెన్షన్ తో మానసిక, శారీరక సమస్యలు ఇక ఎక్కువ కాలం పాటు టెన్షన్ పడుతూ ఉండడం ఒక రకమైన ఆందోళనకు, డిప్రెషన్ కు కారణమవుతుంది. మానసిక రుగ్మతలకు కారణంగా మారుతుంది. ఎన్నో అనర్థాలు కలిగించే టెన్షన్ ను పక్కన పెట్టి ప్రశాంతంగా జీవించడం ఉత్తమం. ప్రశాంతంగా ఉన్న వారికి ఎటువంటి రోగాలు వచ్చే అవకాశం లేదు. అందుకే టెన్షన్ తగ్గించుకోవటానికి యోగా, మెడిటేషన్ వంటివి చేస్తే మంచి ఫలితం ఉంటుంది.

## అసలు మెడిటరేనియన్ డైట్‌అంటే ఏమిటి..? ఇందులో భాగంగా ఏం తినాలి..?



ఆరోగ్యంగా ఉండాలని, బరువు తగ్గాలని ప్రస్తుతం చాలా మంది అనేక రకాల డైట్‌లను పాటిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ రకాల డైట్‌లకు ప్రస్తుతం ఆదరణ పెరుగుతోంది. అయితే కొన్ని రకాల డైట్‌లు మనకు ఎంతో పురాతన కాలం నుంచే అందుబాటులో ఉన్నాయి. వాటిని పలు దేశాలకు చెందిన ప్రజలు ఎప్పటి నుంచో పాటిస్తున్నారు. అలాంటి డైట్‌లలో మెడిటరేనియన్ డైట్ కూడా ఒకటి. మెడిటరేనియన్ సముద్రానికి సమీపంలో ఉన్న ఫ్రాన్స్, గ్రీస్, ఇటలీ, స్పెయిన్ వంటి దేశాలకు చెందిన వాసులు ఈ డైట్‌ను ఎక్కువగా పాటిస్తారు. ఆయా ప్రాంతాలను మెడిటరేనియన్ ప్రాంతాలుగా పిలుస్తారు. అందుకనే ఈ డైట్‌కు ఆ పేరు వచ్చింది. ఈ డైట్ ఎంతో కాలం నుంచి ప్రాచుర్యంలో ఉంది. మెడిటరేనియన్ డైట్ ను పాటించడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అనేక పోషకాలను సైతం పొందవచ్చు. ఈ డైట్‌ను పాటిస్తే పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు.

**ఆలివ్ ఆయిల్ వాడకం..**

మెడిటరేనియన్ డైట్ లో ప్రధానంగా ఆలివ్ ఆయిల్ వాడకం అధికంగా ఉంటుంది. ఇతర నూనెలను ఇందులో ఉపయోగించరు. ఆలివ్ నూనెను వాడుతారు కాబట్టి ఈ డైట్ ఎంతో ఆరోగ్యకరమని పోషకాహార నిపుణులు, వైద్యులు చెబుతున్నారు. ఈ డైట్‌లో భాగంగా పండ్లు, కూరగాయలు, తృణ ధాన్యాలు, పాస్తా, బీన్స్ వంటి ఆహారాలను ఎక్కువగా తీసుకోవాల్సి ఉంటుంది. ఈ ఆహారాలను రోజూ తింటారు. అలాగే చేపలు, ఇతర సముద్రపు ఆహారాలు, పౌల్ట్రీ, పాల ఉత్పత్తులను రోజూ ఒక మోస్తరుగా తీసుకోవాలి. వీటిని వారానికి ఒకటి లేదా రెండు సార్లు తీసుకుంటే సరిపోతుంది. ఆలివ్ ఆయిల్‌ను కూడా రోజూ కొద్దిగా తీసుకోవాలి. ఈ డైట్‌లో భాగంగా మటన్ వంటి రెడ్‌మీట్, స్వీట్లను తీసుకోవడం పూర్తిగా తగ్గించాలి. లేదా మానేయాలి. వీటిని నెలకు ఒకసారి మాత్రమే అది కూడా కొద్దిగానే తీసుకోవాలి. ఇలా మెడిటరేనియన్ డైట్ ను పాటించాల్సి ఉంటుంది. వీటిని తీసుకోవాలి..

మెడిటరేనియన్ డైట్ లో భాగంగా రోజూ తినే ఆహారంలో 40 శాతం పిండి పదార్థాలు, 40 శాతం కొవ్వులు, 20 శాతం ప్రోటీన్లు లభించేలా చూసుకోవాలి. ఈ డైట్‌ను పాటించే వారు ఎంతో ఆరోగ్యవంతులుగా ఉంటారని గతంలో పలువురు సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. అందుకనే మెడిటరేనియన్ డైట్ కు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఆదరణ ఉంది. అయితే కీటో డైట్ ప్రాచుర్యంలోకి వచ్చినప్పటి నుంచి మెడిటరేనియన్ డైట్ ను పాటించడం తగ్గించారు. కానీ మెడిటరేనియన్ డైట్ మనకు ఎన్నో లాభాలను అందిస్తుంది. మెడిటరేనియన్ డైట్ లో భాగంగా తృణ ధాన్యాలు, బీన్స్, పప్పులు, నట్స్, సీడ్స్, కూరగాయలు, పండ్లు, ఆలివ్ ఆయిల్‌ను రోజూ తీసుకోవాల్సి ఉంటుంది. చేపలు, ఇతర సీఫుడ్, పాలు, పాల ఉత్పత్తులు, కోడిగుడ్లు, చికెన్, చీజ్, నెయ్యి, పనీర్‌ను వారంలో ఒకటి లేదా రెండు సార్లు తీసుకోవచ్చు. మటన్, బీఫ్, స్వీట్లను నెలకు ఒకసారి మాత్రమే తినాలి. మెడిటరేనియన్ డైట్ వల్ల లాభాలు..

మెడిటరేనియన్ డైట్‌ను పాటించడం వల్ల అనేక ఆరోగ్యకరమైన ప్రయోజనాలను పొందవచ్చు. ఈ డైట్‌ను పాటిస్తుంటే శరీర శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. యాక్టివ్‌గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. నీరసం, అలసట తగ్గుతాయి. శారీరక శ్రమ, వ్యాయామం చేసేవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఈ డైట్‌ను పాటిస్తే వృద్ధాప్యంలో అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని తేల్చారు. మెడిటరేనియన్ డైట్ ను పాటించే వారి ఆయుర్దాయం సహజంగానే ఇతర దేశాల వారితో పోలిస్తే కాస్త ఎక్కువగా ఉంటుంది. అందుకనే ఆయా దేశాలకు చెందిన వారు ఎక్కువ కాలం పాటు జీవిస్తారని సైంటిస్టులు చెబుతున్నారు. ఈ డైట్‌ను పాటిస్తుంటే బరువు తగ్గుతారు. కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్‌ను అదుపు చేయవచ్చు. ఇలా మెడిటరేనియన్ డైట్ వల్ల ఎన్నో లాభాలను పొందవచ్చు.

## తీపి తిన్నా నో టెన్షన్..ఈ 7 డ్రై ఫ్రూట్స్ తింటే షుగర్ పెరగదు!

ప్రస్తుతం భారతదేశంలో చాలామందిని వేధిస్తున్న అతిపెద్ద సమస్య డయాబెటిస్. దీనిని షుగర్ వ్యాధి అని, మధుమేహం అని కూడా అంటారు. ప్రస్తుతం మనదేశంలో దాదాపు 9 కోట్లమంది షుగర్ పేషెంట్లు ఉన్నారు. అందుకే మనదేశాన్ని వరల్డ్ డయాబెటిస్ క్యాపిటల్ అని కూడా పిలుస్తుంటారు. అయితే మీరు కూడా డయాబెటిస్ లేదా ప్రీ-డయాబెటిస్‌తో బాధపడుతున్నారా? రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడం మీకు పెద్ద సవాలుగా ఉందా? తీపి పదార్థాలు అంటేనే భయపడుతున్నారా? అయితే మీకో గుడ్ న్యూస్. కొన్ని డ్రై ఫ్రూట్స్ రక్తంలో షుగర్ లెవల్స్ ని స్థిరీకరించడంలో సహాయపడతాయి. చాలా డ్రై ఫ్రూట్స్‌లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. వీటిని తిన్న తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా, స్థిరంగా పెరుగుతాయి. సరైన మోతాదులో తీసుకుంటే, ఆరోగ్యకరమైన ఆహారంతో కలిపి తింటే ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను మెరుగుపరచడంలో సహాయపడతాయి. అమెరికన్ డయాబెటిస్ అసోసియేషన్ తెలిపిన ప్రకారం.. గింజలు, విత్తనాలు వంటి ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాలను మీ డైట్ లో చేర్చుకోవడం వల్ల గ్లైసెమిక్ నియంత్రణలో గణనీయమైన మెరుగుదల ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా అదుపులో ఉంచడానికి సహాయపడే ఆ అద్భుతమైన డ్రై ఫ్రూట్స్ ఏవో ఇక్కడ చూడండి. రక్తంలో షుగర్ లెవల్స్ ని తగ్గించే డ్రై ఫ్రూట్స్ పిస్తా వాస్తవానికి పిస్తాపప్పులను రెగ్యులర్ గా తినడం వల్ల రక్తంలో షుగర్ లెవల్స్ తగ్గుతాయని అనేక పరిశోధనల్లో తేలింది. సమతుల్య ఆహారంలో పిస్తాపప్పులను చేర్చుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ తగ్గుతుందని, ఇన్సులిన్ స్థాయిలు మెరుగుపడతాయని ఓ అధ్యయనంలో తేలింది. వాల్ నట్స్ ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండే వాల్ నట్స్.. ఇన్సులిన్ నిరోధకతకు ప్రధాన కారణమైన వాపును తగ్గిస్తాయి. వీటి కూడా



తక్కువగా ఉంటుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలోనూ ఇవి ముందుంటాయి, ఇది షుగర్ వ్యాధి ఉన్నవారికి చాలా ముఖ్యం. మహిళలకు గుండెపోటు వచ్చే ప్రమాదం ఏ వయస్సులో ఎక్కువ ఉంటుందో తెలుసా? ఎండుద్రాక్ష ఎండుద్రాక్షలో సహజ చక్కెరలు ఎక్కువగా ఉన్నప్పటికీ వాటిలో ఫైబర్, ఫైటోకెమికల్స్ ఉంటాయి. ఇవి గ్లూకోజ్ జీవక్రియకు సపోర్ట్ చేస్తాయి. పరిశోధనల ప్రకారం ఎండుద్రాక్షలను మితంగా తీసుకోవడం వల్ల టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారిలో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు గణనీయంగా పెరగవు. బాదం బాదంలో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ఆరోగ్యకరమైన కొవ్వులు, మెగ్నీషియం, ఫైబర్ మాత్రం పుష్కలంగా ఉంటాయి. పలు అధ్యయనాల ప్రకారం బాదంపప్పు.. భోజనం తర్వాత రక్తంలో చక్కెర పెరగకుండా అడ్డుకుంటుంది. అంతేకాకుండా బాదంని దీర్ఘకాలికంగా తీసుకుంటే ఇన్సులిన్ సెన్సిటివిటీ కూడా మెరుగుపడుతుందని అధ్యయనాల్లో తేలింది. షుగర్ వ్యాధి ఉన్నవారికి చాలా ముఖ్యం. జీడిపప్పు ఇతర గింజలతో పోలిస్తే జీడిపప్పులో కొంచెం ఎక్కువ కార్బోహైడ్రేట్లు ఉన్నప్పటికీ..వీటిలో ఉండే మెగ్నీషియం, మోనోశాచురేటెడ్ కొవ్వులు మితంగా తీసుకుంటే రక్తంలో చక్కెర నియంత్రణకు సహాయపడతాయి. కాబట్టి జీడిపప్పుని కొద్దిగానే తినాలి. ఎవరినైనా టచ్ చేస్తే 'టక్కు' మని షాక్ కొడుతుందా? అసలు రహస్యం ఇదే ఖర్జూరం సాధారణంగా ఖర్జూరాలు తీపిగా ఉంటాయి కానీ వాటి మీడియంగా ఉంటుంది. ఫైబర్ అధికంగా ఉంటుంది. ఒకసారికి 1-2 ఖర్జూరాలు వంటి చిన్న మొత్తంలో తింటే రక్తంలో చక్కెర ఒక్కసారిగా పెరగకుండా శక్తిని, పోషకాలను అందిస్తాయి. వీటిని గింజలతో కలిపి తీసుకోవడం వల్ల మరింత ప్రయోజనం ఉంటుంది. అంజీర్ ఎండిన అంజీర్ పండ్లు ఫైబర్ గొప్ప మూలం. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రక్తంలో చక్కెర నియంత్రణకు సహాయపడుతుంది. వీటిలో యాంటీఆక్సిడెంట్లు, ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచే సహజ సమ్మేళనాలు కూడా ఉంటాయి. వీటిని కూడా తక్కువగానే తినాలి. డయాబెటిస్ ఉన్నవారు రోజుకు 1-2 ముక్కలు తీసుకోవడం సురక్షితం అని నిపుణులు చెబుతున్నారు.

# మార్కెట్

## మెరిసిన బ్యాంకింగ్, చమురు షేర్లు

### వరుసగా మూడోరోజూ లాభాల్లో స్టాక్ మార్కెట్లు

### సెన్సెక్స్ 485, నిఫ్టీ 125 పాయింట్లు అప్

ముంబై : దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస లాభాల్లో కొనసాగుతున్నాయి. శుక్రవారం సూచీలు ఒడిదొడుకులకు లోనైనప్పటికీ మదుపరుల కొనుగోళ్ల మద్దతుతో నిలబడ్డాయి. ఈ క్రమంలోనే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 484.53 పాయింట్లు లేదా 0.58 శాతం ఎగబాకి 83,952.19 వద్ద ముగిసింది. జూన్ 27 నుంచి ఈ స్థాయిని సూచీ తాకడం ఇదే తొలిసారి. నిజానికి ఇంట్రా-డేలో 704.58 పాయింట్లు పుంజుకొని 84 వేల మార్కుకు ఎగువన 84,172.24 వద్దకు వెళ్లింది. అయితే అమ్మకాల ఒత్తిడితో ఎంతో సమయం ఈ ఉత్సాహం కొనసాగలేకపోయింది. అలాగే నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ సైతం 124.55 పాయింట్లు లేదా 0.49 శాతం ఎగసి 52 వారాల గరిష్ఠాన్ని తాకుతూ 25,709.85 వద్ద నిలిచింది. సెన్సెక్స్ షేర్లలో ఏషియన్ పెయింట్స్ అత్యధికంగా 4.18 శాతం పెరిగింది. మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, ఐటీసీ, హిందుస్థాన్ యునీలివర్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లూ మెప్పించాయి. రంగాలవారీగా కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఎఫ్ఎంసీజీ, ఆటో, హెల్త్‌కేర్, బ్యాంకింగ్, టెలికం, ఆర్థిక సేవలు, చమురు షేర్లు ఆకట్టుకున్నాయి. అయితే బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సూచీ 0.49 శాతం, మిడ్‌క్యాప్ సూచీ 0.43 శాతం పడిపోయాయి. ఇదిలావుంటే ఈ వారం మొత్తంగా సెన్సెక్స్ 1,451.37 పాయింట్లు లేదా 1.75 శాతం, నిఫ్టీ 424.5 పాయింట్లు లేదా 1.67 శాతం లాభపడ్డాయి.



## గృహ, వాహన రుణాలు చౌక.. అన్నిరకాల లోన్లపై తగ్గనున్న ఈఎంఐ భారం!




### మరింత దిగొచ్చిన కీలక వడ్డీరేట్లు

**రెపోరేటు పావుశాతం తగ్గి 6 శాతానికి**

**వృద్ధిరేటు అంచనా డౌన్.. ఈసారి 6.5%**

ముంబై : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వరుసగా రెండో ద్రవ్యసమీక్షలోనూ కీలక వడ్డీరేట్లను తగ్గించింది. ఈ ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను చేపట్టిన తొలి ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షలో రెపోరేటును మరో పావుశాతం (25 బేసిస్ పాయింట్లు) కోత పెట్టినట్టు బుధవారం ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ప్రకటించారు. దీంతో 6.25 శాతం నుంచి 6 శాతానికి వచ్చింది. ఇప్పటికే ఈ ఏడాది ఫిబ్రవరి ద్రవ్యసమీక్షలో దాదాపు ఐదేండ్ల తర్వాత రెపోరేటును తొలిసారి పావుశాతం (6.5 శాతం నుంచి 6.25 శాతానికి) తగ్గించిన విషయం తెలిసిందే. 2020 మే తర్వాత ఈ ఫిబ్రవరిలోనే తగ్గించారు. ఈ క్రమంలో తాజా తగ్గింపు అరశాతానికి చేర్చగా.. గృహ, వాహన, వ్యక్తిగత రుణగ్రహీతలకు మరింత లబ్ధి చేకూర్చినెట్టైంది. ఈఎంఐల భారం ఇంకొంత దిగనున్నది మరి.

**మున్ముందు మరిన్ని కోతలు**

ఆర్బీఐ తమ ద్రవ్యవిధాన వైఖరిని 'న్యూట్రల్' నుంచి 'ఎకామ్డేటివ్'కు మార్చుకున్నది. దీంతో రాబోయే ద్రవ్యసమీక్షల్లో వడ్డీరేట్లు స్థిరంగా లేదా తగ్గడమో జరుగనున్నాయి. సోమవారం నుంచి బుధవారం వరకు 3 రోజులపాటు ఆర్బీఐ గవర్నర్ మల్హోత్రా నేతృత్వంలో జరిగిన ద్రవ్యసమీక్షలో ఎంపీసీలోని మొత్తం ఆరుగురు సభ్యులూ రెపోరేటు తగ్గింపునకే ఓటేశారు. ఫలితంగా రెపోరేటుకు అనుసంధానమైన అన్ని ఈబీఎల్ఆర్ దిగిరానున్నాయి. రుణాల ఈఎంఐల భారం కూడా తగ్గనున్నదని బ్యాంకింగ్ వర్గాలు చెప్తున్నాయి. పీ2ఎం పేమెంట్స్‌కు జోష్.. పర్సన్-టు-మర్చంట్ పేమెంట్స్ (పీ2ఎం) కోసం యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ)లో లావాదేవీల పరిమితిని పెంచేందుకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ)కు ఆర్బీఐ అనుమతిచ్చింది. ప్రస్తుతం పీ2ఎంతోపాటు పర్సన్-టు-పర్సన్ (పీ2పీ) పేమెంట్స్‌కు యూపీఐ ద్వారా లక్ష రూపాయల లావాదేవీకే అనుమతి ఉన్నది. అయితే కొన్ని సందర్భాల్లో పీ2ఎం పేమెంట్స్‌ను రూ.2 లక్షలు, రూ.5 లక్షలదాకా చేసుకోవచ్చు.

**4 శాతంగా ద్రవ్యోల్బణం**

ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) ద్రవ్యోల్బణం 4 శాతానికి దిగిరావచ్చన్న ఆశాభావాన్ని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వ్యక్తం చేశారు. మునుపు దీన్ని 4.2 శాతంగా అంచనా వేసిన విషయం తెలిసిందే. దేశంలో వ్యవసాయోత్పత్తి బాగుందని, అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గుముఖం పడుతున్నాయన్న ఆయన పరిస్థితులు ఇలాగే ఉంటే అన్నింటి ధరలు కూడా తగ్గుతాయన్న విశ్వాసాన్ని కనబర్చారు. కూరగాయల ధరలు దిద్దుబాటుకు లోనవుతుండటంతో ఈ ఏడాది ఫిబ్రవరిలో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం 21 నెలల కనిష్టాన్ని తాకుతూ 3.8 శాతానికి చేరిన సంగతి విదితమే. ఫలితంగా ఆహార ద్రవ్యోల్బణం గణాంకాలు సైతం కిందకొస్తున్నాయి.

**వృద్ధి అంచనాకు కత్తెర**

దేశ జీడీపీ వృద్ధిరేటుకు ఆర్బీఐ కోత పెట్టింది. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) 6.5 శాతానికే పరిమితం కావచ్చని అంచనా వేసింది. మునుపు ఇది 6.7 శాతం గా ఉండటం విశేషం. అంతర్జాతీయ వాణిజ్యంలో నెలకొన్న ప్రతికూల పరిస్థితులు, విధానాల్లో అనిశ్చితి వల్లే ఆర్థిక వృద్ధి 0.2 శాతం మేర తగ్గవచ్చని అంచనా వేసినట్టు మల్హోత్రా తెలిపారు. వ్యవసాయ రంగం ఆశాజనకంగా కనిపిస్తున్నదని, తయారీ రంగం కోలుకుంటున్న సంకేతాలున్నాయని, సేవా రంగం స్థితిస్థాపకతను ప్రదర్శిస్తున్నదని చెప్తూనే.. టారిఫ్ వార్ దెబ్బకు భారతీయ వాణిజ్య ఎగుమతులు పడిపోవచ్చన్న ఆందోళనను వెలిబుచ్చారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే ఇబ్బందికరమేనని హెచ్చరించడం గమనార్హం. కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొత్తంగా దేశ ఆర్థిక వృద్ధిరేటు 6.5 శాతంగా ఉండొచ్చన్న మల్హోత్రా.. తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో 6.5 శాతం, రెండో త్రైమాసికం (జూలై-సెప్టెంబర్)లో 6.7 శాతం, మూడో త్రైమాసికం (అక్టోబర్-డిసెంబర్)లో 6.6 శాతం, నాల్గో త్రైమాసికం (జనవరి-మార్చి)లో 6.3 శాతంగా అంచనా వేశారు.

# స్వచ్ఛమైన గాలి..ఆరోగ్యక జీవనం

**కాలుష్యం కట్టడితో సాధ్యం**

**స్వచ్ఛాంధ్రలో కలెక్టర్ పిలుపు**



విజయవాడ,అక్టోబర్18 : స్వచ్ఛమైన గాలితో మనం ఆరోగ్యకరంగా జీవన ప్రయాణం కొనసాగించ వచ్చని.. ఆరోగ్య ఆంధ్ర దిశగా అడుగులు వేస్తూ కాలుష్య కట్టడికి సమష్టిగా కృషిచేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. క్టోబర్ నెల మూడో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా తిరువూరు మండలం, లక్ష్మీపురం గ్రామంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు.. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. మొక్కలు నాటిన అనంతరం స్థానిక రైతులకు కిలో రూ. 10కే వర్మీ కంపోస్టును అందజేశారు. ప్రాంగణంలో ఏర్పాటుచేసిన అంగన్వాడీ, వైద్య ఆరోగ్యశాఖ, పీఎం సూర్యఘర్ స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర అ 2047 సాకారానికి ముందడుగుగా ప్రతిఒక్కరూ స్వచ్ఛ భారత్, స్వచ్ఛాంధ్రకు కృషిచేయాల్సిన అవసరముందని.. ప్రజారవాణా వ్యవస్థను ఉపయోగించడం, విస్తృతంగా మొక్కలు నాటడం, సౌర విద్యుత్ వంటి పునరుత్పాదక ఇంధన వనరులను వినియోగించడం, పరిశ్రమల్లో కాలుష్యాన్ని తగ్గించే విధానాలను అనుసరించడం, పంట అవశేషాల్ని కాల్చకుండా నివారించడం వంటివి పాటించాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి నెలా మూడో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా ఈ రోజు క్లీన్ ఎయిర్ (స్వచ్ఛమైన గాలి) ఇతివృత్తంతో కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లు వివరించారు. మన దైనందిన జీవితంలో పర్యావరణహిత మార్గాలను అనుసరించడం ద్వారా మన భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అత్యంత విలువైన బహుమతిగా అందిద్దామని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ర్యావరణ పరిరక్షణకు, మానవ ఆరోగ్యానికి రెండింటికీ స్వచ్ఛమైన గాలి అత్యంత అవసరమని.. కాలుష్యాన్ని కట్టడి చేయడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసరముందన్నారు. గాలి కాలుష్యం వల్ల శ్వాసకోశ సమస్యలతో పాటు వివిధ అనారోగ్య సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. పర్యావరణానికి హాని కలిగించే టపాసులు ఉపయోగించకుండా పర్యావరణహితంగా దీపావళి పండగను ఆనందోత్సాహాలతో జరుపుకుందామని, నిత్య జీవితంలో పర్యావరణహిత విధానాలను అనుసరిద్దామని శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఄార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం అనుసంధానంతో గృహ కంపోస్టు పిట్తో పాటు ఇంకుడు గుంతల పనులను ప్రారంభించారు. పంచాయతీ కార్యాలయంపై సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు పనులను ప్రారంభించారు. ఈ-బైక్, సైకిళ్ల ర్యాలీని ప్రారంభించి పాల్గొన్నారు. గ్రీన్ అంబాసిడర్లతో పాటు తడిచెత్త, పొడిచెత్తను విడివిడిగా ఇస్తూ వ్యర్థాల నిర్వహణలో కీలక భాగస్వాములవుతున్న మహిళలను ప్రశంసా పత్రాలతో సత్కరించారు.కార్యక్రమంలో మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియ్య, ఎంపీపీ జి.భారతి, గ్రామ సర్పంచ్ జి.శ్రీనివాసరావు, తిరువూరు ఆర్డీవో కె.మాధురి, డీపీవో పి.లావణ్య కుమారి, డీఎంహెచ్వో డా. ఎం.సుహాసిని, గ్రామ పెద్దలు ఎన్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నిధుల కొరత ఉన్నా నెట్టుకు వస్తున్నాం

**స్వచ్ఛాంధ్రలో ప్రతినెలా ఒక థీమ్తో వెళుతున్నాం**

**పురపాలక శాఖ మంత్రి నారాయణ వెల్లడి**

విజయవాడ,అక్టోబర్ 18 : నగరంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..తూర్పు నియోజకవర్గంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనటం జరిగిందని.. ఈ కార్యక్రమాన్ని 2014లో సీఎం చంద్రబాబు ప్రారంభించినట్లు గుర్తుచేశారు. పీఎం మోదీ ఏ నిబంధనలు అయితే పెట్టారో అవే స్వచ్ఛాంధ్రలో ఉన్నాయని తెలిపారు. ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఉంటుందని.. ప్రతి నెల ఒక థీమ్తో ముందుకు వెళ్తున్నామన్నారు. కాలుష్య నివారణ , సోలార్, గ్రీన్ ఎనర్జీ, సూర్య ఘర్ వంటి వాటిపై అవగాహన కల్పించడం జరుగుతుందని వెల్లడించారు. సూర్య ఘర్లో ప్రతి ఒక్కరికి సబ్సిడీ ఉంటుందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలకు పూర్తి స్థాయిలో సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు. డ్రైనేజ్ వాటర్ను కాల్వలోకి మళ్ళించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. 2014, 2019 లో అనేక స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపట్టామని.. కానీ 2019, 2024 మధ్య స్వచ్ఛాంధ్రను పక్కన పెట్టారని మండిపడ్డారు. మళ్ళీ 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి స్వచ్ఛాంధ్రను పట్టాలు ఎక్కించడం జరిగిందన్నారు. మున్సిపలిటీలో లైట్స్, రోడ్డుపై దృష్టిపెట్టామని చెప్పారు. నిధుల కొరత ఉన్న మాట వాస్తవమని.. గత ప్రభుత్వం చేసిన 10 లక్షల కోట్ల అప్పులు ఉన్నందున కొంత ఇబ్బంది ఉందన్నారు. అన్నింటినీ అధిగమిస్తూ ముందుకు వెళ్తున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణతో పాటు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు పాల్గొన్నారు.

## ధనత్రయోదశి సందడి లేని బెజవాడ

**ధరలు పెరగడంతో కన్నెత్తి చూడని జనం**

విజయవాడ,అక్టోబర్ 18 : నగరంలో ధన త్రయోదశి పెద్దగా కనిపించ లేదు. బంగారం దుకాణాల దగ్గర రద్దీ కనిపించలేదు. గత ఏడాదితో పోలిస్తే 80 శాతానికి పైగా గోల్డ్ ధరలు పెరిగాయి. గత ఏడాది ధన త్రయోదశి సమయానికి 24 క్యారెట్ల బంగారం గ్రాము ధర 7200 రూపాయలు ఉండగా, ఈ ఏడాది గ్రాము ధర 13,200 రూపాయలకు చేరుకుంది. రెట్టింపు ధరలకు బంగారం రేట్లు పెరగటంతో కొనుగోలుదారులు ఆసక్తి చూపడం లేదు. ఇక, ధన త్రయోదశి సెంటిమెంట్ కారణంగా గత ఏడాదితో పోలిస్తే కేవలం సగానికి పైగా తగ్గించి బంగారం కొనుగోలు చేశామంటున్నారు గోల్డ్ ప్రియులు. బంగారం షాపుల్లో 50 శాతానికి పైగా బంగారం అమ్మకాలు తగ్గిపోయాయి. రోజు రోజుకు పెరుగుతున్న బంగారం ధరలతో వేచి చూసే ధోరణిలో పసిడి ప్రియులు ఉన్నారు. దీంతో ఈసారి గోల్డ్ కొనుగోలు తగ్గిపోవడంతో వ్యాపారులు సైతం కొంతమేర ఇబ్బందులు పడుతున్నారు.

## బందరు ప్రజలు మోసం చేస్తున్న మంత్రి

**కొల్లు రవీంద్ర తీరుపై మండిపడ్డ పేర్ని నాని**

మచిలీపట్నం,అక్టోబర్ 18 : మచిలీపట్నం ప్రజలతో మంత్రి కొల్లు రవీంద్ర ఆటలాడుతున్నాడని వైసీపీ నేత పేర్నినాని అన్నారు. కొల్లు రవీంద్ర స్వార్థం కోసం జనంతో ఆటలాడుతున్నారు.. 13వ తేదీన మున్సిపల్ అధికారులతో ఒక నోటీస్ ఇప్పించారు.. జూలైలోనే మున్సిపల్ అధికారులతో కొల్లు రవీంద్ర ఓ ప్లాన్ ను రెడీ చేసుకున్నారు.. బెల్లపుకోట్ల సందును నేను మొదటి సారి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే విస్తరణ చేశా.. 2014లో మంత్రిగా ఉన్నప్పుడు రోడ్డు విస్తరణ చేయాలనే ఆలోచన రాలేదు..

# స్వచ్ఛతలో ఎపికి గుర్తింపు

**గూగుల్తో ప్రత్యక్షంగా, పరోక్షంగా 2లక్షల ఉద్యోగాలు**

**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు**

శ్రీకాకుళం,అక్టోబర్ 18 : స్వచ్ఛతలో ఏపీకి దేశ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. స్వచ్ఛాంధ్ర సేవా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. సూర్యభగవానుడి పరిసరాల్లో స్వచ్ఛతా కార్యక్రమం చేశామని.. 25 లక్షల మొక్కలు నాటామని తెలిపారు. సైకిల్ ట్రాక్లు నగరంలో ఏర్పాటు చేస్తామని.. సైకిల్ ఫర్ సండే సైకిల్ రూట్లను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. గూగుల్ ఓ చరిత్రాత్మకమైన పెట్టుబడి అని.. న భూతో న భవిష్యత్ అంటూ పేర్కొన్నారు. గూగుల్ను రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు మంత్రి లోకేష్ విశేషమైన కృషి చేశారని కొనియాడారు. దీని ద్వారా 1,88,000 వేల ఉద్యోగాలు డైరెక్ట్గా, ఇండైరెక్ట్గా రానున్నాయన్నారు కేంద్రమంత్రి. డేటా సెంటర్కు అనుబంధంగా పవర్, వాటర్, ఫుడ్ ఇండస్ట్రీలు వస్తాయని తెలిపారు. గూగుల్ రావడం చూసి వైసీపీ వారు జీర్ణించుకోలేక పోతున్నారని.. విమర్శిస్తున్నారని మండిపడ్డారు. 5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ఒక్క పెట్టుబడి తేలేదని విమర్శించారు. ప్రతిపక్షంలో కూర్చుని బ్రాండ్ ఏపీ పేరును సర్వనాశనం చేస్తున్నారని ÷ర్ అయ్యారు. వైసీపీ ఎన్ని విమర్శలు చేస్తుంటే అంతగా వారి అవివేకం, అజ్ఞానం ప్రజలకు తెలుస్తాయన్నారు. అన్ని జిల్లాలకు ఐటీ విస్తరించాలని శ్రీకాకుళం జిల్లాలో కూడా క్లస్టర్లు గుర్తించామని చెప్పారు. ఫ్యూచర్ టెక్నాలజీ కంపెనీలను అన్ని జిల్లాలకు తీసుకొస్తామన్నారు. నవంబర్లో సీఐఐ సమ్మిట్లో అనేక ఒప్పందాలు జరగనున్నాయని వెల్లడించారు. పలాసలో కార్గో ఎయిర్పోర్ట్ వల్ల ఎవరికీ అన్యాయం జరగదని స్పష్టం చేశారు. అందరికీ న్యాయం చేసి ఎయిర్పోర్ట్ను ముందుకు తీసుకువెళ్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## నేటినుంచి ఆస్ట్రేలియ పర్యటనకు లోకేశ్

**సిఐఐ సదస్సుకు పెద్దెత్తున ప్రచారం**

అమరావతి,అక్టోబర్ 18 : ఏపీ విద్యా,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నేటినుంచి ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. ఈనెల 19 నుంచి 24 వరకు ఆరు రోజులపాటు ఆస్ట్రేలియాలో లోకేష్ పర్యటిస్తారు. ఈ మేరకు మంత్రి ఆస్ట్రేలియా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఇందులో భాగంగా ఆస్ట్రేలియా వర్సిటీల్లో అధునాతన బోధనా పద్ధతులపై అధ్యయనం చేయనున్నారు. సీఐఐ పార్ట్నర్ షిప్ సమ్మిట్ విజయవంతంపై రోడ్ షోలకు మంత్రి లోకేష్ హాజరుకానున్నారు. కాగా.. ఏపీకి భారీ పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా మంత్రి లోకేష్ ఇప్పటికే వివిధ దేశాల్లో పర్యటించిన విషయం తెలిసిందే. ఆయా పర్యటనలు విజయవంతమై అనేక కీలక పెట్టుబడులను రాష్ట్రానికి తీసువచ్చారు. తాజాగా ఇప్పుడు ఆస్ట్రేలియాలో మంత్రి లోకేష్ పర్యటించనున్నారు. ఆదివారం నుంచే ఈ పర్యటన కొనసాగనుంది. ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్లో పాల్గొనాలని లోకేష్కు ఢిల్లీలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ప్రత్యేక ఆహ్వాన లేఖను పంపిన విషయం తెలిసిందే.

## జగన్ దుష్ప్రచారాలు తిప్పికొడుతూనే ఉండాలి

**ప్రతి ఒక్కరూ దీనిపై ప్రజల్లో చర్చించాలి**

**పార్టీ నేతలకు బాబు హితబోధ**

అమరావతి,అక్టోబర్ 18 : జగన్ చేస్తున్న కుట్రలపై ప్రభుత్వంతో పాటు పార్టీ నేతలు కూడా సమాంతరంగా పని చేయాల్సిందేనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. నిరంతరం వారు చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొట్టాల్సిందేనని, ప్రజల్లో దోషిగా నిలబెట్టాల్సిందేనని అన్నారు. మంత్రులు మాట్లాడారు కదా.. మాకెందుకులే అనుకొని పార్టీ నేతలు ఉంటే సరిపోదన్నారు. కూటమి ప్రభుత్వంపై జగన్ చేస్తున్న విష ప్రచారాన్ని అడ్డుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని తేల్చి చెప్పారు. పార్టీ నేతలు సైతం మీడియా ద్వారా జగన్ అసత్య ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జోగి రమేష్ను మద్యం స్కామ్లో ఇంకా అరెస్టు చేయలేదనే చర్చ జరుగుతుందని సీనియర్ నేతలు సీఎం వద్ద ప్రస్తావించారు. మద్యం అంశంలో సిట్ విచారణ కొనసాగుతున్నందున.. చట్టం తన పని తాను చేసుకుపోతుందని చంద్రబాబు వారితో అన్నట్టు సమాచారం. గూగుల్ డేటా సెంటర్ విశాఖకు రావడం పట్ల సీనియర్ నేతలు చంద్రబాబుని అభినందించారు. తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్లో.. రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, వర్ల రామయ్య తదితర నేతలు ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. పార్టీ కార్యాలయంలో జరుగుతున్న మార్పులను చంద్రబాబు పరిశీలించారు. కొన్ని సూచనలు చేశారు.

# అసహ్యించుకునేలా వైకాపా అసత్య ప్రచారాలు

**ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి వేల కోట్ల దోపిడీ**

**కల్తీ మద్యంపై వైకాపా మాట్లాడడం సిగ్గుచేటు**

**చంద్రబాబు పాలనతో అభివృద్ధిలో దూకుడు**

**మీడియా సమావేశంలో మంత్రి పార్థసారథి**

విజయవాడ,అక్టోబర్18 : ప్రజలు అసహ్యించుకునేలా వైకాపా అసత్యాలు చెబుతోందని మంత్రి పార్థసారథి అన్నారు. ప్రపంచమంతా ఏపీ దిశగా చూస్తుంటే.. వైకాపా మాత్రం అసత్యాలు మాట్లాడుతోందని విమర్శించారు. నకిలీ మద్యంపై కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ విషయంలో ఎవర్నీ వదిలిపెట్టేదిలేదన్నారు. గత ప్రభుత్వ నేతలు ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి రూ.వేల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు సమర్థపాలన చూసి ఏపీకి పరిశ్రమలు వస్తున్నాయన్నారు. ప్రజల్లో వైషమ్యాలు రెచ్చగొట్టేలా వైకాపా నేతలు ప్రవర్తిస్తున్నారు. రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్నారు. కల్తీ మద్యంపై వైకాపా నేతలు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. వైకాపా హయాంలో నాసిరకం మద్యం వల్ల ప్రజలు అనారోగ్యం పాలయ్యారు. నకిలీ మద్యాన్ని మా ప్రభుత్వం ఉక్కుపాదంతో అణిచివేస్తోంది. సిట్ రిపోర్టుకు అనుగుణంగా తదుపరి చర్యలు ఉంటాయని పార్థసారథి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతోందని మంత్రి పార్థసారథి అన్నారు. గోబెల్స్ సిగ్గుపడేలా అభివృద్ధి జరుగుతోందన్నారు. వైసీపీ అసత్య




ఆరోపణలు చేస్తోందని మండిపడ్డారు. గత ఐదేళ్లు ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని... ప్రజలు ఎలా బుద్ధి చెప్పారో ఎన్నికల్లో చూశామన్నారు మంత్రి. మద్యం కుంభకోణాల్లో వాస్తవాలు బయటపడుతున్నాయని.. దీనితో కల్తీ మద్యం పేరిట డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. నాటి వైసీపీ పాలనలో మద్యంలో కూడా హానికర పదార్థాలు ఉన్నాయని రిపోర్ట్ వచ్చిందని వెల్లడించారు. అయితే ఈరోజు మద్యం పరీక్షల్లో హానికర పదార్థాలు లేవని రిపోర్ట్ వచ్చిందని.. అది కూటమి ప్రభుత్వ నిష్పక్ష ధోరణి అని చెప్పుకొచ్చారు. కల్తీ మద్యంపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. టీడీపీ నేతలున్నా పార్టీ నుంచి ఇప్పటికే సస్పెండ్ చేశామని అన్నారు. కల్తీ మద్యాన్ని అరికట్టాలని ప్రభుత్వ సురక్ష యాప్ తీసుకొచ్చిందని తెలిపారు. యాప్ ద్వారా హోలో గ్రామ్ నుంచి సమాచారం తెలుసుకోవచ్చని.. దీనిపై తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారన్ని ÷ర్ అయ్యారు. వైసీపీ హయాంలో స్కూటర్స్లో మద్యం డోర్ డెలివరీ చేశారని.. నేడు నేతి బీరకాయ మాటలు చెప్పటం హాస్యాస్పదమంటూ ఎద్దేవా చేశారు. డిజిటల్ పేమెంట్స్ కే ఎక్కువ ప్రాధాన్యత అని తేల్చిచెప్పారు. ప్రభుత్వ అధికారులతో తాము మద్యం అమ్మడం లేదని స్పష్టం చేశారు. తక్కువ ధరకు లిక్కర్ను అన్ని నియోజకవర్గాల్లో అందిస్తున్నామని అన్నారు. బార్లలో 15 శాతం ఎక్కువ ట్యాక్స్తో లిక్కర్ అమ్మే దానిపై కమిటీ వేయనున్నట్లు తెలిపారు. పీపీపీ విధానంపై వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీలో మాట్లాడేవారన్నారు. చంద్రబాబు నాయకత్వంలో కుంభకోణాలు లేకుండా పాలన సాగుతోందన్నారు. తక్కువ ధరకు నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నామని చెప్పారు. అధికారుల మనోధైర్యం దెబ్బ తీసేలా వైసీపీ ప్రవర్తిస్తోందని విమర్శించారు. చట్టపరంగా పని చేసే అధికారులకు అండగా ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. వైసీపీ అధికారంలోకి వస్తామని కలలు కంటోందని ఎద్దేవా చేశారు. దళిత, బడుగు వర్గాల అధికారులే టా÷-గ్గ్÷ట్గా వైసీపీ వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్ త్వరలో కల్తీ మద్యంపై వాస్తవాలు బహిర్గతం చేస్తుందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.

## సుహృద్భావ వాతావరణంలో చర్చలు

**పిఆర్సీపై త్రిసభ్య కమిటీ వేయండి**

**మంత్రులతో చర్చల్లో ప్రతిపాదన**

**గతంలో ఉన్న ఎరియర్స్ చెల్లింపునకు డిమాండ్**

**ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ**

అమరావతి,అక్టోబర్ 18 : ప్రభుత్వంతో మంచి వాతావరణంలో చర్చలు జరిగాయని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ అన్నారు. గతంలో ఉన్న ఎరియర్స్ ఇవ్వాలని కోరామన్నారు. 2018, 2019కి సంబంధించిన డీఏలను చెల్లించాలని కోరినట్లు చెప్పారు. హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తితో పీఆర్సీపై త్రిసభ్య కమిటీ వేయాలని సూచించామన్నారు. శనివారం ఉద్యోగ సంఘాలతో మంత్రివర్గ ఉపసంఘం భేటీ ముగిసింది. ఉద్యోగ సంఘాల నేతలు ప్రభుత్వానికి తమ సమస్యలు విన్నవించారు. ఉద్యోగ సంఘాల అభిప్రాయాలను మంత్రులు సీఎం దృష్టికి తీసుకెళ్ల నున్నారు. ఆర్థిక, ఆర్థికేతర అంశాలపై చర్చించామని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ తెలిపారు. రెండు డీఏలు విడుదల చేయాలని కోరామని..ఉద్యోగులు, పోలీసులకు దీపావళి కానుక ఇస్తారనే నమ్మకం ఉందని పేర్కొన్నారు. దీనిపై ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటన చేస్తారని భావిస్తున్నట్లు సూర్యనారాయణ చెప్పారు. పెండింగ్ ఉన్న నాలుగు డీఏలను చెల్లించాలని కోరామని ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు విద్యా సాగర్ తెలిపారు. పీఆర్సీ కమిటీ చైర్మన్ను నియమించాలని కోరామని చెప్పారు. హెల్త్ కార్డులను సిస్టమైజ్ చేయాలని, మరి కొందరికి 62 సంవత్సరాల పదవీ విరమణ కొనసాగించాలని కోరామని తెలిపారు. 7 వేల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. పోలీసు సిబ్బంది సరెండర్ లీవ్లు, పింఛనర్ల సమస్యలు పరిష్కరించాలని, కారుణ్య నియామకాలు పూర్తి చేయాలని కోరినట్లు చెప్పారు. 15 నెలల నుంచి తాము పడుతున్న ఇబ్బందులను దీపావళి సందర్భంగా తీర్చాలని కోరామన్నారు.

## కడప దర్గా ఉత్సవాలకు సిఎంకు ఆహ్వానం

అమరావతి,అక్టోబర్ 18 : అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు హాజరుకావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఆహ్వానం అందింది. ఈ మేరకు ముఖ్యమంత్రిని కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి హజ్రత్ కేఎస్ఎస్ హారిఫుల్లా హుస్సేనీ కలిసి ఆహ్వానం అందజేశారు. వచ్చే నెల 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకూ ఈ ఉర్సు మహోత్సవాలు జరుగుతున్నాయని.. ఈ ఉత్సవాలకు తప్పనిసరిగా హాజరుకావాలని ముఖ్యమంత్రిని కోరారు. హజ్రత్ కేఎస్ఎస్ హారిఫుల్లా హుస్సేనీతో సీఎం చంద్రబాబు కాసేపు ముచ్చటించారు. ఉర్సు మహోత్సవ ఏర్పాట్లు ఏ విధంగా జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవానికి సహకారం అందించాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సీఎం కలిసిన వారిలో అమీన్ పీర్ దర్గా మేనేజర్ మొహమ్మద్ అలీ ఖాన్, బాఖీ ఉల్లాఖాన్ తదితరులు ఉన్నారు.


## సమభావన బిజెపి సిద్ధాంతం: మాధవ్

తిరుపతి,అక్టోబర్ 18 : బీజేపీ పార్టీకి ఒక మతాన్ని అంటకట్టడం పరికాదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్ అన్నారు. తిరుపతి పట్టణంలో ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడారు. సర్వధర్మ సమభావన, హైందవ ధర్మం నిత్యనూతనమనేది బీజేపీ నినాదమని స్పష్టం చేశారు. లోకాకల్యాణార్థనీ.. అన్ని వర్గాల ప్రజల క్షేమం కోసం దేశవ్యాప్తంగా యాగాలు నిర్వహిస్తామని చెప్పారు. వివక్ష గురవుతున్న సమాజంలో వారి గుర్తింపు, గౌరవాన్ని పెంచుతామని చెప్పారు. క్షురకులు అంటే సమాజంలో చిన్నచూపు ఉందని.. నాయిబ్రాహ్మణులు బలహీనులు కాదు, బలవంతులని తెలియచెప్పడమే బీజేపీ ఉద్దేశ్యమని తెలిపారు సంజీవిని, స్వరం కార్యక్రమాన్ని బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నా మని ప్రకటించారు. నాయిబ్రాహ్మణులకు నాదస్వరం, ధన్వంతరి ఆయుర్వేదం రెండూ తెలుసు అని వ్యాఖ్యా నించారు.

## కల్తీమద్యం సూత్ర ధారులను వదిలేది లేదు

**మరోమారు ఘాటు హెచ్చరిక చేసిన మంత్రి కొల్లు**

అమరావతి,అక్టోబర్18 : కల్తీ మద్యంలో సూత్రధారులు, పాత్రధారులందరికీ చుక్కలు చూపిస్తామని ఎక్సైజ్శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. ఈ విషయంలో ప్రభుత్వం వెనక్కి పోదని, కఠిన చర్యలు తప్పవని కూడా అన్నారు. మద్య నిషేధం అమలు చేశాకే 2024లో ఓట్లు అడుగుతామని చెప్పి.. కల్తీ మద్యం అమ్మిన నీచ చరిత్ర వైకాపాదని ధ్వజమెత్తారు. పేర్ని నానికి మతి భ్రమించి ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదన్నారు. రూ.99 బ్రాండ్లు నిలిపివేశామనడం అతని అజ్ఞానానికి నిదర్శనమని దుయ్యబట్టారు. డిజిటల్ పేమెంట్లు ఎవరి హయాంలో లేకుండా చేశారో ప్రజల్ని అడిగితే చెబుతారన్నారు. ఇండెంట్ ప్రకారమే మద్యం సరఫరా చేస్తారనే కనీస జ్ఞానం లేదా?అని ప్రశ్నించారు. గత ఐదేళ్లు కల్తీ మద్యం అమ్మిందెవరో ప్రజలు గుర్తించే వైకాపాను తరిమికొట్టారని తెలిపారు. ములకలచెరువు, ఇబ్రహీంపట్నం ఘటనల విచారణ పారదర్శకంగా జరుగుతోందని వెల్లడించారు. సిట్ విచారణను కూడా తప్పుదోవ పట్టించేలా వైకాపా సోషల్ మీడియా కుట్ర చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా నేతల ప్రోత్సాహంతోనే కల్తీ మద్యం తయారు చేసినట్లు జనార్థనరావు అంగీకరించాడన్నారు. ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకే కల్తీ మద్యం తయారు చేసినట్లు అంగీకరించాడని వ్యాఖ్యానించారు. హోలోగ్రామ్, ట్రాక్ అండ్ ట్రేస్ విధానం 2014-19లోనే తీసుకొచ్చామని గుర్తు చేశారు.



# కావాలనే ఐటమ్ సాంగ్ చేశా

## నిర్మొహమాటంగా చెప్పేసిన సమంత

ఇండస్ట్రీలో సమంత స్టార్ హీరోయిన్‌గా ఏ రేంజ్‌కు ఎదిగిందో అందరికీ తెల్సిందే. గత కొంతకాలంగా ఆమె సినిమాలకు దూరంగా ఉన్నా కూడా ఆమె స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని చెప్పవచ్చు. ఇక కొంతమంది హీరోయిన్లు తమ తప్పులను ఒప్పుకోవడానికి కష్టపడుతుంటారు. కానీ, సామ్ అలా కాదు.. తాను తప్పులు చేశానని బహిరంగంగా ఒప్పుకుంది. ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్ లో పాలుపంచుకున్న సమంత తన మనసులోని భావాలను ఏ మాత్రం దాచుకోకుండా చెప్పుకొచ్చింది. తన కెరీర్ బిగినింగ్ నుంచి ఇప్పటివరకు తన జీవితంలో జరిగిన ప్రతి విషయం ప్రజలకు తెలిసేలాగే జరిగిందని, ట్రోల్స్ ఎన్ని వచ్చినా ఎదుర్కొని నిలబడినట్లు తెలిపింది. ప్రతి ఒక్కరికీ ఓ ఆశయమంటూ ఉండాలని, అందుకు తగ్గ సదుద్దేశం కూడా తోడవ్వాలని సమంత చెప్పుకొచ్చింది. ఇక సామ్ కెరీర్ ను మార్చిన విషయం పుష్ప లో ఐటెం సాంగ్ చేయడం. ఇది ఆమెపై ట్రోలింగ్ ను మరింత పెంచింది. నాగ చైతన్యతో విడాకులు తీసుకున్నాకా బయట ఎక్కడా కనిపించని సామ్.. ఊ అంటావా.. ఊఊ అంటావా సాంగ్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అది పూర్తిగా తన డెసిషన్ అని చెప్పుకొచ్చింది. ఇప్పటివరకు మూస పాత్రలు చేసి కొత్తగా ఏదైనా చేయాలనుకున్నప్పుడు ఈ సాంగ్ ఆఫర్ వచ్చిందని, ఐటెంసాంగ్ చేస్తే ఎలా ఉంటుందో చూడడానికే ఆ సాంగ్ చేసినట్లు తెలిపింది. ఇక సామ్ తన బాడీ గురించి చెప్పుకొచ్చింది. తాను సెక్సీగా ఉంటానని నాకే అనిపించదని, అందుకే డైరెక్టర్స్ సైతం బోల్డ్ రోల్స్ ఇవ్వలేదని చెప్పుకొచ్చింది. ఇప్పటివరకు తన జీవితంలో ఎదురైన ఎదురుదెబ్బలను పాఠాలుగా గుర్తు చేసుకుంటూ ముందుకు సాగుతాననీ తెలిపింది. ప్రస్తుతం సామ్ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.





# సరదాగా సాగే ప్రేమకథ

## కిరణ్ అబ్బవరం..కె ర్యాంప్

జయాపజయాలతో సంబంధం లేకుండా వరుస చిత్రాలు చేసుకుంటూ పోతున్నాడు హీరో కిరణ్ అబ్బవరం . ఇండస్ట్రీలో అడుగుపెట్టిన ఐదేళ్లలోనే పది చిత్రాలు పూర్తి చేశాడు. తన కథల ఎంపిక బాగా ఉన్నా ఏదో కలిసి రావడం లేదు. గతేడాది 'క' తో సూపర్ హిట్ అందుకున్న కిరణ్ తదుపరి 'దిల్‌రుబా'తో ఘోర పరాజయం ఎదుర్కొన్నాడు. ఇప్పుడు 'కె-ర్యాంప్' అంటూ వచ్చాడు. యుక్తి తరేజా కథానాయికగా జైన్స్ నాని దర్శకత్వంలో రాజేష్ దండా-శివ బొమ్మకు నిర్మించిన ఈ చిత్రం దీపావళి కానుకగా శనివారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. కుమార్ అబ్బవరం (కిరణ్ అబ్బవరం) పెద్ద వ్యాపారవేత కృష్ణ (సాయికుమార్) గారాల బిడ్డ. పెద్దగా చదువు అబ్బట్లేదని, అల్లరి చిల్లరిగా తిరుగుతున్నాడని కేరళలోని కాలేజ్ లో జాయిన్ చేస్తాడు తండ్రి. అక్కడ తొలి చూపులోనే మెర్సీ జాన్ (యుక్తి తరేజా)తో ప్రేమలో పడతాడు కుమార్. ఆమెకు జీవితకాలం తోడుంటానని వరమిచ్చేస్తాడు. అసలు మెర్సీ ఎవరు? ఏంటి? అని చూడకుండా ప్రేమలో దిగిన కుమార్ తన ప్రేయసికి ఉన్న సమస్యతో ఇబ్బందులకు గురవుతాడు. అసలు జాన్ కున్న సమస్య ఏంటి? వారిద్దరూ ఒకటయ్యారా? లేదా? అల్లరి చిల్లరిగా తిరిగే కుమార్‌కు తండ్రి విలువ తెలిసివచ్చిందా? అనేది ఈ సినిమా . చదువురాని కుర్రాడు, అతని ప్రేమ, ఆ తర్వాత వచ్చే చిక్కుముడులు రొటీన్ గా ఉండే సినిమా కథే. అయితే ఈ ప్రేమకథలో సమస్య అమ్మాయితోనో, అమ్మాయి కుటుంబంతోనో కాదు. అమ్మాయికి ఉన్న మానసిక రుగ్మత. దానిని హీరో ఎలా పరిష్కరించాడు. తన ప్రేమను ఎలా నిలబెట్టుకున్నాడు అన్నది ఎంటర్‌టెయిన్‌మెంట్ యాంగిల్ లో చూపించాడు దర్శకుడు. లాజిక్కులు వెతకొద్దని ముందుగానే చెప్పేశాడు. నిజం చెప్పాలంటే లాజిక్కులు లేకుండా నవ్వుకోవడానికి తీసిన సినిమా ఇది. ఫస్టాఫ్ అంతా కాలేజ్, ప్రేమాయణం, హీరోయిన్ సమస్యను రివీల్ చేయడంతో సోసోగా సాగింది. సెకండాఫ్ నుంచి స్పీడ్ అందుకుంది. ఫస్టాఫ్, సెకెండాఫ్ రెండింటిలో కూడా నరేశ్ పై చిత్రీకరించిన ట్రాక్ థియేటర్లలో నవ్వులు పూయించింది. నిజానికి ఈ ట్రాక్ నరేశ్ నిజజీవితానికి కూడా కనెక్ట్ అయ్యేలా ఉండటంతో మరింతగా పండింది. సెకండాఫ్ లో కామెడీ తో పాటు క్లైమాక్స్ లో ఎమోషన్స్ ఉండటంతో థియేటర్ నుంచి బయటకు వచ్చే ఆడియన్ ఫీల్ తో బయటకు వస్తాడు. ఇక హీరోయిన్, హీరో తండ్రికి సంబంధించిన సీన్స్ భావోద్వేగాన్ని కలిగిస్తాయి. ఇక అడల్ట్ జోక్స్ బోలెడు. అయితే చివరలో హీరోయిన్ మానసిక రుగ్మతకు చూపించిన సొల్యూషన్ కన్విన్ న్సింగ్ గానే ఉంది. జీవితంలో ఓ లక్ష్యం లేకుండా అల్లరి చిల్లరిగా తిరిగే కుర్రాడి పాత్రలో కిరణ్ అబ్బవరం బాగానే నటించారు. ఫస్ట్ టు లాస్ట్ కుమార్ పాత్రకు తగిన న్యాయం చేశాడు. ఈ చిత్రంలో భుజాలు కదుపుతూ ఓ కొత్త మేనరిజం మెయి÷-టనైన్ చేశాడు. నిజానికి అదొక ఎలివేషన్ లా ఉంది. మెర్సీ జాన్ పాత్రలో యుక్తి తరేజా కూడా చక్కగా చేసింది. సాధారణంగా కనిపిస్తూ.. తను అనుకున్నది సమయానికి జరగకపోతే నానా యాగీ చేసేసే డిజార్డర్ ఉన్న అమ్మాయిగా మెప్పించింది. గ్లామర్ గాను ఉంది, హీరోతో కెమిస్ట్రీ కూడా పండించింది. నరేష్ ఎప్పటిలాగే తన పని తాను చేసుకుపోయారు. ఆ పాత్రకు రాసిన సైటైర్లు, కామెడీ ట్రాక్స్ కి నవ్వని వారుండరు. దానికి తోడు మంచి ఎమోషనల్ సీన్స్ కూడా పడ్డాయి. హీరోకి తండ్రిగా, వ్యాపారవేత్తగా సాయి కుమార్ డీసెంట్ రోల్ ప్లే చేశారు. మెప్పించారు కూడా. హీరోయిన్ కి పెదనాన్నగా మురళీధర్ గౌడ్ ఇమిడిపోయారు. వెన్నెల కిశోర్ కనిపించింది కాసేపే అయినా రచ్చ రచ్చ చేశాడు. సతీష్ రెడ్డి మాసం సినిమాటోగ్రఫీ బావుంది. కేరళ విజువల్స్ బాగా క్యాప్చర్ చేశారు. సంగీత దర్శకుడు చేతన్ భరద్వాజ్ ఆర్ఆర్ పతాక సన్నివేశాల్లో ఎలివేట్ అయింది. పాటలు బాగుండి విజువల్గా ఆకట్టుకున్నాయి. రొటీన్ లవ్ స్టోరీ ని దర్శకుడు తెరకెక్కించిన విధానం బాగుంది. ఇక వినోదాన్ని, భావోద్వేగాలను మేళవిస్తూ సినిమా జైన్స్ నాని సినిమా తీసిన విధానం అందరినీ అలరిస్తుందనే చెప్పవచ్చు.





# ఓటిటిలోకి ఓజి మూవీ

## 23 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల

'ఓజీ' సినిమా ఓటీటీ విడుదల తేదీ ఖరారైంది. ఈ నెల 23 నుంచి 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ కానుంది. 'పదేళ్ల క్రితం ముంబయిలో వచ్చిన తుపాను.. మళ్లీ తిరిగి వస్తున్నాడు' అంటూ సదరు సంస్థ స్ట్రీమింగ్ వివరాలు ప్రకటించింది. ఈ మేరకు సోషల్ వేదికగా పోస్టర్ విడుదల చేసింది. తెలుగుతో పాటు పలు భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్టు తెలిపింది. పవన్ కల్యాణ్ హీరోగా దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామా సెప్టెంబరులో థియేటర్లలో విడుదలైన సంగతి తెలిసిందే. ఓజస్ గంభీర గా పవన్.. అభిమానుల్లో జోష్ నింపారు. ఆయన లుక్స్, యాక్షన్, తమన్ అందించిన నేపథ్య సంగీతం సినీ ప్రియుల్ని విశేషంగా అలరించాయి. అనగనగా ఒక రాజు. అతనికి రక్షణగా నిలిచిన ఓ యోధుడు. కానీ, శత్రువుల ప్రార్థనలు ఫలించి ఆ యోధుడు పదేళ్లపాటు కన్నతండ్రి లాంటి రాజుకి దూరమవుతాడు. ఇదే అదనుగా శత్రు మూక చెలరేగిపోతుంది. ఆ రాజుని ఇబ్బందులపాలు చేసి, అతని రాజ్యాన్ని అక్రమ కార్యకలాపాలకి అడ్డాగా మార్చే ప్రయత్నం చేస్తుంది. రాజుకీ, రాజ్యానికీ కష్టం వచ్చిందని తెలిశాక ఆ యోధుడు మళ్లీ తిరిగొచ్చాడు. అతను వచ్చాక ఏం జరిగిందన్నదే ఈ కథ. ఇందులో రాజు సత్య దాదా (ప్రకాశ్‌రాజ్) అయితే, ఆయనకి రక్షణగా నిలిచిన యోధుడే ఓజస్ గంభీర అలియాస్ ఓజీ (పవన్ కల్యాణ్). సత్య దాదానీ, ఆయన రాజ్యం లాంటి పోర్ట్‌ని కష్టాల పాలు చేసేందుకు వచ్చినవాడే ఓమి (ఇమ్రాన్ హష్మీ). క్రూరమైన మనస్తత్వమున్న ఓమిని... ఓజీ (క్షఉ) ఎలా ఎదుర్కొన్నాడు? ఓమి వెనక ఎవరున్నారు? అసలు ఈ ఓజీ ఎవరు? అతనికీ జపాన్‌లోని సమురాయ్ వంశానికీ సంబంధం ఏమిటి? తన పేరు చెబితే ముంబయి అండర్ వరల్డ్ ఎందుకు గడగడలాడిపోతుంది? పదేళ్ల తర్వాత కూడా మళ్లీ శత్రువుల్ని అదేస్థాయిలో భయపెట్టాడా లేదా? అన్నది మిగతా కథ

# జోరు కొనసాగిస్తోన్న రష్మిక

ప్రస్తుతం పాన్ ఇండియా స్థాయిలో రష్మిక జోరు కనిపిస్తోంది. గతేడాది చివర్లో 'పుష్ప 2'తో బాక్సాఫీస్ బరిలో మెరుపులు మెరిపించిన ఈ నాయిక.. ఈ ఏడాది ఇప్పటికే 'ఛావా', 'కుబేర' చిత్రాలతో వరుస విజయాలు ఖాతాలో వేసుకుంది. ఇప్పుడామె రెండు వారాల వ్యవధిలోనే వరుసగా రెండు సినిమాలతో సినీప్రియుల్ని మురిపించేందుకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం ఆమె.. ఆయుష్మాన్ ఖురానా జంటగా ఆదిత్య సర్పోత్దార్ తెరకెక్కించిన బహుభాషా చిత్రం 'థామా'. 'ముంజ్యా', 'స్త్రీ 2' విజయాల తర్వాత మడాక్ హారర్ యూనివర్స్ నుంచి వస్తున్న కొత్త సినిమా కావడం.. ఇందులో రష్మిక బేతాళ ప్రపంచానికి సుందరిగా కనిపించనుండటం అందరిలోనూ ఆసక్తి రేకెత్తిస్తోంది. మరి ఈ చిత్రంతో ఆమె మరో విజయాన్ని ఖాతాలో వేసుకుంటుందా? లేదా? తెలియాలంటే ఈ నెల 21వరకు వేచి చూడక తప్పదు. ఈ సినిమా విడుదలైన మరో రెండు వారాలకే 'ది గర్ల్‌ఫ్రెండ్'గా మరో విభిన్నమైన చిత్రంతో సినీప్రియుల్ని పలకరించనుంది రష్మిక. ఇది ఆమెకి తొలి నాయికా ప్రాధాన్య సినిమా. రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించారు. దీక్షిత్ శెట్టి హీరో. భావోద్వేగాలతో నిండిన ఆహ్లాదకరమైన ప్రేమకథతో రూపొందిన ఈ చిత్రం నవంబరు 7న విడుదల కానుంది. ఇటీవలే విజయ్ దేవరకొండతో లవ్ ట్రాక్÷-ను ఎక్కించిన రష్మటిక సినిమాల్లో జోరు కొనసాగిస్తోంది.

# స్టంట్స్ స్వయంగా చేయడమే ఇష్టం

## అందుకే 119 కుట్లు పడ్డాయి: విశాల్

తన శరీరానికి ఇప్పటివరకూ 119 కుట్లు పడ్డాయని నటుడు విశాల్ తెలిపారు. సినిమాల్లో ఎంతటి స్టంట్స్ అయినా స్వయంగా చేస్తానని, డూప్‌తో చేయించడం తనకు ఇష్టం లేదన్నారు. ఆయా యాక్షన్ సీక్వెన్స్‌ల్లో గాయాల కారణంగా అన్ని కుట్లు పడినట్టు తెలిపారు. తాజాగా పాల్గొన్న ఓ పాడ్‌కాస్ట్‌లో ఈ విషయాలు పంచుకున్నారు. నటుడు అర్జున్‌తో తనకున్న అనుబంధం, హిట్ మూవీ 'పందెం కోడి' అవకాశం తనకెలా వచ్చిందో గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతానికి ఈ పాడ్‌కాస్ట్ ప్రోమో వీడియో విడుదలైంది. 'మదగజరాజ'తో ఈ ఏడాది విజయాన్ని అందుకున్న విశాల్.. ప్రస్తుతం 'మకుటం'లో నటిస్తున్నారు. ఇది ఆయనకు 35వ చిత్రం. దర్శకుడు రవి అరసుతో విభేదాలు తలెత్తాయని, దీంతో ఆ సినిమాని తానే తెరకెక్కించాలన్న ఆలోచనలో విశాల్ ఉన్నట్టు కోలీవుడ్ వర్గాల టాక్. నటి ధన్సికతో విశాల్ నిశ్చితార్థం జరిగిన సంగతి తెలిసిందే. త్వరలోనే ఏడడుగులు వేయనున్నారు.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com